ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

19-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 261 పేజీలు: 10+4 వెల: 6.50

కర్ణాటక సిఎం సిద్దరామయ్య బావమరిది ఇల్లు సోదా
జార్ఖండ్ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు
5లో



'సుప్రీం' విచారణలు ఇక

## ప్రత్యక్ష ప్రసారం!

### మాజీ సిజెఐ ఎన్వీ రమణ పదవీ విరమణ గతంలో ప్రసారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారత దేశ వ్యవస్థలో మరో కొత్త అధ్యాయం మొదలవుతోంది. సుప్రీంకోర్టు చరిత్రలోకూడా ఇదొక కొత్త అధ్యాయమే. ఇకపై సర్వోన్నత న్యాయస్థానంలో జరిగే అన్ని కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారంచేసేలా ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. సరిగ్గా రెండేళ్లక్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభం అయింది. యూ ట్యూబ్ వేదికగావాటిని ప్రసారం చేస్తు >>2

## అమరవీరుల సంస్మరణ సభకు భారీ ఏర్పాట్లు

**విజయవాడ క్రైం,అక్టోబరు 18,ప్రభాతవార్త:** ఈ నెల 21న ఇందిరాగాంధీ స్టేడియంలో జరగబోయే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్టేడియంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లత పాటు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబుతో కలిసి ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి,పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వివిఐపిలు, విఐపిలు స్టేడియంకు వస్తారు గావున స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. స్టేడియం >>2



ఆప్ మాజీ మంత్రి

## సత్యేంద్ర జైన్‌కు బెయిలు

### మనీ లాండరింగ్ కేసు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆప్ సీనియర్ నాయకుడు ఢిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేంద్రజైన్‌కు భారీ ఉపశమనం లభించింది. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన రెండేళ్ల తర్వాత బెయిల్ మంజూరయింది. శుక్రవారం ఢిల్లీకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కోల్‌కత్తాకు చెందిన ఒక కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీ ల్యాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 >>2

## జత్వానీ కేసుల విచారణ 22కి వాయిదా

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ నటి జత్వానీ వ్యవహారంపై నమోదైన కేసుల దర్యాప్తును ప్రభుత్వం సీఐడీకి అప్పగించిందని ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు గురువారం నివేదించారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు మరికొంత సమయం కావాలని కోరారు. దీంతో విచారణను ఈ నెల 22కు వాయిదా వేస్తూ న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్‌ఎన్ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. జత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆమెకు వెనక్కి ఇవ్వొద్దంటూ పోలీసులకిచ్చిన ఆదేశాలను పొడిగించారు. తాను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులో ముంబయి సినీనటి జత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ ఉపకరణానలు వెనక్కి ఇవ్వకుండా పోలీసులను ఆదేశించాలని వాటి ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీకి >>2




# నవంబరు రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలు

### పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పించనున్న ప్రభుత్వం

### రూ.2.90లక్షల కోట్ల మేర పద్దు ఉండే అవకాశం

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జర గనున్నట్లు కీలక సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వం పూర్తి బడ్జెట్‌ను నవంబరు రెండో వారంలో ప్రవేశపెట్టనున్నారు. ఆర్థికశాఖ అధికారులు బడ్జెట్ రూపకల్పనలో తలమునకలై ఉండగా శాసనసభ ఆర్థిక వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆర్థికశాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇప్పటికే రెండు మూడు తేదీలు ప్రతిపాదనకు వచ్చాయి. రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా జగన్ ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను సమర్పించింది. మొత్తం రూ. 286389 కోట్లకు బడ్జెట్ సమర్పించారు. 2024 ఏప్రిల్ నుంచి జులై 31వరకు నాలుగు నెలల కాలానికి మొత్తం40గ్రాంట్లకింద రూ. 109052.34 కోట్లకు శాసనసభ ఆమోదం తీసుకున్నారు. జూన్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. జులైలో పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించాల్సి ఉంది. రాష్ట్ర ఆర్థికపరిస్థితి సరిగా లేకపోవడం, ఎన్ని అప్పులున్నాయో తెలియని గందరగోళ పరిస్థితుల్లో పూర్తి వివరాలు రాబట్టి ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం వెలువరించి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్లాలనే ఉద్దేశంతో మరోసారి ఓటాన్ ఎకౌంట్‌కు ఆర్డినెన్సు రూపంలో ఆమోదం తీసుకున్నారు. ఆగస్టు నుంచి నవంబరు వరకు రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులు, ఇతర కార్యకలాపాల కోసం రూ. 129972.97 కోట్లతో 40 గ్రాంట్లకింద రెండో తాత్కాలిక బడ్జెట్‌కు గవర్నర్ నుంచి ఆమోదం తీసుకున్నారు. ఇలా మొత్తం 8నెలల కాలం ఓట్ ఆన్‌అకౌంట్ పద్దుతోనే గడిచిపోయింది. ఈ నేపథ్యంలో నవంబరు రెండోవారంలో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి శాసనసభ >>2

## ప్రజలు నమ్మారు..

# నిలబెట్టుకుందాం

టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో సిఎం చంద్రబాబు

రాష్ట్ర అభివృద్ధే మన అజెండా

గత నాలుగు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

వచ్చే ఫిర్యాదుల్లో 70శాతం భూ ఆక్రమణలపైనే

డి. సిఎం పవన్ కృషిని ప్రశంసించిన సిఎం





శుక్రవారం మంగళగిరిలో టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో అపార విశ్వాసం ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ నమ్మకం ఏ మాత్రం తగ్గకూడదన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం చేసినట్లు సూపర్ సిక్స్ కార్యక్రమాలు అమలువుతాయన్నారు. గత నాలుగు నెలలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నింటిని మంచి ప్రభుత్వం పేరిట మరింతగా ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్‌పార్టీసర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తనను జైల్లో పెడితే పవన్ కల్యాణ్ వచ్చి పరామర్శించి తెలుగుదేశంతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోడీ నుంచి అందరూ నేర్చుకోవాలని పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాంగ్రెస్ పార్టీ చేయని తప్పులు లేవని అందుకే ప్రజల చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చారన్నారు. మంగళగిరిలోని >>2

## మెరుగైన వైద్యసేవల కోసం

# 30 అంశాల ప్రణాళిక



### పట్టుదల, కృషితో జిజిహెచ్‌ల నిర్వహణ

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సర్వజనాసుపత్రుల నిర్వహణ, సేవల్ని మెరుగపర్చి వీటి పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని కలిగించేందుకు రెండు నెలల క్రితం రూపొందించిన 30 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళిక అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం నాడు వెలగపూడి సచివాలయంలో సుదీర్ఘంగా సమీక్షించారు. మూడు గంటల పాటు సాగిన సమీక్షలో అంశాల వారీగా జీజీహెచ్‌లలో చేపట్టబడిన చర్యలపై వివరాల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. పలు చర్యలు చేపట్టామని సూపరింటెండెంట్లు వివరించగా తద్వారా ఆసుపత్రుల నిర్వహణ, సేవల నాణ్యతలో వచ్చిన మార్పుల్ని ప్రజలు గమనించినప్పుడే సార్ధకత ఉంటుందని ఈ దిశగా ప్రసార మాధ్యమాల్లో వార్తల్ని చూడలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల అధికారులు తమ ప్రయత్నాలిన, వాటి పలితాల్ని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలపాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు డిఎంఇ డాక్టర్ నరసింహం, 16 ప్రభుత్వ సర్వజనాసుపత్రులు విశాఖపట్నంలోని ఛాతి వ్యాధుల ఆసుపత్రి సూపరింటెండెంట్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సూపరింటెండెంట్లు ఇతర వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల అభిప్రాయాన్ని కల్పించేందుకు ఇంకా శ్రమించి గమనించదగ్గ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వాసుపత్రులు కొన్ని పరిమితులకు లోబడి పనిచేస్తున్నా నాణ్యమైన సేవల్ని ఆశించే హక్కు ప్రజలకు ఉందని వారి అంచనాల మేరకు పనిచేయడం ప్రభుత్వ వైద్య సిబ్బంది. బాధ్యతఅని మంత్రి స్పష్టం చేశారు. తమ భాధ్యతల్ని గుర్తించి పట్టుదలతో కృషి చేస్తే సతఫలితాల్ని సాధించవచ్చని ఆయన అన్నారు. జీజీహెచ్‌లో జరుగుతున్న కృషి వాటి ఫలితాల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాల్ని మదింపు చేసేందుకు తగు చర్యల్ని చేపడతామని ఆయన అన్నారు. 30 అంశాల కార్యాచరణ ప్రణాళికలో మొదటి కొద్ది నెలల్లో చేపట్టాల్సిన కొన్ని చర్యలపై 17 ఆసుపత్రుల సూపరింటెండెంట్లు తెలిపారు.



## 22న రష్యాకు ప్రధాని మోడీ

### బ్రిక్స్ సదస్సుకు హాజరు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో మరోసారి పర్యటించనున్నారు. ఈసారి ఈనెల 22,23 తేదీల్లో రష్యాలో జరిగే బ్రిక్స్ కూటమి దేశాల సమావేశంలో పాల్గొనేందుకు మోడీ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. బ్రిక్స్ సదస్సు ఈసారి రష్యాలోని కజన్‌లో జరుగుతుంది. ఈఏడాది సదస్సుకు రష్యా నేతృత్వం వహిస్తోంది. అలాగే బ్రిక్స్ కూటమి దేశాధినేతలతో ప్రధానిమోడీ ఈ సదస్సు సందర్భంగానే ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని చెపుతున్నారు. ప్రపంచ అభివృద్ధి, భద్రతకు సంబంధించి విస్తృత స్థాయిలో చర్చలు జరిగే అవకాశాలున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ సదస్సులో ఐదుదేశాల అధినేతలు ప్రపంచంలోప్రస్తుతం చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలు, ఇతక కీలక అంశాలన్నింటిపైనా చర్చలు జరుపుతారని తేలింది. భవిష్యత్తులో మరింతగా కలిసి పనిచేసే కీలక రంగాలపైనా ఈ సదస్సులో చర్చించనున్నారు. బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్; రష్యా, ఇండియా, చైనా దేశాలు కూటమిగా ఉన్నాయి. మొట్టమొదటిసారిగా రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశం అయ్యారు. 2006లో జరిగిన మొదటి సమావేశం తర్వాత బ్రిక్స్ సదస్సులు వరుసవెంబడి వివిధ దేశాల్లో జరిగాయి. అలాగే రష్యాలోనియెకాటెరిన్‌బర్గ్‌లోనే 2009లో మరోసారి బ్రిక్స్‌కూటమి సదస్సు జరిగింది. 2010లో న్యూయార్క్‌లో జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలోనే దక్షిణాఫ్రికా ఆమోదం తెలపడంతో బ్రిక్స్ గ్రూప్‌ను బ్రిక్స్‌గా పేరు మార్చారు. ప్రపంచజనాభాలోని 41శాతం మంది ఈ బ్రిక్స్‌దేశాల్లోనే ఉన్నారు. ప్రపంచ జిడిపిలో 24శాతంవాటాతో ఉంది. అలాగే ప్రపంచవాణిజ్యంలో 16శాతం వాటా బ్రిక్స్ దేశాలదే. అంతకుముందు సెప్టెంబరులోనే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ప్రధాని మోడీని ఈనెల 22వతేదీ జరిగే ద్వైపాక్షిక భేటీకి >>2

## మైనార్టీల అభివృద్ధికి ప్రణాళికలు



### మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**సచివాలయం. అక్టోబరు 18, ప్రభాతవార్త:** మైనార్టీల సమస్యలను పరిష్కరించి మైనార్టీలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని వేగవంతం చేయాలని విజయవాడలో మైనార్టీ శాఖ మంత్రి ఫరూఖ్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలిసి కోరారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల సామాజిక, ఆర్థికాభివృద్ధి, విద్యాపరమైన పురోగతి ద్వారా వారి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని షాదిఖానా ఏర్పాటు చేయటంతోపాటు మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్ధుల కోసం విద్యాపరమైన >>2



బస్సులో టిక్కెట్టు కొని ప్రయాణిస్తున్న వైఎస్ షర్మిల

## 'ఉచిత బస్సు' ఎప్పుడండి!

### 'పల్లెవెలుగు' బస్సులో ప్రయాణించి టిక్కెట్ కొన్న పిసిసి చీఫ్ షర్మిల

### మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయాలని కోరుతూ సిఎం చంద్రబాబుకు పోస్టుకార్డు

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అధికారంలో వచ్చి నాలుగు నెలలు అయింది. అయినా ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణం ఎప్పుడూ అని అడుగుతున్నారు. తెలంగాణలో వారంలో అమలు చేశారు. పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటి? ఆర్టీసీకి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని అని నా? రాష్ట్రంలో ప్రతి రోజూ 20లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారు. రోజుమహిళలు ద్వారా 7 కోట్ల ఆదాయం. నెలకు 300కోట్లు ఆదాయం. >>2

# తిరుమలలో భక్తుల నిలువు దోపిడీ!



### రోడ్డెక్కని 'ప్రీపెయిడ్ టాక్సీ'లు

### దారితెలియని భక్తులను దోచేస్తున్న టాక్సీడ్రైవర్లు

### టిటిడి ఇఒకు ఫిర్యాదు చేసినా కనిపించని ఫలితం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎన్నోవ్యయప్రయాసలకోర్చి తమ మొక్కులుతీర్చుకునేందుకు ఇష్ట దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిచెంతకు వస్తున్న భక్తులను తిరుమలకొండపై ట్యాక్సీడ్రైవర్లు, యాజమాన్యం నిలువుదోపిడీ చేస్తున్నారు. కొంత దూరానికి కూడా భక్తుల నుండి అధిక ఛార్జీలు వసూలుచేస్తున్నారనే ఆరోపణలు, ఫిర్యాదులు బలంగా ఉన్నాయి. ట్యాక్సీడ్రైవర్ల దోపిడీపై పలు మార్లుభక్తులు 'డయల్ యువర్ ఇఒ'కు ఫిర్యాదు చేశారు. గత ఏడాదిగా తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీల అమలు ఆదిలోనే గ్రహణం పట్టింది. దీనివెనుక కొందరి ట్యాక్సీ యజమానుల ఒత్తిళ్ళు అధికారులపై రావడంతోనే నిమ్మకుండి పోయారనేది అప్పట్లో వాదన వినిపించింది. తిరుమలకు దేశవిదేశాలనుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. >>2

## విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పోలీసులకు నగర శివారుల్లోని రామవరప్పాడు రింగ్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలో ఒక వెహికిల్‌లో 10లక్షలు విలువ చేసే 148 కేజీల గంజాయి పట్టుకున్నారు. కారులో పట్టుబడిన నిందితుల దగ్గర రివ్వాలరు,5 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చెన్నయికి చెందిన దినేష్‌కుమార్ తన స్నేహితుడు ముత్తతో కలిపి విశాఖలోని ఏజెన్సీ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసారు. గతంలో మీడియేటర్ ద్వాకా గంజాయిని చెన్నయికి సరఫరా చేసిన దినేష్ డబ్బు అధికంగా వస్తుందన్న ఆశతో కొత్త కారు కొనుగోలు చేసారు. తరువాత దందా ఉధృతం చేసాడు. బీహార్‌లోని పట్నాకు వెళ్ళి రూ.75 వేలతో ఓ తుపాకిని కొనుగోలు చేసారు. ఎవరైనా ఎదురుతిరిగితే వారిని బెదిరిం >>2



శుక్రవారం విజయవాడలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

# అమరవీరుల సంస్మరణ సభకు భారీ ఏర్పాట్లు

>>పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,భద్రతాపరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుంఆ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు తగు సూచనలిచ్చారు. అనంతరం పోలీస్ పెరేడ్‌ను పర్యవేక్షించి తగు సూచన లిచ్చారు. కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు,లా అండ్ ఆర్డర్ ఐజి శ్రీకాంత్, డిఐజిలు రాజకుమారి,అమ్మిరెడ్డిఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



శుక్రవారం మలైవిలోని లిలాంగ్వేలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న స్థానిక మహిళలు

# తమిళనాడులో గవర్నర్ వర్సెస్ సీఎం

## 'రాజుకున్న 'ద్రవిడ' వివాదం

## గవర్నర్‌ను రీకాల్ చేయాలని కేంద్రానికి స్టాలిన్ లేఖ

**చెన్నై, అక్టోబరు 18:** తమిళనాడులో మరోసారి ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య వివాదం రాజుకుం టున్నది. గవర్నర్ ఆర్ఎన్ రవిని వెంటనే రీకాల్‌చేయాలని తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ డిమాండ చేసారు. గవర్నర్ రవి ఉద్దేశ్యపూర్వకంగానే ద్రవిడ అనే పదం పలకకుండా దాటవేసారని ఆరోపించారు. జాతి ఐక్యతను దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలని కేంద్రానికి లేఖరాసారు. చెన్నైలోని దూరదర్శన్ గోల్డెన్ జూబ్లి కార్యక్రమం జరిగితే ఈ కార్యక్రమంలో హిందీ మాసం కూడా నిర్వహించారు. హిందీని, హిందీ భాషేతర రాష్ట్రాల ఈవెంట్‌ను కలిపి నిర్వహించడాన్ని సీఎం స్టాలిన్ తొలుత తప్పుపట్టారు. ఈవెంట్ సందర్భంగా రాష్ట్రగేయాన్ని ఆలపిస్తూ ద్రవిడ అనే పదాన్ని గాయకులు దాటవేయడంపై వివాదం రాజుకుంది. ఇందుకు సంబంధించి తమిళ దూరదర్శన్ క్షమాపణ కూడా చెప్పింది. గాయకుల పొరపాటని సర్దుబాటుయత్నం చేసింది.ఈ కార్యక్రమంలో పా ల్గొనన గవర్నర్ కూడా ద్రవిడ అనే పదాన్ని ఉచ్ఛరించకపోవడంపై స్టాలిన్ అభ్యంతరం వ్యక్తం చేసారు.

# 22న రష్యాకు ప్రధాని

>> రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంలోనే ప్రధానిమోడీని పుతిన్ తనకు అత్యంత ఆప్తమిత్రుడని సంభోధించారు. బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారుల సమా వేశం సందర్భంగానే పుతిన్ ఈ వ్యాఖ్యలు చేసారు.రష్యాలోని సెయింట్‌పీటర్స్‌బర్గ్‌లో ఉన్న కాంటెస్టెయిన్ పేలస్‌లో ఎన్ఎస్ఎ అజిత్‌దో వల్‌తో పుతిన్ చర్చలు జరిపారు. ఆ సందర్భం గానే పుతిన్ దోబల్‌తో ఈ మాటలు చెప్పినట్లు వార్తలువెలువడ్డాయి.నా ప్రియమిత్రుడు మోడీని అడిగానని చెప్పండి. నా శుభాకాంక్షలు కూడా ఆయనకు తెలియజేయండి అని దోవల్‌తో అన్న ట్లు వార్తలు వచ్చాయి. గత జులైలోనే మాస్కో లో పర్యటించిన మోడీ 22వ భారత్ రష్యా వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఈ సమా వేశంలోనే పుతిన్‌తో మోడీ ద్వైపాక్షిక భేటీ జరి పారు. అలాగే ప్రధానిమోడీకి రష్యా అత్యున్నత పురస్కారం సెయింట్ ఆండ్రూ ది అపోస్టిల్‌ను ప్రధానంచేసారు.అక్కడే డివిఎన్‌కెహెచ్ ఎగ్జిబి షన్‌సెంటర్‌లో ఉన్న రోసాటామ్ పెవిలియన్‌ను కూడా ఇద్దరూ కలిసి సందర్శించారు.

## మైనార్టీల అభివృద్ధికి ప్రణాళికలు: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

>>రాయితీలను అందించాలని కోరారు. మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు మరియు పిల్లల అభివృద్ధి కోసం శిక్షణ, ఉపాధి అవకా శాలను అందించే దిశగా ప్రణాళికతో కార్యాచరణ రూపొందించాలని కోరారు. మైనార్టీల్లో ఆర్థిక వెనుకబాటు తనం సమస్యను పరిష్కరించాల న్నారు. పారిశ్రామికంగా, వ్యాపారపరంగా మైనా ర్టీలు అభివృద్ధి చెందేటట్లు ప్రణాళికలు ఏర్పాటు చేయాలని మైనార్టీశాఖ మంత్రి ఫరూఖ్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డి కోరారు.

## ఖర్గేతో ఢిల్లీలో తెలంగాణ డి.సిఎం భట్టి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు18:** ఎఐసిసి అధ్యక్షుడు మల్లి ఖార్జున ఖర్గేతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,ప్రభుత్వ పనితీరు, పథకాలు అమలు వంటి విషయాలను ఎఐసిసి అధ్యక్షుడు అడిగి తెలుసుకున్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు వర్క్ చేయాల్సిన అవసరం ఉందని ఎఐసిసి అధ్యక్షుడు డిప్యూటీ సిఎంకు సూచించినట్లు తెలిసింది. ఒక జార్కండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఎఐసిసి చీఫ్ బట్టిని ఆదేశించారు. నేతల మధ్య సమన్వయం, ఎన్నికల ప్లాన్ వంటివన్నీ సమర్ధ వంతంగా ఉండాలని సూచించారు. దేశ వ్యాప్తం గా బిజెపిపై వ్యతిరేకత పెరిగిందని, సమన్వ యంతో ముందుకు సాగితే విజయాలు వరిస్తా యన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలను భరోసా కల్పించేలా ఎన్నికల ప్రచారాలు ఉండాలని డిప్యూటీ సిఎంకు సూచించారు.

# సత్యేంద్ర జైన్‌కు బెయిలు

>> మే 30న సత్యేంద్ర జైన్‌ను ఇడి అధికారులు అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు షెల్‌కంపెనీలనుంచి సుమారు రూ.4.81 కోట్లవరకూ ముట్టినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఇడి అధికారులు ఈ హవాలాకేసును దర్యాప్తు చేసారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్‌చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో వైద్యకారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తీహార్‌జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్‌నేతలు కేజ్రీవాల్; మనీశ్‌సిసోడియా, సంజయ్‌సింగ్ వంటి ముఖ్యనేతలు కొన్ని నెలలపాటు జైలులో ఉంటే వారికి ఇటీవలే బెయిల్ లభించింది. కేజ్రీవాల్‌కు గతనెలలోనే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా,దాదాపు ఆరునెలల తర్వాత ఆయన తీహార్‌జైలునుంచి బయటకు వచ్చారు. ఇదేకేసులో 17నెలలపాటు జైలులో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనిష్ సిసోడియాకు కూడా కొద్దినెల లక్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేంద్ర జైన్‌కు బెయిల్‌రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# ప్రత్యక్ష ప్రసారం!

>> న్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ సేన వర్సెస్ సేన కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిండేవర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటిపరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిండేవర్గాలమధ్య పోరునెల కొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం విచారణజరిపింది. కేసుల విచారణలను ప్రత్యక్షప్రసారంచేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నా ఆచరణలోకి రాలేదు. అయితే భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ పదవీవిరమణరోజు ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశప్రజలంతా వీక్షించే ఏర్పాట్లుచేసారు. అదే తొలిసారిగా సుప్రీంకోర్టు కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం కావడం. ఆ తర్వాత రాజ్యాంగధర్మాసనం విచా రణలను ప్రత్యక్షప్రసారంచేయాలని రెండేళ్లక్రితం నిర్ణయించారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం 370వ అధికరణం వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటి వాటిని దేశప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## జత్వానీ కేసుల విచారణ 22కి వాయిదా

>>పంపాలని వైకాపా నేత విద్యాసాగర్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.



శుక్రవారం మంగళగిరి టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ తదితరులు

# ప్రజలు నమ్మారు.. నిలబెట్టుకుందాం

>> తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎమ్మె ల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించారు. కేంద్ర ప్రభు త్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుం టూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయిం పులో టిడిపికి అండగా ఉన్న వర్గాలకు ప్రాధా న్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం. గెలిచాం మన పని అయిపో యిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థి తుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయామన్నారు.న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసిం చారు. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. కొత్త ఎమ్మెల్యేలు 65 మంది ఉన్నారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల్లో దాదాపు 80 మంది వరకు కొత్తవారే . కుటుంబంలోనే భేదా భిప్రాయాలు ఉంటాయి. ఫ్యామిలీని ఐక్యంగా ఉంచేందుకు ఇంటిపెద్ద ఆలోచిస్తుంటారు. రాజకీయ పార్టీ కూడా అంతే. నాపై ఆ బాధ్యత ఉంది. అధికారంలోకి రాగానే 7 అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేశాం. రాష్ట్రంలో ఏ అరా చకం చూసినా దాని వెనుక గంజాయ్ బ్యాచ్ ఉంటుంది. కేంద్రంలో అను కూల ప్రభుత్వం వచ్చింది కను నిలదొక్కుకుం టున్నాం. 16437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం భూ అక్రమణలపైనే ఉన్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు. ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యం.వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం. యుద్ధప్రాతిపదికన పనులు చేశాం. అందరినీఆదకున్నాం. దేశం మన వైపు చూస్తుంది.విధ్వంసమైన అమరా వతిని,ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో గమనిస్తున్నామన్నారు.మళ్ళీ,మళ్ళీ చెబుతున్నా, పార్టీ ప్రజా ప్రతినిధులు మద్యం, ఇసుక పాలసీ లకు దూరంగా ఉండాలి, అవినీతి,అవకతవకల పాల్పడితే సహించన న్నారు. వరదల సందర్భంలో మన ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన చేపట్టిన సహాయక కార్యక్ర మాలతో ప్రజలు మన సమర్దతను గుర్తించారు. మన మీద నమ్మ కం ఉంది కాబట్టే ఎన్నడు లేని రీతిలో వరద సహాయక చర్యల కోసం ప్రజలు రూ.500కోట్ల కు పైగా విరాళాలు అందించారు. మనం బాధితు లందరికి సహకార మందించామన్నారు. మంచి ప్యాకేజీ ఇచ్చామన్నారు.ఈ సమా వేశంలో అనేక కీలకాంశాలపై చర్చించారు. సమావేశంలో ముం దుగా పార్టీ వ్యవస్థాపకనేత దివంగత నంద మూరి తారక రామారావు విగ్రహానికి చంద్ర బాబు,హిందుపురం ఎంఎల్ఏ నందమూరి బాల కృష్ణ తదితరులతో కలిసి నివాళి అర్పించారు.

## నవంబరు రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలు

>> ఆమోదం తీసుకోవాల్సి ఉంది. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు భారీ గా సంక్షేమ పథకాల అమలుకు హామీ ఇచ్చింది. వాస్తవానికి చివరి నాలుగు నెలల కాలానికి బడ్జెట్ ఖర్చులకు ఆమెదం తీసుకోవాల్సి ఉన్నా ఏడాది మొత్తానికి పూర్తిస్థాయి బడ్జెటన ప్రవేశపెట్టాల్సిందే . దాదాపు రూ.2.90 లక్షల కోట్ల మేరకు బడ్జెట్ ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. అమరావతి రాజ ధాని, పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో పెద్దపీట వేయనున్నారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులు కీలకం కానున్నాయి. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా కూడా వివిధ పథకాలకు బడ్జెట్‌లో నిధులు చూపబోతున్నారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులు సమకూరుస్తూ దాదాపు 28 పథకాల కింద పనులు చేయబోతున్నారు. ప్రస్తుతం ఆర్థికశాఖ కార్యదర్శి ఆయా ప్రభుత్వ శాఖలతో ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చిస్తున్నారు. తదుపరి దశలో మంత్రుల స్థాయి సమావేశాలు ఉంటాయని సమా చారం.సమావేశంలో పలు కీలకంశాలతో పాటు స్త్రీలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చిస్తారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 18/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 579730
2nd Prize Rs.7000/- 38583
3rd Prize Rs.3500/-
05513 16119 48632 66832 73784
77034 81131 85308 86011 99584
4th Prize Rs.200/-
0270 2334 2370 3193 4295
4326 5753 6262 6875 9201
5th Prize Rs.100/-
0649 2518 2803 3207 4682
5868 6198 6304 8502 9609
6th Prize Rs.50/-
0104 2439 4406 6614 7827 9058
0124 2861 4550 6683 8092 9139
0245 3188 4677 6765 8148 9145
0325 3218 4813 6785 8276 9151
0383 3354 4946 6852 8363 9154
0569 3374 5173 6913 8581 9174
0865 3495 5296 6914 8585 9291
0956 3555 5353 6960 8599 9334
0974 3594 5503 7124 8617 9378
1051 3764 5518 7384 8688 9498
1063 3833 5703 7396 8702 9637
1357 3905 5745 7397 8714 9804
1894 4048 5949 7470 8753 9808
1985 4128 6192 7530 8831 9861
2000 4174 6399 7578 8898 9975
2050 4361 6475 7580 8967
2159 4385 6558 7627 9016

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 960771
2nd Prize Rs.7000/- 09685
3rd Prize Rs.3500/-
21022 25002 26728 33154 39819
59540 70990 72357 79912 83222
4th Prize Rs.200/-
0680 2618 2664 5366 6105
7596 8547 8819 9324 9359
5th Prize Rs.100/-
1970 2041 2746 2787 3637
3972 4486 8225 9182 9794
6th Prize Rs.50/-
0089 1478 2790 4979 6459 8648
0142 1515 2817 5260 6577 8696
0204 1534 2827 5367 6868 8775
0264 1542 3045 5427 7005 8932
0488 1661 3117 5663 7099 8950
0567 1726 3476 5699 7113 9039
0711 1825 3479 5968 7637 9270
0751 1982 3762 6003 7683 9503
0913 2013 4024 6017 7810 9557
1013 2051 4193 6053 7970 9684
1033 2238 4402 6138 7997 9792
1045 2284 4439 6150 8065 9853
1101 2285 4489 6193 8344 9866
1128 2297 4550 6275 8195 9880
1210 2581 4633 6305 8339 9887
1272 2603 4754 6322 8468
1308 2707 4867 6452 8645

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 493313
2nd Prize Rs.7000/- 63251
3rd Prize Rs.3500/-
14490 43844 48594 49084 50156
64609 73658 79616 91817 94123
4th Prize Rs.200/-
0874 2013 2963 3582 4516
7166 7759 7860 8409 9357
5th Prize Rs.100/-
3368 3431 5345 5368 5716
6389 6670 8685 9409 9633
6th Prize Rs.50/-
0173 1547 3884 5026 7035 8908
0250 1771 3984 5082 7150 9152
0257 1852 4104 5086 7331 9237
0349 2474 4107 5141 7365 9241
0634 2510 4153 5630 7471 9309
0643 2562 4190 5688 7511 9368
0661 2746 4203 5761 7777 9440
0684 2841 4432 5778 7786 9464
0686 2855 4527 5841 7790 9505
0746 2966 4546 5870 7831 9618
0804 3115 4567 5904 8254 9710
0883 3204 4598 6049 8334 9757
0956 3491 4689 6105 8373 9758
0983 3653 4747 6427 8431 9903
1033 3673 4846 6643 8492 9941
1298 3807 4888 6766 8867
1373 3862 4943 7017 8887

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 987846
2nd Prize Rs.7000/- 41474
3rd Prize Rs.3500/-
13667 14894 19655 24523 66888
72050 86648 91914 97364 98103
4th Prize Rs.200/-
0167 0510 0930 1392 2590
3790 4521 4816 6257 8560
5th Prize Rs.100/-
0359 1995 2250 2280 3263
3424 3948 4409 5331 6512
6th Prize Rs.50/-
0059 1633 3317 4860 6818 7908
0063 1838 3352 5121 7015 8212
0308 1859 3700 5140 7099 8291
0355 1986 3751 5177 7114 8567
0399 2049 3904 5235 7143 8890
0505 2297 4064 5334 7217 9116
0761 2500 4106 5473 7242 9225
0833 2661 4141 5476 7314 9322
0858 2757 4155 5514 7336 9414
1264 2787 4191 5718 7342 9450
1279 2822 4199 5747 7575 9630
1402 2901 4390 5988 7655 9716
1449 2986 4413 6286 7713 9771
1452 2988 4422 6358 7732 9787
1593 3066 4457 6443 7829 9820
1601 3180 4484 6465 7831
1618 3217 4646 6701 7902

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 135305
2nd Prize Rs.7000/- 54695
3rd Prize Rs.3500/-
01705 10342 13596 32837 60870
62624 68635 74468 76642 82719
4th Prize Rs.200/-
1079 2278 2471 3228 5618
7132 7294 7485 9242 9979
5th Prize Rs.100/-
0198 0623 0879 4971 5485
5895 6013 6552 7497 8538
6th Prize Rs.50/-
0069 1726 3326 5048 6886 8231
0070 1916 3363 5239 6918 8270
0164 1961 3372 5257 7140 8356
0331 2113 3520 5326 7155 8575
0488 2126 3651 5442 7299 8747
0514 2131 3683 5557 7434 8763
0550 2269 4087 5568 7613 8995
0595 2531 4117 5685 7652 9220
0621 2667 4250 5779 7655 9308
0902 2713 4266 5791 7763 9516
0910 2802 4430 6138 7763 9740
0997 2962 4448 6152 7784 9853
1010 3050 4609 6160 7869 9874
1185 3088 4701 6269 8116 9924
1467 3116 4731 6365 8124 9997
1571 3127 4785 6747 8182
1624 3232 4944 6750 8187

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 266460
2nd Prize Rs.7000/- 05680
3rd Prize Rs.3500/-
05221 05641 28411 32903 50039
54539 58501 71046 88563 93200
4th Prize Rs.200/-
2835 3267 3639 5095 5138
6049 6072 6127 7712 8125
5th Prize Rs.100/-
2122 3958 5799 6178 6336
6784 7411 7464 7751 9159
6th Prize Rs.50/-
0061 1007 2703 4596 6088 8146
0110 1044 2880 4904 6111 8234
0141 1050 2913 4927 6135 8488
0168 1073 2933 4948 6294 8525
0171 1196 2956 5223 6394 8975
0218 1206 2965 5303 6410 9140
0317 1245 3035 5384 6481 9155
0427 1266 3148 5434 6544 9286
0408 1506 3416 5552 6721 9451
0464 1618 3574 5599 6957 9472
0503 1711 3791 5747 7220 9606
0626 1824 3879 5776 7230 9658
0630 1923 4129 5852 7513 9703
0799 2133 4208 5936 7708 9736
0866 2168 4277 5938 7823 9988
0891 2340 4373 5957 8024
0966 2359 4518 5990 8058

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 778745
2nd Prize Rs.7000/- 40668
3rd Prize Rs.3500/-
14641 26938 53582 54774 56827
56892 56973 59921 77014 97086
4th Prize Rs.200/-
1119 1144 2003 2465 2520
3722 6762 7356 7499 8006
5th Prize Rs.100/-
0034 0938 1064 2798 3183
5087 6496 6514 6770 9349
6th Prize Rs.50/-
0085 1843 3795 4906 6918 7791
0434 1906 3863 5167 6929 8326
0581 1936 3943 5246 7008 8427
0740 1967 3982 5275 7016 8470
0826 2346 3990 5327 7104 8536
0845 2510 4030 5347 7189 8599
1097 2651 4102 5654 7223 8656
1120 2843 4106 5729 7259 8671
1143 3062 4120 5764 7351 8854
1171 3206 4184 5862 7354 9111
1200 3277 4186 6048 7435 9272
1360 3551 4195 6285 7511 9314
1387 3572 4344 6393 7523 9539
1409 3607 4389 6558 7546 9813
1578 3613 4561 6719 7731 9922
1628 3631 4600 6740 7734
1673 3712 4831 6887 7743

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 318199
2nd Prize Rs.7000/- 86919
3rd Prize Rs.3500/-
00766 00809 15650 19717 21441
59876 61500 74424 86644 96963
4th Prize Rs.200/-
1229 1628 2609 2736 3999
5712 6061 6681 7618 8555
5th Prize Rs.100/-
1150 1883 2238 2684 2979
4036 4429 6379 8355 9521
6th Prize Rs.50/-
0070 1814 3365 4930 7097 8880
0137 1824 3478 5007 7101 9046
0376 2022 3507 5021 7148 9051
0388 2023 3558 5110 7321 9105
0421 2153 3766 5156 7424 9301
0472 2218 3958 5286 7518 9511
0534 2237 4061 5565 7588 9599
0552 2445 4314 5624 7709 9691
0827 2622 4323 5645 7842 9694
0866 2715 4329 6048 7873 9741
0934 2752 4331 6286 7880 9765
0955 2945 4332 6366 7947 9808
1163 3073 4487 6649 8153 9815
1241 3110 4561 6668 8342 9890
1365 3128 4760 6800 8356 9920
1549 3272 4849 6807 8424
1656 3310 4916 6896 8827

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 429830
2nd Prize Rs.7000/- 07536
3rd Prize Rs.3500/-
25178 46763 55866 66441 71179
81228 88746 89402 97872 98587
4th Prize Rs.200/-
0492 1658 2131 3529 4284
6185 6932 7715 8086 9565
5th Prize Rs.100/-
1436 3349 3555 4957 5330
6494 6917 7266 7911 9995
6th Prize Rs.50/-
0027 2064 3496 5244 7855 9269
0060 2092 3534 5346 7904 9275
0229 2152 3706 5563 8058 9289
0311 2238 3871 5621 8077 9515
0358 2276 3905 5642 8143 9542
0362 2592 3979 5918 8149 9558
0367 2705 4033 6068 8230 9572
0542 2762 4138 6446 8313 9613
0846 2775 4321 6525 8638 9657
1194 2907 4402 6822 8648 9781
1272 2953 4605 7052 8739 9798
1460 2994 4660 7132 8808 9799
1497 3053 4742 7524 8811 9803
1638 3115 4755 7604 9065 9813
1640 3275 4770 7631 9123 9962
1787 3296 4837 7717 9219
1943 3339 4918 7756 9266

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 356473
2nd Prize Rs.7000/- 40430
3rd Prize Rs.3500/-
14263 23157 24059 25538 25930
29378 32700 44822 64670 89898
4th Prize Rs.200/-
0457 2131 2739 4594 5664
5711 6586 7852 7995 9448
5th Prize Rs.100/-
1996 2025 3059 3103 3674
4673 5141 6662 7096 8693
6th Prize Rs.50/-
0003 1536 2753 5262 6356 7850
0090 1617 2947 5386 6371 8101
0196 1776 3030 5573 6690 8408
0215 1813 3406 5622 6838 8669
0239 1850 3472 5663 6902 8810
0319 1892 3590 5745 7256 8930
0339 1914 3955 5826 7414 9184
0893 1980 4037 5878 7429 9299
0913 2081 4053 5892 7499 9309
0951 2099 4104 6025 7524 9326
1057 2221 4416 6116 7538 9501
1187 2250 4480 6143 7565 9709
1208 2274 4907 6155 7609 9755
1262 2390 4930 6165 7751 9822
1485 2610 4999 6271 7756 9828
1509 2616 5187 6294 7772
1512 2646 5238 6297 7841

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 574412
2nd Prize Rs.7000/- 96783
3rd Prize Rs.3500/-
17472 28333 28642 39479 41392
41816 52470 63620 74927 96326
4th Prize Rs.200/-
0248 2106 2525 3435 6568
6905 7333 7765 8884 9849
5th Prize Rs.100/-
0394 0672 1036 2225 4360
4592 7194 8984 9311 9477
6th Prize Rs.50/-
0004 1259 3611 5033 7056 8218
0015 1467 3682 5335 7163 8336
0038 1510 3711 5371 7176 8565
0137 1536 3738 5432 7379 8590
0279 1556 3804 5527 7403 8691
0293 1606 3885 5531 7442 8745
0338 1942 3901 5560 7494 8793
0384 2008 4010 5575 7522 9128
0404 2275 4066 5861 7525 9395
0508 2321 4208 5920 7539 9492
0554 2467 4211 5976 7542 9557
0615 2498 4246 6184 7627 9659
0624 2909 4260 6275 7686 9758
0692 3164 4267 6291 7772 9770
0766 3287 4469 6381 7846 9777
0819 3340 4508 6682 8068
0847 3560 4795 7031 8100

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 984411
2nd Prize Rs.7000/- 95528
3rd Prize Rs.3500/-
16395 16761 27101 27696 38322
49237 51158 62590 73166 84649
4th Prize Rs.200/-
3714 4285 5324 5647 5976
6595 7137 7281 8175 9788
5th Prize Rs.100/-
0014 0130 1205 1434 2165
2592 3295 4743 5946 9240
6th Prize Rs.50/-
0025 1417 3276 4629 7078 8648
0091 1463 3372 4863 7225 8649
0232 1475 3575 5088 7349 8676
0318 1643 3582 5209 7379 8913
0371 1775 3583 5214 7578 8993
0396 1785 3597 5355 7805 9078
0449 1829 3608 5918 7834 9195
0533 2029 3670 6231 7938 9205
0594 2034 3810 6255 7967 9323
0620 2196 3860 6312 7977 9327
0731 2275 3937 6517 8166 9419
0739 2309 3945 6653 8257 9450
0866 2452 4181 6687 8337 9510
0939 2631 4227 6711 8517 9950
0961 3098 4303 6775 8549 9973
1177 3164 4363 6873 8619
1277 3175 4609 6960 8639


# విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

>>చేందుకు తుపాకీని కొనుగోలు చేసాడని విజయవాడ డీసీపీ మహేశ్వరరావు తెలిపారు.

# తిరుమలలో భక్తుల నిలువు దోపిడీ!

>> రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుంటేవీరిలో 70శాతంమంది భక్తులు ఆర్టీబస్సులు, రైళ్ళలోనే చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వస్తుంటారు. వీరంతా గదుల కోసం సిఆర్ఒ , పద్మావతి విచా రణకార్యాలయం, ఛైర్మన్ క్యాంపు కార్యాలయం, జెఇఒ కార్యాలయాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. తిరుమలలో రాంభగీచా బస్టాండ్, వెంకన్న ఆలయం ముందు రోడ్డుపై నుండి సిఆర్ఒ, పిఎసిలు, పద్మావతివిచారణ కార్యాలయాలకు చేరుకోవా లంటే 300 రూపాయలు నుండి ఏకంగా 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న ఉమ్మడి ఆలయాల పేరుతో భక్తులను మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆవేదన వెలిబుస్తున్నారు. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతంమంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. కొండపై ఉచిత బస్సులు (ధర్మరథాలు)నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆదారపడు తుంటారు. ఇక గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

**ప్రీపెయిడ్‌ట్యాక్సీ మాటే మరిచారు:** తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాల యాల వద్దకు వెళ్ళాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే .భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలుచేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి భక్తులకు సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లే శరణ్యమని భావించారు. ఆచరణకు మాత్రం నోచుకోలేదు.

# 'ఉచిత బస్సు' ఎప్పుడండి!

>> ఉచిత ప్రయాణం కల్పిస్తే ఈ 300కోట్లు ఆర్టీసీకి ఇవ్వా ల్సి వస్తుందని భయమా? మహిళల ఓట్లు తీసు కున్నారు. హామీ ఇచ్చారు. ఇప్పుడు మహిళల కోసం 300కోట్లు ఖర్చు చేయలేరా? మీ సూపర్ సిక్స్ హామీల్లో 4 పథకాలు మహిళలవే ఇందులో ఉచిత ప్రయాణం ఒక్కటే తక్కువ ఖర్చు ఇలాంటి తక్కువ ఖర్చు పథకం మీకు అమలు చేయడానికి ధైర్య రావడం లేదు. మీకు ఇష్టం వచ్చిన ప్పుడు అమలు చేస్తారా? ఇదే అమలు చేయనప్పుడు ఇక పెద్ద పథకాల సంగతి ఏంటి? 5 ఏళ్లు ఇలానే కాలయాపన చేస్తారా? ఎప్పుడు అమలు చేస్తారు అని ప్రజలు అడుగుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం తో మహిళలకు భద్రత ఉంటుంది. ఎంతో మంది మహిళలు బస్సులను ఆశ్రయిస్తారు. ఇది చాలా మంచి పథకం. చంద్రబాబు ని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఉచిత ప్రయాణం అమలు చేయండి అదేవిధంగా మహిళల కోసం పెట్టిన పతకాలు వెంటనే అమలు చేయండి. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వండి. ఇప్పటికే మార్కెట్‌లో అన్ని ధరలు పెరిగాయి. మహిళలకు మీద భారం పడు తుంది. మహిహలకు భరోసా కావాలి. మహిళలకు భద్రత విషయంలో ముందడుగు పడాలి. రాష్ట్రంలో నెల రోజుల్లో హత్యాచారాలు మీద రిపోర్ట్ తీశాం. అన్ని పెపర్ల నుంచి ఆర్టికల్స్ సేకరించాం. బాట రేట్ల లెక్క మద్యం ధరలు తగ్గించారు. 99కే మద్యం ఇస్తే మహిళల మీద హత్యాచారాలు పెరు గుతాయి. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాలని ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు పంపిస్తున్నాం. రాబో యే రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున పోస్ట్ కార్డులు పంపిస్తాం. ఇది చూసైనా వెంటనే చంద్రబాబు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు.

## వారం - వర్జ్యం

తేది : 19-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.9.49
భరణి ఉ.10.46
వర్జ్యం : రా.9.38-11.05
దు.ఉ.6.09-7.44
శుభసమయం:ఉ.7.45-8.30,సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ముఖ్యవిషయాలలో పెద్దల నలహాలు తీసుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**మిథునం:** ఎంత శ్రమించినా ఫలితం దక్కదు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు, చికాకు పరుస్తాయి.

**కర్కాటకం :** చాకచక్యంగా పట్టుదలతో కొన్ని కార్యక్రమాలు చివరికి పూర్తి చేస్తారు.

**సింహం:** వివాహ, ఉద్యోగ యత్నాలు నిదానంగా పూర్తిచేస్తారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య:** శ్రమానంతరం పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు విధి నిర్వాహణలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** చర్చగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా వుంటాయి.

**మకరం:** ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురై చికాకు పెడతాయి.

**కుంభం:** నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** శుభవార్తలు అందుకొంటారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సజ్జలవి పగటి కలలు: విజయవాడ ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు వైకాపా నేతలు తప్పుల మీద తప్పులు చేశారని తెదేపా ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఇప్పుడు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. మళ్లీ అధికారంలోకి వచ్చి అక్రమ కేసులు పెట్టాలని వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి పగటి కలలుకంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజా జీవితంలో వైకాపా ఇక కనపడదని ఈ విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు.



# కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు

**గురజాల, అక్టోబరు 18 (ప్రభాతవార్త):** గురజాల పట్టణంలో శుక్రవారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు చేరింది. లక్ష్మీటాకీస్ సెంటర్లోని గుంటూరు - మాచర్ల హైవే రోడ్డుపైకి నీరు రావడంతో ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా రోడ్డుపై నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని రోడ్లపైన నీరు లేకుండా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఉచిత ఇసుక అని ధరలు పెంచుతున్నారు: మాజీ సిఎం జగన్



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉచిత ఇసుక అని చెప్పి ధరలు పెంచుతున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ విమర్శించారు. ఇసుక తీసే కాంట్రాక్టులను అధికారం పార్టీ మనుషులకే కట్టబెట్టారని ఆరోపించారు. తాడేపల్లిలోని నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడారు. రెండు రోజులమాత్రమే టెండర్‌కు సమయం ఇచ్చారని అందరూ పండగ బిజీలో ఉంటే దోచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో పారదర్శకంగా ఇసుక విధానం తీసుకొచ్చామన్నారు. దోపిడీకి అవకాశం లేని విధంగా చేశామని చెప్పారు. చంద్రబాబు ఇప్పుడు బూం,బూం బీర్, ప్రెసిడెంట్ మెడల్, గవర్నర్స్ చాయిస్, పవర్‌స్టార్999, రష్యన్ రోమనోవాఏసీబీ, 999 లెజెండ్, హెవెన్స్ డోర్, క్రేజీడాల్,క్లిఫ్ హ్యాంగర్, నెపోలియన్, సెవెన్త్ హెవెన్, హైదారాబాద్ బ్రాండ్ విస్కీ,వీరా, బ్లామ్‌డేలను అమ్ముతున్నారన్నారు. 2019లో అపదర్మ ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెచ్చిన బ్రాండ్లే తమ హయంలో ఇచ్చామన్నారు.మార్చిందేమి లేదని తెలిపారు. వాస్తవాలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసారని ఆరోపించారు.ప్రస్తుతం బాబు ఈ అయిదు నెలల్లో అవే బ్రాండ్లు అమ్మినట్లు తెలిపారు.గతంలో బాబు హయంలో 4380 మద్యం షాపులు, 43వేల బెల్ట్ షాపులు ఉండేవన్నారు.తాము వాటిని 2934కు తగ్గించామన్నారు. మచ్చుకు బెల్టు షాపు తమ ప్రభుత్వంలో లేదన్నారు.

# పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**పిచ్చాటూరు(శ్రీకాళహస్తి),అక్టోబర్ 18 ప్రభాతవార్త** సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు హనుమంత పురానికి చెందిన ఇరువురు శుక్రవారం పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు శ్రీకాళహస్తిలోని ఆర్‌డిఓ కార్యాలయానికి సమాచారం అందింది. శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల్లో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ఈశాన్య రుతుపవనాల వల్ల విస్తృతంగావర్షాలు కురుస్తున్నాయి.ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పిచ్చాటూరు పరిసరాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వాడకు చెందిన మణి(54), రాము(59)లు గ్రామానికి చెందిన రైతు దామోదరం పొలాల్లో పనులు చేయటానికి వెళ్ళారు. హఠాత్తుగా వర్షం మొదలైంది. దాంతో పాటు ఉరుములు,

మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండటంతో పరుగులు తీసారు.కానీ పిడుగులు వీరిద్దరిని వదలిపెట్టలేదు. ఇద్దరు స్నేహితులను పొట్టన పెట్టుకుంది. మృతి చెందిన మణికి భార్య, ముగ్గురు కుమారులున్నారు.



సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

# గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వేగవంతం చేయాలి: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:**గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వేగవంతం చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రివర్యులు వారి నివాసంలో గిలకలదిండి. ఫిషింగ్ హార్బర్, మత్స్య శాఖ అధికారులతో హార్బర్ పురోగతి, మత్స్య శాఖ కార్యకలాపాలపై సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భ:గా మంత్రి వర్యులు గిలకల దిండి పిషింగ్ హార్బర్ నిర్మాణం రెండు సంవత్సరాలు అయినా ఎందుకు పూర్తి కాలేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇప్పటివరకు కేవలం 60 శాతం పనులు మాత్రమే అయ్యాయని ఇకపై పనులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. మరో 18 నెలలు హార్బర్ నిర్మాణం పొడిగించాలని ప్రతిపాదనలు పంపినట్లు ఏపీ మార్‌టైమ్ బోర్డు ఈఈకె.వి.కె. పల్లారావు మంత్రికి వివరించారు. బ్రేక్ వాటర్ చివరలో సాంకేతిక కారణాల వలన నిర్మాణం కొంత ఆలస్యం అవుతుందని ఐఐటి చెన్నై వారిచే కొన్ని ఆకృతులు తయారుచేసి అందించే పనిలో కాంట్రాక్టర్ ఉన్నారని మంత్రికి వివరించారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో భవనాల నిర్మాణానికి ఇసుక దొరకలేదని ఈ మంత్రికి వివరించారు. మత్స్య శాఖ జేడీ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో రెండు గ్రామాలను క్లైమేట్ రెసిలెన్స్ పిషర్ మ్యాన్ గ్రామాలుగా ఎంపిక చేసామని అందులో నాగాయలంక మండలంలోని సొర్లగొంది, గుల్లలమోద ఉన్నాయని మంత్రికి వివరించారు. ఆ గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ఒక్కో గ్రామానికి రెండు కోట్ల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తుందని మంత్రికి వివరించారు.

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా డీప్సీ ఫిషింగ్ వెసెల్స్ కోసం టెండర్లను త్వరగా పిలవాలని ఇందుకోసం కమిషనర్‌తో మాట్లాడుతామని మంత్రి చెప్పారు. మత్స్యకారులకు ప్రస్తుతం ఇస్తున్న 40 శాతం సబ్సిడీ సరిపోవట్లేదని 75 శాతం సబ్సిడీతో పడవలు, వలలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి మత్స్య శాఖ జేడికి సూచించారు. ఈ సమావేశంలో గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ ఏఈ మహేష్ పి ఎం సి కన్సల్టెంట్ శశికుమార్ ఎప్డిఓ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పరిష్కారం దిశగా శ్రీకాళహస్తి - నడికుడి రైల్వేలైన్ భూసమస్య: కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి-నడికూడి రైల్వేలైన్ పనులకు సంబంధించిన భూసమస్య దశాబ్దాల తరువాత పరిష్కార దిశగా అడుగులేస్తేంది.ఇటీవల ప్రభుత్వ కార్యదర్శి,రైల్వే అధికారుల వర్చువల్ సమావేశంలో ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌న్ వివరణ ఇచ్చారు. శ్రీకాళహస్తి-నడికుడి రైల్వేలైన్ ఏర్పాటుతో హైదరాబాదు ప్రయాణం సుమారు వంద కిలో మీటర్లు తగ్గుతుందని అధికారులు అంచనాలు రూపొందించారు. అయితే సుమారు రెండు దశాబ్దాలుగా అధికారులు ప్రతిపాదించటం కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించటం తప్ప ఈ రైల్వేలైన్ పనులు ఆచరణకు నోచుకోలేదు.ఇటీవల కేంద్రంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో రాష్ట్రానికి చెందిన ఉమ్మడి ప్రభుత్వం కీలకంగా మారటంతో పలు ప్రాజెక్టులకు నిధుల వరద ప్రవహిస్తుందని చెప్పవచ్చు.ఓ వైపు కీలక, ప్రతిష్టాత్మకమైన పొలవరం, మరో వైపు అమరావతికి నిధులతో పాటు రైల్వే, విమానాశ్రయ ప్రాజెక్టు లకు నిధుల మంజూరులో కేంద్రం ఉదారంగా వ్యవహరిస్తుంది. శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే లైన్ ఏర్పాటుకు సంబంధించి ప్రతిబంధకాలను గురించి ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా కలెక్టర్‌గా పని చేసిన ప్రద్యూమ్న జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వరన్‌ను ప్రశ్నించారు. ఈ భూములకు సంబంధించి కలెక్టర్ వివరిస్తూ ఇది 182 ఎకరాల డికెటి భూములని వీటికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అవార్డును పాస్ చేయగలమన్నారు.ఈ భూములకు సంబం ధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలిస్తామన్నారు.ఈ రైల్వేలైన్ నడికుడి నుంచి రాపూర్ ఎదుగా సాగుతుందనిఅక్కడ భూ సమస్య ఉన్నట్లు గుర్తించారు.కార్యదర్శి ప్రద్యూమ్న మాట్లాడుతూ ఇప్పటికే తిరుపతి హైదరాబాదు మధ్య రైల్వేల ప్రాదాన్యత పెచ్చుపెరిగిందన్నారు. తిరుపతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు ఉమ్మడి రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాలతో కూడా భక్తులు వస్తున్నారు.కాబట్టి ఇంకా రైళ్ళ సంఖ్య పెరగవచ్చునని భావిస్తున్నట్లు వివరించారు.ఈ భూసేకరణ త్వరిత గతిన పూర్తి చేసి రైల్వేలైన్ పనులు పూర్తి చేయటానికి సహకరించాలని కార్యదర్శికలెక్టర్‌కు సూచించారు.దాంతో జిల్లా కలెక్టర్ రాపూరు అధికారులతో ఈ సమస్యకు సంబంధించిన నివేదికలు కోరినట్లు తెలిసింది.




శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్

# సమాచార పౌరసంబంధాల శాఖలో జరిగిన అక్రమాలపై కేసు నమోదు

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో సమాచార పౌరసంబంధాల శాఖలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై కేసు నమోదు చేసేందుకు అవినీతినిరోధక శాఖ రంగం సిద్ధం చేసింది. పాత్రికేయ సంఘాల ఫిర్యాదుపై వారం రోజులుగా సాధారణ విచారణ చేపట్టిన ఏసీబీ ఐదేళ్ల పాటు కమిషనర్ మరి కొందరు. అధికారుల ప్రమేయంతో అవకతవకలు జరిగినట్లు గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా ఒక దిన పత్రిక టీవీ,ఛానల్‌కు రూ.వందల కోట్ల విలువైన ప్రకటనలు కట్టబెట్టినట్లు తేల్చింది. అప్పట్లో సమాచార శాఖలో పనిచేసిన పలువురు ఉద్యోగులను పిలిపించి విచారించి వివరాలు సేకరించింది. ఏ ప్రాతిపదికన ప్రకటనలు జారీ చేశారు? ఏబీసీ గణాంకాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? అని ప్రశ్నించగా తాము ఐ అండ్ పీఆర్ నుంచి ఏబీసీ సబ్‌స్క్రిప్షనే తీసుకోలేదని వారు సమాధానమిచ్చారు. నాటి ప్రభుత్వ పెద్దల యాజమాన్యంలోని పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనలు ఎలా ఇచ్చారు అనే అంశంపై ప్రశ్నలు వేసి ఏసీబీ సమాచారం రాబట్టింది. ప్రస్తుతం ఐ అండ్ పీఆర్ బాధ్యతలు చూస్తున్న అధికారులు, ఉద్యోగులను విచారించి, ప్రకటనల జారీకి ప్రాతిపదిక ఏంటి అనేది తెలుసుకుంది. పొరుగు సేవల ప్రాతిపదికన అనేకమందిని నియమించుకుని వారికి ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లిస్తూ వైకాపా సేవలకు వినియోగించినట్లు ప్రాథమికంగా తేల్చింది. దీనికి సంబంధించిన దస్త్రాలను పరిశీలిస్తోంది. ఈ ప్రక్రియ ఒకటి, రెండు రోజుల్లోపూర్తయ్యే అవకాశముంది. ఇప్పటికే అక్రమాలకు సంబంధించి కీలక ఆధారాలను ఏసీబీ సేకరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ల కిందకేసు నమోదుకు సిద్ధమవుతోంది. ప్రకటనల జారీ సహా, ఇతరత్రా అన్నీ అంశాలకు సంబందించి నాటి సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ మౌఖిక ఆదేశాలే ఇచ్చేవారిని ఆయన చెప్పినట్లు చేయడం తప్ప తమకు వేరే ప్రత్నామ్నాయం లేదని అప్పట్లో పనిచేసిన కొందరు అధికారులు అన్నారు.

# పోలీసుల అదుపులో ఇద్దరు కిలాడీ లేడీలు



**రాపూరు, అక్టోబరు 18ప్రభాత వార్త** దుకాణాలలో వస్తువులు కాజేస్తున్న ఇద్దరు మహిళా దొంగలను శుక్రవారం రాపూరు లోని దుకాణదారులు పట్టుకోని పోలీసులకు అప్పచేప్పారు. పట్టణంలోని మూడు దుకాణాలలో దుకాణాల యజమానులు వ్యాపారాలలో వుండగా దుకాణాల ముందు వుంచిన నునే డబ్బాలను ఇద్దరు మహిళలు ఎత్తుకోని వెళ్లిపోయారు. దీంతో నూనే డబ్బాలు మాయమవడం చూసిన యజమానులు వెంటనే అర్టీసి బస్టాండ్‌కు వెళ్లి పరిశీలించగా వెంకటగిరి బస్సులో నూనే డబ్బాలను సీటు కింద వుంచుక్ను ఇద్దరు మహిళలను గుర్తించారు. వీరిని పట్టుకోని రాపూరు పోలీసులకు అప్పగించారు. వీరు తమది తిరుపతి అని పోదలకూరుకు వెలుతూ తెలియక రాపూరులో దిగినట్లు చేపుతున్నారు.

# తిరుమల సమాచారం

## నవంబర్ 28నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**-27న అంకురార్పణ, డిసెంబర్ 1న గజవాహనం, 6న పంచమీతీర్థం**



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 28వతేదీ నుండి మొదలుకానున్నాయి. డిసెంబర్ 6వతేదీ వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాలను తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలోనే జరిపిస్తారు. నవంబర్ 28వతేదీ నుండి డిసెంబర్ 6వతేదీ వరకు తొమ్మిదిరోజులు ఎంతో వేడుకగా టిటిడి అధికారులు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నవంబర్ 27వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ, లక్షకుంకుమార్చన, 28వతేదీ గురువారం ధ్వజారోహణం, డిసెంబర్ 2వతేదీ గజవాహనం, 3వతేదీ గరుడవాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ శుక్రవారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు ,ఇతర సౌకర్యాలను కల్పిస్తారు. తిరుచానూరు ఆలయం పరిసరాల్లో భక్తుల వాహనాల పార్కింగ్‌కు పూడిరోడ్డు, రేణిగుంటరోడ్డు, మార్కెట్‌యార్డు ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయనున్నారు. భక్తులు సేదదీరేందుకు వీలుగా నవజీవన్ కంటిఆస్పత్రి, జడ్పీహైస్కూల్, పూడిరోడ్డులోని గోశాల వద్ద జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేయాలని జెఇఒ వీరబ్రహ్మం ఆదేశించారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్సీబొత్స



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఎంఎల్‌సి బొత్స సత్యనారాయణతెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో రావడంతో టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా - ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామి వారి దీవెనలు అందరిపై ఉండాలని కోరినట్లు బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఆర్‌జి ఆనంద్, సినీనటుడు ఓంకార్, అశ్విన్‌బాబు తెలిపారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి సాంప్రదాయదుస్తుల్లో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో నటి ఆశికారంగనాథం



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజ లందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటి ఆశికారంగనాథం తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని ఆమె కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం జ్ఞాన ప్రసూనాంబకు బంగారు పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.



# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర: హోంమంత్రి అనిత



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ కుట్రలన్నీ సమర్థంగా తిప్పికొడుతున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు.

ఆ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ అన్నారు. ఎవరు తప్పు చేసినా ఆయన సహించరన్నారు. ప్రజలకు సుపరిపాలనే లక్ష్యంగా పార్టీ సమావేశం జరుగుతోందని చెప్పారు. రైతు సంఘాల నీటి సంఘాలను వైకాపా నిర్వీర్యం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

రైతు ప్రాతినిధ్యంతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దేశ విదేశాల్లోని తెలుగువారంతా పార్టీ సభ్యత్వంపై ఆసక్తి చూపిస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. శాశ్వత సభ్యత్వానికి చాలా మంది ముందుకొస్తున్నారని చెప్పారు.

# జనవాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జనసేన నాయకులు



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీకేంద్ర కార్యాలయం మంగళగిరిలో నిర్వహించిన జనవాణికార్యక్రమానికి రాష్ట్రంలో పలు ప్రాంతాలకు చెందినవారు హాజరై తమ సమస్యలు తెలుపుకొన్నారు. వారు ఇచ్చిన అర్జీలను ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ స్వీకరించారు. అత్యవసర సమస్యలపై సంబంధిత అధికారులకి ఫోన్ చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు బి. మహేందర్ రెడ్డి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ పార్టీ నేతలు సుందర రామిరెడ్డి, పెంటేల బాలాజీ, అన్నపూర్ణ, బయ్యవరపు నరసింహారావు పాల్గొన్నారు.

## ప్రత్యేకమైన కేసులను సిఐడికి అప్పగించాం: డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో కొన్ని ప్రత్యేకమైన కేసులను లోతుగా విచారించేందుకే సీఐడీకి అప్పగించామని ఏపీ డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమల రావు తెలిపారు.దాదాపుగా ఆవన్ని ప్రధానమైనవన్నారు.తగిన సాక్ష్యాలు న్నాయి.అయితే ఈ ప్రధాన కేసుల్లో నిందితులుగా ఉన్నత స్థాయి వ్యక్తులు ఉన్నారన్నారు.వారిని విచారించడం పోలీసులకు కష్టమవుతందనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఐపీఎస్ అధికారిని నియమించామన్నారు.రాష్ట్రంలో గంజాయి విక్రయాలు, వాణాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.ఇటీవల జరిగిన మంత్రుల సమావేశంలో యాంటీ నార్కోటిక్ టీమ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.450 మంది పోలీసు సిబ్బంది ఈ బృందంలో పనిచేస్తారని తెలిపారు.ఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణ

చేస్తారన్నారు. గంజాయి మూలాలను వెలికి తీస్తామన్నారు. ఇప్పటికే ఐజీ రవికృష్ణను యాంటీ నార్కోటిక్ బృందానికి చీఫ్‌గా నియమించామని చెప్పారు.

## నేటి నుంచి గుంతకల్లు-చిక్‌జాజూర్ పాసింజర్ రైళ్లు నిర్ణయించిన రోజుల్లో రద్దు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 18 ప్రభాత వార్త** రాయలసీమ జిల్లాల మీదుగా నైరుతి రైల్వే, మైసూరు డివిజన్ పరిధిలోని చిక్ జాజూర్- బాలెన హళ్లి స్టేషన్‌ల మధ్య జరుగుతున్న స్టేషన్ ట్రాఫిక్ బ్లాక్ పనుల కారణంగా గుంతకల్లు-చికజాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక ప్యాసింజర్‌రైలు సర్వీసులను నిర్ణయించిన రోజుల్లో రద్దు చేసినట్లుతెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జల వనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నం.03/2024-25 తేది: 16.10.2024
ఏలూరు జిల్లా స్పెషల్ M.I. డివిజన్‌లో ఐదు (5) నం. వరద రక్షణ పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. సుమారు మొత్తం 5 పనులకు రూ.29.27 లక్షలు. టెండర్‌ల స్వీకరణకు చివరి తేది: 02.11.2024 సా.4.30 గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్: 8106814848. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్పెషల్ M.I. డివిజన్, K.R. పురం
DIPR.No.14296/CL/Advt/1/1/2022-23, తేది: 18.10.2024

వార్త

జీవించడానికి అర్హులైన వారెవ్వరూ భయపడకూడదు. భయమే అపజయాలకు కారకం.

-పుల్లర్

# ప్రకృతితో పరాచకాలొద్దు!

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని మీద ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ నష్టం, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న మార్పులు, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సాలకు, విపత్తులకు కారణమవుతున్నాయని ఏనాటి నుంచో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతున్నా పట్టించుకునేవారే లేకుండాపోతున్నారు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల దగ్గర నుంచి మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, ఇంకొక పక్కనగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో దశాబ్దకాలంలో భారత్‌లో జనాభా మరో అదనంగా ముప్పైకోట్లకు పెరుగుతుందని, అందుకు తగ్గట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి ఎగబాకుతుంది. అందులో భాగంగానే అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతిరోజూ మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూములు అదృశ్యమైపోతున్నాయని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు వీటన్నింటికి మించి నదీలోయల్లో ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. కొన్ని రకాల ప్లాస్టిక్ కాగితాలు మట్టిలో కలిసిపోవడానికి కొన్నివందల సంవత్సరాలు పడుతుంది. అలాంటి వాటిని నిషేధించినా కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంత నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా వాహనాల సంఖ్య అంతకంతకు పెరిగి కాలుష్యాన్ని రెట్టింపు స్థాయిలో పెంచుతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని ఊహించని రీతిలో పెంచుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీ లాంటి ప్రదేశంలో వాయుకాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరుకున్న సందర్భాలెన్నో ఉన్నాయి. ముఖ్యంగా నవంబర్ నెల వస్తున్నదంటే ఢిల్లీతోపాటు అనేక నగరాల్లో ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కేవలం వాయుకాలుష్యం వల్లనే పాఠశాలలకు సెలవులు ప్రకటించే పరిస్థితి వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇక నీటికాలుష్యం పరిస్థితి అదుపు తప్పుతున్నదేమో. పెరుగుతున్న మురికివాడల నుండి వెలువడుతున్న కలుషిత నీరు అంచలంచెలుగా నదుల్లోకి చేరుకొని పెద్ద పెద్ద నదులను మురికి కూపాలుగా మారుస్తున్నాయి. ఇలాంటి కారణాలతో భూమి ఉష్ణోగ్రతపెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని శాస్త్రవేత్తల హెచ్చరికలను ఆలకించేవారే లేకుండాపోయారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదు. కురిస్తే అదే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం పెరిగిపోతున్నది. గత మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా కోస్తాతీరంలో కురుస్తున్న వర్షాలు అందుకు ఉదహరించవచ్చు. మొన్న ఒక్క రోజే నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని జలదంకి గ్రామంలో గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో కొన్ని గంటల్లోనే నలభైఎనిమిది సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదు అయింది. ఇక సముద్రం ఆటుపోట్లకు గురై దాదాపు ఇరవై మీటర్లకు పైగా ముందుకు చొచ్చుకువచ్చినట్లు వార్తలు అందుతున్నాయి. కొన్ని చోట్ల గ్రామాల్లోకి కూడా నీరు ప్రవేశించింది. రానురాను ఉపద్రవాలు పెరిగిపోతూ మానవ జీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. యేటా సగటున మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటివల్ల లక్షలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, న్యూజిలాండ్, జపాన్, నేపాల్ లాంటి దేశాల్లో తరచుగావస్తున్న భూకంపాలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. సిరియాలో భూకంపం కారణంగా తొమ్మిదివేల మందికిపైగా అసువులు బాశారు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనల వార్తలు వింటూనే ఉన్నాం. ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ లాంటి దాదాపు డెబ్భైనగరాలకు భూకంపం పొంచి ఉన్నట్లు శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఈ వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. తుఫాన్ బారి నుంచి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. ఏదిఏమైనా ఉపద్రవాలనియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగాకృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇందులో ఇలానే నిర్లక్ష్యం చేస్తే మరెన్నో విలయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.



వోల్టేర్

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వవద్దు.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### పాలకులకు కనువిప్పు కలిగేదెప్పుడు?

ప్రజలు ఎంతోనమ్మకంతో తమకేదో ఒరగబెడతారనే ఆశతో ప్రజాప్రతినిధులను చట్టసభలకు ఎన్నుకుంటుంటారు. వాళ్లు మాత్రం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ వారి ఆశలపై నీళ్లు చల్లుతుంటారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కండినిండా నిద్ర, కడుపునిండా తినలేని పరిస్థితులను కల్పిస్తుంటారు. అధికారంలో ఉన్ననాళ్లు నానా కష్టాలు పెట్టి చివరికి వారి తిరస్కారానికి గురై అధికారాన్నికోల్పోతుంటారు. తమ స్వయంకృతాపరాధంతో పాలకులు ప్రజలు తమకిచ్చిన అవకాశాన్ని పోగొట్టుకుంటుంటారు. అధికారానికి దూరం చేసుకుంటుంటారు. తరతరాలుగా ఇలా జరుగుతూనే ఉంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నాన్‌స్టాప్ బస్సులు నడపాలి

**ఉదయం** పూట నాన్‌స్టాప్ బస్సులు నడుపుటకు ఆర్టీసీవారు చర్యలు తీసుకోవాలి. ఉదయం ఉద్యోగులు వివిధ కార్యాలయాలకు వెళ్లేవారు చాలా మంది ఉంటారు. నాన్ స్టాప్ బస్సులునడపటంవల్ల చాలామంది ఉద్యోగులకు సమయం ఆదా అవుతుంది. ఇక ఇతర సామాన్య ప్రజలు కూడా ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు వినియోగించుకోగలుగుతారు. కొంత చార్జీ ఎక్కువైనప్పటికీ ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు చాలా మంది వినియోగించుకోగలుగుతారు. దీనివల్ల ఆర్టీసీకి కూడా ఆదాయం పెరుగుతుంది. సాయంత్రం సమయంలో కూడా నాన్‌స్టాప్ బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### విస్తరిస్తున్న వ్యాధులు

**ఇటీవల** మండల కేంద్రాలకు దగ్గర ఉన్నగ్రామాల్లో డయేరియాసోకి మరణాలు సంభవించాయి. కేవలం దీనివల్లే అయితే పేషెంట్ బంధువుల అవగాహనలోపం లేక నిర్లక్ష్యం ఉండొచ్చు. సీజనల్ వ్యాధులకు గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ప్రథమ చికిత్స, ఫీల్డ్ స్టాఫ్ జోక్యం ప్రధానం. పరిస్థితిని బట్టి దగ్గరి వైద్య చికిత్సకు తరలించాలి. చాలావరకు శృతిమించిన తర్వాత వెళ్లి వ్యాధుల స్థాయి దాటి ప్రాణాలుపోతున్నాయి. గ్రామంలో పారిశుధ్యలోపం, కొన్ని మందులు సరిగా దొరక్క, కొనలేని ఆర్థిక దుస్థితి కూడా ఉండొచ్చు. వీటిని నివారించేందుకు గ్రామాల్లో హెల్త్ వాలంటీర్లకు శిక్షణ ఇస్తే చాలా ఉపయోగం.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### ప్రభుత్వం అప్రమత్తం అవ్వాలి!

రాష్ట్రానికి తుఫాను ముప్పు ప్రమాదం పొంచి ఉన్నదని వాతావరణశాఖ ముందస్తు హెచ్చరిక చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా వర్షపు నీరుసవ్యంగా పారేలా డ్రెయిన్లలో పూడికలు తొలగించాలి. కుంటల కట్లను పటిష్టం చేయాలి. ఎక్కడైనా గతంలో పడిన గండ్లను పూడ్చుకుంటే యుద్ధ ప్రాతిపదికన గండ్లను పూడ్చాలి. చెక్ డ్యాంలలో పూడికలు తొలగించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా తక్షణం పనులు ప్రారంభించాలి. ఇందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయించాలి. వరద నీరు పంట పొలాలను ముంచెత్తకుండా సకల జాగ్రత్తలు తీసుకుంటే పంట నష్టం గణనీయంగా తగ్గించవచ్చు. చాలా ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభమైనందున వ్యవసాయశాఖ రైతులకు తగు సూచనలు ఇవ్వాలి. ఇటీవలి బుడమేరు అనుభవాలతో ప్రభుత్వం తగుజాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలి

**భారత** త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం తీసుకువచ్చిన కొత్తలో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తంఅయింది. అయినా వెనక్కితగ్గని కేంద్రం ఎయిర్ ఫోర్స్, నేవీ, ఆర్మీవిభాగాల్లో ఈ అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. ఈ పథకంలో పాత విధానంలో ఉన్నదీర్ఘకాలిక పదవీకాలం, పెన్షన్‌వంటి ఇతర ప్రయోజనాలుండవు. సాయుధదళాలలో చేరాలని ఆకాంక్షిస్తున్న వ్యక్తులు కొత్తపథకం నిబంధనలతో నిరాశ చెందారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### చట్టాల్లో మార్పులు రావాలి

**ఏచట్టం** అయినా వ్యవస్థ ఉన్నతీకరణకు, వ్యవస్థను విశాల పరచడం కోసం ఉపయోగపడాలి. కానీ చట్టం మనిషి పట్ల కక్షసాధింపు చర్యలకు లేదా ఆ మనిషి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను గుప్పిట పట్టుకోవడానికి ఉపయోగపడకూడదు. అటువంటి ఒక క్రూరమైనచట్టం ఉపా ఈచట్టం ఖరీదు ఒక మనిషి నిండు జీవితం అర్థాంతరం కావడమే. ఇక్కడ విషాదం అయితే ఈ చట్టంలో కేవలం అనుమానాల ఆధారంగా నెలల తరబడి జైళ్లలో పెట్టొచ్చు అనే నిబంధన న్యాయవ్యవస్థ తిరోగమనంలో ఉంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ధరల పాపం తలా పిడికెడు

**అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్ నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువుధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలినాలీ చేసుకునేవారు రెక్కాడితే కానీ డొక్కాడని వారు నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య.**

దామెర్ల సాయిబాబా

పదాలకన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు. మనసు కన్నా గొప్పది సంకల్పం. మనపాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగా ప్రజలకు ఇక్కట్లమీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తోంది. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజా జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణ శుద్ధిగా జరగడం లేదనిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలకు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు వేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం. అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నారు. కానీ ఇవేమీపట్టించుకునే పరిస్థితిలో దళారులులేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం వాటిని నియంత్రిస్తామని హామీలివ్వడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకుని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడంలేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వం అన్నా అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులు వారివారి విధులను స్వేచ్ఛగా చేయనీయడంలేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులకు లొంగని సమర్థులైన అధికారులను బదలీ వేటుతో శంకరగిరి మాన్యాలకు పంపే సంస్కృతి ఏనాటినుంచో ఆరంభం అయింది. అందుకే గతంలో ఉన్న భయభక్తులు ఇప్పుడులేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పవచ్చు. అవినీతి ఆశలో కొందరు అధికారులు చేయరాని, చేయకూడని పనులకు ఎగబడుతున్నారు. మరికొందరు బిల్లు, బెల్లు అనే తీరులో వ్యవహరిస్తున్నారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరి కొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకం అయిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబసభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయంకాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభం అయినది కూడా కాదు. కానీ ఈ సాంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతోంది. ఎన్నికలు కూడా కొంతవరకూ అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పరుచుకుంటున్నారు. చివరికి ఈ భారం అంతా ప్రజలు భరించక తప్పడంలేదు. దీనితో ఎన్ని కేకలు పెట్టినా మరెన్ని హెచ్చరికలు చేసినా తనను ఏమీ చేయలేరనే ధీమా అక్రమ వ్యాపారుల్లో అంతకంతకూ పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి, అదుపు తప్పడానికి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలంకూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం కందిపప్పు, మినపప్పు తదితర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పులేకాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు నూనెల వంటి ధరలు చుక్కలను తాకుతున్నాయి. పప్పుదినుసులు సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్న మాట వాస్తవం. ఈ ఏడాది అధిక వర్షాలు చీడపీడలతో మరింత పడిపోయే అవకాశం ఉన్నట్లు నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులను ముందుగా ఊహించి దీన్ని సొమ్ముచేసుకునేందుకు కొందరు వ్యాపారులు, దళారులు పావులు కదపడం సహజమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపులేకపోవడం దురదృష్టకరం. గతంలో ఎన్నోసార్లు నిత్యావసర

## ఒక్క మాట

వస్తువుల కొరతలు ఏర్పడినప్పుడు ఇతర ప్రాంతాల నుంచి సరుకులు తెప్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ధరలు అదుపుచేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. అంతెందుకు ఆమధ్య ఉల్లిగడ్డల ధరలు పెరిగినప్పుడు ప్రజల్లో పాలకుల పట్ల అసంతృప్తి వ్యక్తం అవుతున్న దశలో అప్పటితెలంగాణ ప్రభుత్వం చొరవచూపి ఉల్లిగడ్డలు ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి మార్కెట్లకు తెచ్చి కొంతవరకైనా అందించి ధరలను నియంత్రించగలిగింది. ప్రస్తుతం ఉల్లిగడ్డల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. అయినా అలాంటి ప్రయత్నాలేమీ జరగడంలేదు. ఇక బియ్యం పరిస్థితి అగమ్యగోచరంగాఉంది. వాస్తవంగా గత నాలుగైదేళ్లుగా ధాన్యం దిగుబడి ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. నిల్వచేసుకోవడానికి కూడా గోదాములేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి స్థితిలో బియ్యం ధరలు తగ్గాలి. కానీ అవి అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రస్తుతం గతంలో ఎప్పుడూ లేనివిధంగా కిలో 60 నుంచి 70 రూపాయలవరకూ అమ్ముతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి ధరలు నియంత్రించే విషయంలో శ్రద్ధ తీసుకున్నట్లు కనిపిస్తున్నారు కానీ ఆచరణలో చూపించలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు మన పెద్దలు ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసారు. కానీ ఆ వ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోయి ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు, సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ప్రజల ఆకలి తీర్చేందుకు ఒక పద్ధతిప్రకారం కొంతవరకైనా సరుకులు అందించేందుకు ఒకవ్యవస్థను ఏర్పాటుచేసారు. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. మన దేశానికి సంబంధించి 1881 ప్రాంతంలో తీవ్రక్షామం ఏర్పడి సరుకులు లభించకపోవడంతో అనేకమంది ఆకలి చావుల బారినపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఆకలిచావుల నుంచి బీదాబిక్కి ప్రజలను కాపాడేందుకు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆహార కొరతలకు మూలకారణం కరవులు. ఆ కరవులు ఎందుకు వస్తున్నాయి? ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలు ప్రజలకు సరసమైన ధరల్లో ఎలా అందుబాటులో ఉంచాలి? తదితర అంశాలకు ఆ కమిటీ కొన్నిసూచనలుచేసింది. ఆకలి తీర్చుకునేందుకు ప్రజలు నేరుగా చౌక దుకాణాల ద్వారా కొంతవరకూ సరుకులు అందివ్వడం, ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వపరంగా కొన్ని పనులు చేపట్టడం, సరుకులు కొందరి చేతిలో నిల్వ ఉండకుండా చూడటం వంటి సూచనలు చేసింది. అప్పట్లో బ్రిటిష్ పాలకులు ఆ సూచనలు అంతగా పట్టించుకోలేదు. కానీ ఆ తర్వాత 1943లో ఏర్పడిన తీవ్రక్షామంతో దేశవ్యాప్తంగా ఎంతోమంది చనిపోగా ఒక్క బెంగాల్‌లో 30 లక్షలమందికిపైగా ప్రాణాలు కోల్పోవడంతో బ్రిటిష్ పాలకులు బెంబేలెత్తారు. అప్పుడు గతంలో ఆ కమిటీ చేసిన ప్రతిపాదనలు బయటకుతీసారు. ఆనాటి నుంచి అంతోఇంతో అమలుచేస్తున్నారు. అందులో భాగంగానే 1965లో భారతఆహారసంస్థ (ఎఫ్‌సిఐ)ను ఏర్పాటుచేసారు. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా వారి వద్దనుంచి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుంది. మిల్లర్లు కొనుగోలుచేసే ధాన్యంలో కొంతశాతం విధిగా ఎఫ్‌సిఐకిప్రభుత్వం ప్రకటించిన ధరకు లెవీగా ఇవ్వాల్సిందిగా నిబంధనలు విధించింది. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలు అదుపులో ఉంచేందుకు ఇంకొకపక్క పేద, బడుగు బలహీన వర్గాలకు సబ్సిడీకింద అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలక పాత్రవహిస్తోంది. అలాగే ధరలు అదుపుచేసేందుకు నల్లబజారుకు తరలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందుకోసం నిత్యావసర వస్తువుల చట్టాన్ని తీసుకువచ్చి ఆ తర్వాత రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజార్ల విధానం ప్రవేశపెట్టారు. కానీఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్‌ను నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువు ధర ఎంతపెరిగినా చీకూ చింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలీ చేసుకునేవారు, రెక్కాడితే కానీ డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ●

# ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

బి.మధుపాళి

ఈ మధ్యకాలంలో కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు లైంగిక వేధింపులు చూస్తూ ఉంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై అందరి హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఏ పేపర్ తిరగేసినా ఏదో ఒక మూలన మహిళలపై అభం, శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకుకడుతూ ఉంటాయి. స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంకను మహిళలకు భద్రత అనేది గగన కుసుమంగా పరిణమించడం అత్యంత దిగ్భ్రాంతికరం. కేంద్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసమని ఎన్ని కఠిన, దిశ చట్టాలు వంటివి తీసుకువచ్చినా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పరంపర నిరంతరం కొనసాగుతుండడం ముఖ్యంగా ఆడపిల్లలు గల తల్లిదండ్రులలో అత్యంత తీవ్రస్థాయిలో భయాందోళన రేకెత్తించే విషయం అనే మాట సత్యదూరం కాదు. పోలీసు, న్యాయ వ్యవస్థ మహిళలపై జరుగుతున్న ఇలాంటి అరాచకాలు, దౌర్జన్యాలకు అడ్డుకట్టవేసేందుకు తమ శక్తి వంచన లేకుండా అవిరళ కృషి చేస్తున్నప్పటికీ, మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్న మానవ మృగాలను చాలా తీవ్రస్థాయిలో కఠినంగా శిక్షిస్తున్నప్పటికీ అవి బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిపోతుండటం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైన కేవలం ఒక్క కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు, పోలీసు శాఖ, న్యాయవ్యవస్థ వారే కాకుండా ప్రతి ఒక్క మానవతావాదులు, మానవ హక్కుల సంఘాల వారు, మహిళల భద్రతను కోరుకునే ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కవచంలా నిలబడి తీరాలి. అంతేకాకుండా గ్రామ, గ్రామాల్లో, నగరాలలోని వీధి వీధిన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చాలా తీవ్రస్థాయిలో ఉద్యమించేలా మహిళ అభ్యున్నతి కోరే సంఘాలు ఏర్పడితే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు, అరాచకాలకు కొంతలో కొంతైనా అడ్డుకట్ట వేయవచ్చు. ఏదిఏమైనా రానున్న రోజుల్లోనైనా కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ చేకూరి, నెలకొన్న అభద్రతాభావం తెరమరుగై, వారి జీవితాలు సుఖ, శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలి. యావత్తు మహిళా లోకం ఐకమత్యమే మహాబలం అనే మన పెద్దల నీతి సామెతకు లోబడి అత్యంత ధైర్యసాహసాలతో ఆనాటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సాహస నారిమణి, వీరనారి ఝూన్సీ లక్ష్మీబాయిలా ముందుకు దూసుకువెళ్లాలి. ఈ సమాజంలో తమపై జరుగుతున్న దారుణఆకృత్యాలను పూర్తిస్థాయిలో నియంత్రించేలా రక్షణ చేకూరేలా చేయమని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. తమహక్కులను కాపాడుకోవాలి. వాటి అమలుకు అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. మహిళలు తమ ఉనికిని గొప్పగా చాటుకోవాలి. ●

# పవన్ కళ్యాణ్‌లో మార్పును ఎలా చూడాలి!



అన్నవరపు బ్రహ్మయ్య

పవన్ కళ్యాణ్ యుటర్న్ తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. జనసేన ప్రారంభించిన కొత్తలో చేగువేరాతనకు ఆదర్శమనే ధోరణిలో వ్యవహరించారు. జనసేనకుల టి షర్ట్‌లపైన, మోటారు వాహనాలపైన జనసేన పార్టీ ఎంబ్లమ్ కింద లేదా పైన చేగువేరా బొమ్మ ముద్రించడం అందరికీ తెలుసు. విలేకరుల సమావేశంలో కూడా తనకు చేగువేరా ఆదర్శమని ప్రకటించారు. కానీ బిజెపితో స్నేహం చేయడం ప్రారంభించిన నాటి నుండి ఆయన వ్యవహార ధోరణిలో పూర్తి మార్పు కనిపిస్తోంది. తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ఆ మార్పు తారాస్థాయికి చేరుకుంది. తిరుపతిలో జరిగిన సభలో తాను 21 సంవత్సరాల వయస్సు నుంచే సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్నట్లు ప్రకటించారు. సనాతన ధర్మాన్ని ఆచరించే వ్యక్తికి కమ్యూనిస్టు దేశమైనా క్యూబాలో ఫెడర్ కాస్ట్రోతో కలిసి సంపూర్ణ విప్లవానికి కృషి చేసిన చేగువేరా ఏ విధంగా ఆదర్శమో అర్థం కావడంలేదు. లడ్డు వ్యవహారం తర్వాత జనసేన ప్రవర్తన చూస్తుంటే లడ్డు తయారీలో చౌకరకం నెయ్యి కలపడం వల్ల ఆందోళన కంటే మించి లక్ష్యం ఏదో ఉన్నట్టు కనిపిస్తోంది. సహజంగా ప్రాయశ్చిత్తం అనేది తప్పు చేసిన వారు తమ తప్పును సరిదిద్దుకోవడానికి చేస్తుంటారు. ఏదైన ప్రాయశ్చిత్తం చేసుకోవాలంటే ఆనాటి పాలకులు లేదా నాటి టిటిడి అధికారులు చేసుకోవాలి. తిరుమల లడ్డులో కల్తీనెయ్యి వాడకానికి పవన్ కళ్యాణ్ ఏమాత్రం కారణం కాదు, ఆయనకు అసలు సంబంధమేలేదు. కానీ ఆయన ఎందుకుప్రాయశ్చిత్తం చేసుకొన్నారో అర్థంకావడం లేదు. ఒకవేళ కల్తీనెయ్యితో చేసిన లడ్డు ప్రసాదంగా స్వీకరించినందుకు ప్రాయశ్చిత్తం చేసుకొన్నారనుకొంటే ఆయన కంటే ముందు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, అయోధ్యలో రామాలయం ప్రారంభం సందర్భంగా తిరుపతి లడ్డుప్రసాదం స్వీకరించిన లక్ష మంది భక్తులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. ప్రాయశ్చిత్తం అనంతర తిరుపతిలో జరిగిన సభలో సనాతన ధర్మం అంశం ఒక్కసారిగా ముందుకువచ్చింది. సభలో ఆయన ఉన్నట్టుండి తమిళంలో ప్రసంగించడం, తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌ని పరోక్షంగా విమర్శించడం చూస్తుంటే పవన్ కళ్యాణ్ పూర్తిగా బిజెపి కనుసన్నలలో ఉన్నట్టు కనిపిస్తోంది. తమిళనాట పవన్ కళ్యాణ్‌పై పోలీసు కేసు నమోదు కావడం వంటి అంశాలతో సనాతన ధర్మం పేరిట ఆయన వార్తలలో వ్యక్తిగామారారు. ప్రస్తుతం జరిగిన, జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే దక్షిణాదిన ప్రధానంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో పట్టుకోసం బిజెపి మరోసారి ప్రయత్నం ప్రారంభించినట్లు అనిపిస్తోంది. గతంలో జయలలిత మరణం తర్వాత తమిళనాట పాగా వేయాలని ప్రయత్నించిన బిజెపి అభాసుపాలైంది. ఏ విధంగానైన దక్షిణాదికి చెందిన తమిళనాడులో పట్టుసాధించాలనే లక్ష్యంతోఉంది. అయితే బిజెపికి మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసిన 21స్థానాలకుగాను 21స్థానాలలో విజయంసాధించారు. ప్రజలలో సినిమా నటునిగా మంచి గుర్తింపు ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, సామాజికవర్గాల తర్వాత ముఖ్యమంత్రి కావాలని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాపు సామాజికవర్గానికి చెందినవాడు కావడం వంటి అనేక అంశాల నేపథ్యంలో బిజెపి పవన్ కళ్యాణ్‌ను ఎంపిక చేసుకుందనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే సామాన్యప్రజలు పవన్‌కళ్యాణ్‌వైపు చూడటం ప్రారంభించారు. ఈ సనాతన ధర్మానికి జనసేనపార్టీకి సంబంధం ఏమిటో సామాన్యులకు అర్థంకావడం లేదు. సనాతనధర్మం అనే పదంలో చాలా అంశాలు ఇమిడిఉన్నాయి. పైకి కనిపిస్తున్న తేలికైన అంశంకాదు. సనాతన ధర్మంలో మానవాళికి అనుకూలమైన సానుకూల అంశాలతోపాటు ఇబ్బందికలిగించే అంశాలు ఎక్కువ. ప్రాయశ్చిత్తంలో భాగంగా విజయవాడలో అమ్మవారి మెట్టుకడుగుతున్నఫొటో పత్రికలలో పవన్ ఫొటో ప్రచురితమైన సందర్భంలో 'ఎంత ప్రాయశ్చితపడిన నీవు మెట్లవరకే పరిమితం' మెట్టుదాటి గర్భగుడిలో ప్రవేశించలేదు అని సోషల్‌మీడియా ఒక వ్యాఖ్య వచ్చింది. సనాతన ధర్మాన్ని అనుసరిస్తే ప్రధానంగా చాతుర్వర్ణ వ్యవస్థనుఆమోదించాలి. అంటే పవన్ కళ్యాణ్ బ్రాహ్మణులు శిరస్సునుంచి క్షత్రియులు భుజాల నుంచి, వైశ్యులు ఉదర భాగం నుంచి, శూద్రులు పాదాలనుంచి ఉద్భవించారన్న సిద్ధాంతిని అంగీకరిస్తున్నారని అర్థం అవుతోంది. సనాతన ధర్మం శూద్రవర్గాలకే కాకుండా మహిళలందరికీ విద్యను నిరాకరించింది. ఇటువంటి అశాస్త్రీయ అంశాలను సనాతనంపేరిట జనసేనఆమోదిస్తుందా? వర్ణం వేరు, కులంవేరు అనేపదాలు చెప్పడానికే కానీ ఆచరణలోలేవు. సనాతనధర్మంలో విడాకులకు తావు లేదు. ముక్కోటి దేవతాలలో పెళ్లిళ్లు, పిల్లలుఉన్న కథనాలు ఉన్నాయి. కానీ విడాకులకు చెందిన కథనాలు లేవు. ఇంకా చెప్పాలంటే ప్రస్తుతం మతంకంటే కులం డామినేట్‌చేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ చక్కటి పేరు సంపాదించారు. తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలతోపాటుగా అనేక అంశాలపై కలెక్టర్ల సమావేశం నిర్వహించడం, పర్యావరణానికి సంబంధించి ముందుచూపు అనేక సూచనలు చేయడంద్వారా రాష్ట్ర పరిపాలనలో ఉపముఖ్యమంత్రిగా పట్టుసాధిస్తున్న తరుణంలో పవన్ కళ్యాణ్ ప్రజల దారి నుంచి సనాతన ధర్మం పేరిట దారిమళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 1959లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కొండా వెంకటరంగారెడ్డి తొలి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. 1972 లో కాసుబ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు జె.వి నర్సింగరావు, 1982లో భవనం వెంకట్రామిరెడ్డి కేబినెట్‌లో సి.జగన్నాథరావు, 1992లో కోట్లవిజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడుకోనేరు రంగారావు, 2011లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయినసందర్భంలో దామోదర రాజ నరసింహులు ఉపముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఇప్పటివరకు ఏ ఉపముఖ్యమంత్రికి లభించని గౌరవ మర్యాదలు నేడు పవన్‌కళ్యాణ్‌కు లభిస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఇంచుమించు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సమానంగా మర్యాదలు పొందుతున్నారు. తన సోదరుడు చిరంజీవిప్రారంభించిన ప్రజారాజ్యంపార్టీకి, ఆ తర్వాత తాను ప్రారంభించిన జనసేన పార్టీకి వారి ప్రమేయం లేకుండా ఒక సామాజిక వర్గానికి చెందిన పార్టీ అనే ముద్రపడింది. అయితే కారణాలు ఏమైనా గత అసెంబ్లీఎన్నికల్లో ఆ కులముద్ర నుంచి కొంత మేరకు బయటపడినట్లుగా ఆయనలభించిన ఓట్లశాతంచెబుతోంది. ఈస్థితిలో ప్రజలలో మరింత చొచ్చుకుపోయి ప్రజలకు చేరువకావడానికి బదులుగా సనాతనపేరిట తనవిస్తృత పరిధిని తనకు తానే కుదించుకున్నట్టు కనిపిస్తోంది. ●



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# బందీలందరినీ విడుదల చేస్తే యుద్ధం రేపే ముగిస్తాం

## ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు



**టెల్ అవీవ్, అక్టోబరు 18:** హమాస్ కొత్తచీఫ్ యాహ్యాసిన్వర్ హతం అయిన సమాచారం తెలిసిన వెంటనే ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు బందీలుగా ఉన్నతమ పౌరులను విడిచిపెడితే యుద్ధం నేటితోనే ముగుస్తుందని వ్యాఖ్యలుచేసారు. గాజాలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన బెంజిమన్ హమాస్ తమ పౌరులను బందీలుగా ఉంచిన ఇజ్రాయెల్ వాసులను విడిచిపెడితే రేపటినుంచే యుద్ధం ముగుస్తుందని వెల్లడించారు. యాహ్యా సిన్వర చనిపోయాడు. రఫాలో మా సాహస సైనికులు ఆతడిని మట్టుబెట్టారు. అయితే గాజా యుద్ధానికి ఇదేమీ ముగింపు కాదు. ముగింపునకు ఒక శుభసూచకం మాత్రమేనని నెతన్యాహు అన్నారు. గాజా ప్రజలకు తాను ఒక్కటే చెపుతున్నానని, హమాస్ తన ఆయుధాలు వీడి, తమ బందీలో ఉన్న మా దేశపౌరులను విడిచిపెడితే యుద్ధం పరిసమాప్తం అవుతుందని అన్నారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన తమ శిక్షణలో ఉన్న సైనికులు సిన్వర్‌తోపాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారని అన్నారు. గాజాలో ప్రస్తుతం తమదేశానికి చెందిన 101 మందిని బందీలుగా పట్టుకుందని, వీరిలో 23మంది వివిధ దేశాలకు చెందినవారు కూడా ఉన్నారని ఆయన తెలిపారు. గాజాలో ఉన్న మాప్రాంత బందీలు 23 దేశాలకు చెందినవారని, ఇజ్రాయెల్ పౌరసత్వం ఉన్నవారని, అయితే ఇతర దేశాలకు చెందినవారన్నారు. వారందరికి విముక్తికల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని చెపుతూ ఇజ్రాయెల్ ఇపుడు వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తుందని తెలిపారు. ఇజ్రాయెల్‌ను బందీలుగా ఉంచుకున్నవారు మాటవినకపోతే బందీలకు న్యాయంజరుగుతుందని, ఇటు ఉగ్రవాదులకు కూడా సరైన జవాబు లభిస్తుందన్నారు. మా దేశస్తులకు ఎవరు హాని కలిగించినా ఇజ్రాయెల్ వారిని వెంటాడి వేటాడుతుందని హెచ్చరించారు. ఈదేశ ప్రజలు గుర్తుంచుకోవాల్సిన అంశం ఏమిటంటే ఇపుడు మీ కళ్లముందే ఇరాన్ పెంచిపోషించిన ఉగ్రవాదం నేలకొరుగుతున్నదని ఆయన స్పష్టం చేసారు. నస్రల్లా వెళ్లిపోయాడని, ఆతడి డిప్యూటి మెహసేన్ కూడా వెళ్లాడని, హనియే కూడా అదే పరిస్థితని, డైయిఫ్‌కు అదే గతి పట్టిందని, ఇపుడు సిన్వర్ కూడా వెళ్లిపోయాడని గుర్తుచేసారు. ఇరాన్ ప్రాంతంలో తమ సొంత ప్రజలపైనే ఆదేశం ఉగ్రవాదం బనాయిస్తోందని, ఇరాక్, సిరియా, లెబనాన్, యెమెన్ దేశాల్లో కూడాఉగ్రవాదం చివరికి వస్తుందని తెలిపారు. గత ఏడాది అక్టోబరు 7వ తేదీన హమాస్ గాజా స్ట్రిప్‌వైపునుంచి దూసుకువచ్చి సుమారు 2500 మంది ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులను ఊచకోత కోసారు.

1200 మందిని హతమార్చి 250 మంది 30 దేశాలకు చెందినవారిని బందీలుగా పట్టుకున్నారు. అయితే తదనంతరం చేపట్టిన ఇజ్రాయెల్ మారణకాండలో దాదాపు 40వేలమందికి పైగా పాలస్తీనా, గాజాస్ట్రిప్ పౌరులు మరణించారు. లక్షలాది మందిపౌరులు ఇతర దేశాలకు పరారయ్యారు. ఐక్యరాజ్యసమితి ఇతర పెద్దదేశాలు కాల్పులు విరమణ పాటించాలని చేసిన విజ్ఞప్తులను కూడాఇజ్రాయెల్ ఖాతరు చేయలేదు.



## యాహ్యా సిన్వర్ సోదరుడి కోసం ఇజ్రాయెల్ వేట

**జెరూసలేం, అక్టోబరు 18:** పశ్చిమాసియా నిప్పుల కొలిమిలా మారింది. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఐడిఎఫ్ మట్టుపెట్టడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ తరుణంలో ఇప్పుడు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) దృష్టి అతడి సోదరుడిపై పడింది. సిన్వర్ సోదరుడు మహమ్మద్, ఇతర హమాస్ సైనిక కమాండర్ల జాడ కోసం గాలిస్తున్నామని ఐడిఎఫ్ వెల్లడించింది. మరోవైపు, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తాము జరుపుతోన్న పోరాటం తీవ్రతరం అవుతుందని హెజ్‌బొల్లా గ్రూప్ ప్రకటించింది. ఇరాన్ కూడ ఇదే విధంగా స్పందించింది. తమ ప్రతిఘటన బలోపేతం అవుతుందని ఐక్యరాజ్య సమితికి ఇరాన్ మిషన్ తెలిపింది. ఆక్రమణ, శత్రుత్వ ధోరణి ఉన్నంతకాలం ప్రతిఘటన కొనసాగుతుందని, అమరులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని పేర్కొంది. ఇదిలా ఉంటే.. హమాస్ అధినేత మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ ఆయుధాలను వదలి.. తమ బందీలను తిరిగి పంపిస్తే ఈ యుద్ధం రేపే ముగుస్తుందని పేర్కొన్నారు.

అదేవిధంగా తమ పౌరులను వదలిన హమాస్ తీవ్రవాదులకు వారు బయటకు వచ్చి జీవించేలా అవకాశం కల్పిస్తామన్నారు. లేదంటే వేటాడి మరీ హతమారుస్తామని హెచ్చరించారు. 'బందీల కుటుంబాలకు నేను చెప్పేది ఒక్కటే. యుద్ధంలో ఇది ముఖ్యమైన ఘట్టం. మీవారు మీ ఇంటికి చేరుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది' అని వెల్లడించారు.



## కూటమిలో మళ్లీ అగ్గి రాజేసిన సంజయ్‌రౌత్

**ముంబయి, అక్టోబరు 18:** మహారాష్ట్రకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత రాజకీయ పార్టీల్లో సందడి పెరిగింది. అటు అధికారంలోని మహాయుతి, ప్రతిపక్షంలోని మహావికాస్ అగాది (ఎంవిఎ) కూటముల్లో నాయకులు ఎవరికి వారు సీట్లకోసం తమతమ పైరవీలు ప్రారంభించారు. ఈసందర్భంగా శివసేన థాకరే ఆసక్తికరమైన వ్యాఖ్యలుచేసారు. కూటమిలో ముఖ్య నాయకులు అయిన శరద్‌పవార్‌తో భేటీ అనంతరం మాట్లాడుతూ తామేమీ సీట్ల పంపకాలపై చర్చలు జరపలేదని, కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్‌తో సీట్లపంపకాలకు సంబంధించి ఎలాంటి చర్చలు కూడా జరపలేదని స్పష్టంచేసారు. అయితే మూడు పార్టీల అధినేతల భేటీలో మొత్తం 288 అసెంబ్లీ సీట్లకు సంబంధించి 260 స్థానాల్లో ఏకాభిప్రాయం కుదిరిందని థాకరే చెప్పారు. అయితే థాకరే వర్గం శివసేన నాయకుడు ఎంపిసంజయ్‌రౌత్ మాట్లాడుతూ మిత్రపక్షాలు కేవం 200 సీట్లవరకే అంగీకరించాయని చెపుతూ కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్‌పై చురకలు వేసారు. మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని ఛలోక్తులు విసిరారు. సంజయ్‌రౌత్ వ్యాఖ్యలతో ఇపుడు కూటమిలో మళ్లీ అగ్గిరాజేసినట్లయింది. ఇప్పటికే శివసేన పార్టీ పత్రిక సామ్నాలో తనదైనశైలి సంపాదకీయాలు, వ్యాసాలతో రాజకీయ పక్షాలను చీల్చి చెండాడటం రౌత్‌కు అలవాటే. ఇపుడు సీట్ల సర్దుబాటుపరంగా జరిగిన కీలక సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు అధినేతలు చెపుతుంటూ సంజయ్‌రౌత్ వ్యాఖ్యలు విభిన్నంగా ఉండటంతో ఎంవిఎ కూటమి నేతలమధ్య మళ్లీ అగ్గిరాజేసినట్లయింది.

## మహారాష్ట్ర ఎన్నికల వేళ చిక్కుల్లో సిఎం కుమారుడు

**ముంబయి, అక్టోబరు 18:** అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గర పడుతోన్న తరుణంలో మహారాష్ట్రలో రాజకీయాలు వాడివేడిగా మారాయి. ఈ తరుణంలో సిఎం ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిషేదాజ్ఞలున్నా ఉజ్జయిని మహాకాళి ఆలయంలోని గర్భగుడిలోకి ఆయన్ను అనుమతించడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దాంతో అధికారులు విచారణకు ఆదేశించారు. శ్రీకాంత్ షిండే మహారాష్ట్ర థానె జిల్లాలోని కల్యాణ్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆయన గురువారం సాయంత్రం ఈ ఆలయానికి వెళ్లారు. భార్యతో కలిసి గర్భగుడిలోకి వెళ్లి పూజలు చేశారని ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. సుమారు ఏడాది కాలంగా ఆ ఆలయ గర్భగుడిలోకి ప్రవేశంపై నిషేధం ఉండటంతో ఇది కాస్త విమర్శలకు దారితీసింది. సామాన్యులు గంటలకొద్దీ క్యూలో నిలబడి వేచి చూస్తుంటే నిషేధం ఉన్నా విఐపిలను మాత్రం అనుమతిస్తున్నారు. ఈ వ్యవహారం నిబంధనలకు విరుద్ధం అని కాంగ్రెస్ స్పందించింది. ఉజ్జయిని జల్లా కలెక్టర్, ఆలయ కమిటీ చైర్మన్ నీరజ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ మేం ఎవరినీ గర్భగుడిలోకి అనుమతించలేదు. దీనిపై వెంటనే చర్యలకు ఆదేశించాను అని వెల్లడించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల వేళ ఈ విమర్శలేవీ పనిచేయవని, హర్యానాలో ఇలాగే తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు ఎలాంటి ఫలితాన్ని ఇచ్చారో అంతా చూశామని శ్రీకాంత్ షిండే వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల వాతావరణం నెలకొంది. 288 స్థానాలున్న అసెంబ్లీకి నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలి



అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఈ రాష్ట్రంపై ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపి ఏవో ప్రజలు తేల్చనున్నారు. మొత్తంగా ఆరు పార్టీలు, బిజెపి, శివసేన, ఎన్సీపి, శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్‌లకు ఈ ఎన్నికలు అగ్ని పరీక్షే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ముడా కార్యాలయంలో ఇడి సోదాలు

### సిఎం బావమరిది ఇల్లు కూడా సోదా




**మైసూరు, అక్టోబరు 18:** మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ముడా స్కాంలో అభియోగాలు ఎదుర్కొంటున్న కర్ణాటకసీఎం సిద్ధరామయ్యతోపాటు ఆ కేసులో సంబంధం ఉన్న మరి కొందరిపై ఈడీ నజర్ పెరిగింది. తాజాగా ముడా కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతిలు మరికొందరు కుటుంబసభ్యులు ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈడీ అధికారులు ముడా కమిషనర్ రఘునందన్‌ను కలిసి ప్రశ్నించినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక భూసేకరణ కార్యాలయంలో కూడా సోదాలు, తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ కొన్ని డాక్యుమెంట్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈకేసులో ఈడీ అధికారులు సిబ్బందికి కేంద్ర పారామిలిటరీ దళాలు రక్షణగా వచ్చాయి. మైసూరులోని మరికొన్ని ప్రాంతాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో దాడులుచేసినట్లు సమాచారం. సిద్ధరామయ్య సతీమణి బిఎన్ పార్వతి ముడా పరిధిలోని 14 ప్లాట్లను చేజిక్కించుకున్నారని, అందుకు బదులుగా 3.16 ఎకరాల భూమిని ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. కేవలం మౌలికవసరుల ప్రాజెక్టులకోసం ఈ బదలాయింపులు చేసినట్లు సమాచారం. అయితే అవినీతి నిరోధక శాఖ అంచనాలప్రకారం ఈ మార్పిడి ఖరీదు మొత్తం 45 కోట్లుగా ఉన్నట్లు అంచనా. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ ఈకేసుకు సంబంధించి సిద్ధరామయ్యనుప్రాసిక్యూట్‌చేసేందుకు అనుమతులు ఇచ్చారు. అయితే అందుకు బదులుగా సిద్ధరామయ్య తన ప్రాసిక్యూషన్‌ను హైకోర్టులో సవాల్‌చేసారు. అయితే ఈ సవాల్‌కు ఆయన ఊరటరాలేదు. దిగువ కోర్టులో ఆయ నపై అభియోగాలను ఈడీ నమోదు చేసింది. సిద్ధరామయ్య సతీమణి 14 ప్లాట్లను వెనక్కి ఇచ్చేసినా ముడా అధికారులు మాత్రం ఇపుడు సర్దుబాట్లు చేయలేమని లేదా ఈ లావాదేవీని రద్దుచేయడం వీలుకాదని, ఆమెపై విచారణ జరుగుతున్నందున ఇక వీలుపడదని తేల్చిచెప్పారు. ఆమెతోపాటు భర్త సీఎం సిద్ధరామయ్య, ఆమె సోదరుడిపైనా ఈడీ అధికారులు కేసులు నమోదు చేసారు. బిజెపినుంచి సిద్దూ రాజీమానా చేయాల్సిం దేనన్న డిమాండ్లు పెరుగుతున్నప్పటికీ సీఎం వెనకడుగు వేయలేదు. తాను పోరాడటానికే సిద్ధమని, వెనకడుగు వేసేప్రశ్నేలేదని తేల్చి చెప్పారు. ఇపుడు తాజాగా సిద్ధరామయ్య బావమరిది ఇళ్లు, కార్యాలయాలను కూడా తనిఖీలు చేయడంతో ఈ కేసుకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

## ప్రాణాలతో ఉండాలంటే రూ. 5 కోట్లు ఇవ్వు

### బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు బెదరింపులు



**ముంబయి, అక్టోబరు 18:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. ముంబయి ట్రాఫిక్ పోలీసుల వాట్సాప్ నంబర్‌కు ఈ మెసేజ్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఈ మెసేజ్ వచ్చింది. ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్ధికీ కంటే ఆయన దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని దుండగులు అందులో బెదిరించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరుపుతున్నామని ముంబయి పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బాంద్రాలోని ఆయన నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా సల్మాన్‌ఖాన్‌కు ఇలా బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు బెదిరింపులు వచ్చాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలంరేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది. ఇదిలా ఉండగా సల్మాన్‌ఖాన్ స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్దిఖీ గత వారం దారుణహత్యకు గురైన సంగతి తెలిసిందే. ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా ముగ్గురు దుండగులు సిద్దిఖీపై మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ హత్య తామే చేసినట్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది.

## వీడ్కోలు సభలో అవినీతి విమర్శలు

### మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన జిల్లా అదనపు మేజిస్ట్రేట్



**తిరువనంతపురం, అక్టోబరు 18:** అదనపు జిల్లా కలెక్టర్‌ను ఆత్మహత్యకు పురిగొలిపే విధంగా వ్యాఖ్యలుచేసినందుకుగాను సీపిఎం నాయకురాలిపై కేరళలోకేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఆమెను పార్టీనుంచి కూడా తొలగించారు. వామపక్ష పార్టీ అధికారంలో ఉన్న కేరళలో కన్నూర్ అదనపు జిల్లామేజిస్ట్రేట్ నవీన్ బాబు మరికొన్ని నెలల్లో పదవీవిరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సొంతజిల్లా పతనంతిట్టకు ఆయన బదలీ అయ్యారు. అక్టోబరు 14వ తేదీ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటయింది. ఎలాంటి ఆహ్వానం లేకపోయినా కన్నూర్ జిల్లా పంచాయతీ అధ్యక్షురాలయిన పిపి దివ్య, ఎడిఎం నవీన్‌బాబు వీడ్కోలు కార్యక్రమానికి హాజరైంది. ఈ సందర్భంగా ఆయపై అవినీతి ఆరోపణలుచేసింది. చెంగలైలో పెట్రోలు బంక్‌కు అనుమతి ఇవ్వకుండా చాలా నెలలు ఆయన జాప్యం చేసినట్లు విమర్శించింది. ఈ ఆరోపణలపై నవీన్‌బాబు మనస్తాపం చెంది ఆయన క్వార్టర్‌లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. నవీన్‌బాబును ఆత్మహత్యకు పురిగొలిపారని దివ్యపై ఆరోపణలు వచ్చాయి. ఆమెపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని కేరళలోని ప్రతిపక్షాలు కాంగ్రెస్, బిజెపిలు డిమాండ్‌చేసాయి. ఈ నెల 17న దివ్యపై పోలీసులు కేసు నమోదుచేసారు. ఈ క్రమంలోనే సిపిఎం చర్యలు చేపట్టింది. పార్టీ పదవి నుంచి దివ్యను తొలగించినట్లు గురువారం ప్రకటించింది.

కన్నూర్ ఝిల్లా పంచాయతీ అధ్యక్షురాలి బాధ్యతలను న్యాయవాది కెకె రత్నకుమారికి అప్పగించింది. ఎడిఎం నవీన్ మరణంపట్ల దివ్యకూడా సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబసభ్యులకు సాను భూతిని తెలిపింది కేవలం మంచి ఉద్దేశ్యంతోనే అవినీతిపై వ్యాఖ్యలు చేసినట్లు తెలిపింది. పోలీస్ దర్యాప్తునకు సహకరిస్తానని, న్యాయపరమైన మార్గాల ద్వారా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానని తెలిపింది, పోలీస్ దర్యాప్తు నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాల్సిన అవసరం వచ్చిందని అందుకే ఆ పదవికి రాజీనామా చేసినట్లు దివ్య వెల్లడించింది.

## ప్రముఖ బెంగాలీ నటుడు దేవరాజ్‌రాయ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రముఖ వృద్ధతరం నటుల్లో ఒకరయిన బెంగాలి నటుడు వార్తా చదువరి దేబ్‌రాజ్‌రాయ్ కన్నుమూసారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే అన్ని అవయవాలు చికిత్సకు అనుకూలించకపోవడంతో బహుళ అవయవాల వైఫల్యంతో చనిపోయినట్లు



ఆసుపత్రి ప్రకటించింది. ఆయన వయసు 69 యేళ్లు. రెండు నెలల క్రితమే దేవ్ రాజ్‌కు సెరిబ్రల్ అటాక్ వచ్చింది. అలాగే మూత్రపిండాల సంబంధిత సమస్యలతో కూడా బాధ పడుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆయన భార్య అనూరాధారాయ్ కూడా ప్రముఖ బెంగాలీ నటి ఆమె కూడా వార్తా చదువరి (న్యూస్‌రీడర్)గానే కొనసాగారు. 1970ప్రాంతంలో ప్రముఖ చలనచిత్ర దర్శకనిర్మాత సత్యజిత్ రాయ్ తీసిన ప్రతిద్వంది నుంచి ఆయన ప్రముఖనటుడిగా మారిపోయారు. అలాగే ఆ మరు సటి ఏడాదే మృణాల్‌సేన్ తీసిన కలకత్తా 71లో కూడా నటించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెంగాల్ చిత్రపరిశ్రమ ఒకఅపురూప నటుడిని కోల్పోయిందని సంతాపం ప్రకటించారు.

## ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మెరుగైన భారత్ వృద్ధి రేటు

### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా



**న్యూయార్క్, అక్టోబరు 18:** ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్ పాత్ర గురించి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కీలకమైన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారతదేశ వృద్ధి రేటు పెరగటంలో దేశీయ మార్కెట్లు కీలకమైన పాత్ర పోషించాయని, ఆరోగ్యకరమైన వాతావరణానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ వార్షిక సమావేశానికి సంబంధించిన కార్యక్రమంలో అజయ్ బంగా ఈ విధంగా వ్యాఖ్యానించారు. దేశ ప్రజల జీవన నాణ్యత, స్వచ్ఛమైన గాలి, నీటి లభ్యత గురించి భారత్ చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఆ అంశాల గురించి భారత్ మరెన్నో ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్థికవృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉందని, దేశాల సుస్థిర అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు తోడ్పాటునందిస్తుందన్నారు.

## బెంగళూరు పోస్టాఫీస్‌లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం



**బెంగళూరు, అక్టోబరు 18:** బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బెంగుళూరులోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్ కస్టమ్స్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో దాదాపు 606 డ్రగ్స్ పార్సిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిని అమెరికా, బెల్జియం, యుకె, థాయ్‌లాండ్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి అక్రమంగా రవాణా చేస్తు న్నట్లుగా గుర్తించామన్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌లో హైడ్రో గంజాయి, ఎల్ఎస్‌డి, ఎండిఎంఎ క్రిస్టల్ తదితర మత్తు పదార్థాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. వీటిని బెంగళూరులో అధిక ధరలకు విక్రయించేందుకు నిందితులు ఇండియన్ పోస్టల్ సర్వీస్ ద్వారా దిగుమతి చేసుకున్నట్లు దర్యాప్తులో తేలిందని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెల్లడించారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.


## మూత్రంపోసి చపాతీలు చేస్తున్న వంటమనిషి

### యజమానుల ఫిర్యాదుతో అరెస్టు చేసిన పోలీసులు



**ఘజియాబాద్, అక్టోబరు 18:** ఇంట్లో వంట మనిషిగా చేరిన మహిళ తన ఇంటి యజమానులు తనను వేధిస్తున్నారన్న కక్షతో ప్రతినిత్యం తయారుచేసే చపాతిల పిండిలో తన మూత్రాన్ని కలిపి ముద్దచేసి ఆపై చపాతీలను చేసి ఇస్తున్నట్లు తేలింది. షాకింగ్ వివరాలు తెలుసుకున్న ఆ ఇంటిసభ్యులు మొత్తం ఇపుడు ఆసుపత్రి పాలయ్యారు. 32 ఏళ్ల రీనా స్థానిక రెసిడెన్షియల్ సొసైటీలోని ఒక వ్యాపారవేత్త ఇంట్లో ఎనిమిదేళ్లుగా వంటమనిషిగా చేస్తోంది. అయితే ఇన్నేళ్ళుగా ఆమెచేస్తున్న ఈ అసహ్యకరమైన పనిని ఆ కుటుంబం గుర్తించలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన నితిన్ గుప్తా బార్య రూపమ్ గుప్తాకు అనుమానం వచ్చింది. కుటుంబసభ్యులు అందరూ ఒకేలా కాలేయ సమస్యలతో బాధపడుతుండటంతో వారి అనుమానాలు మరింత బలపడ్డాయి. వారి అనుమానం పనిమనిషిపై పడింది. దీంతో ఇంట్లో ఏంజరుగుతుందో తెలుసుకునేందుకు కిచెన్‌లో రహస్యంగా కెమేరాలనేర్పాటుచేసారు. ఆ తర్వాత ఫుటేజి పరిశీలించగా వారి కళ్లు బైర్లు కమ్మాయి. అందరూ ఆశ్చర్యపోయారు. రోటీలు తయారుచేసేందుకు పిండిలో మూత్రం కలపడం చూపి షాకయ్యారు. దీనితో ఈ విడియోను తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు. తొలుత ఈ ఆరోపణలను నిందితురాలు రీనా ఖండించింది. విడియో చూపించాక నేరాన్ని అంగీకరించింది. అరెస్టుచేసిన తర్వాత ఆమెను ప్రశ్నించగా షాకింగ్ విషయాలను వెల్లడించింది. చిన్నచిన్న విషయాలకు కూడా తనను తిడుతున్నారని, ప్రతీకారం తీర్చుకోడానికే తానీపని చేసినట్లు ఆమె పోలీసులకు వెల్లడించడంతో ఇంటి యజమానులు మొత్తం ఇపుడు ఆసుపత్రిపాలయ్యారు. పదేపదే కాలేయ సమస్యలతో సతమతం అవుతున్నా తగ్గడంలేదు. దీనితో వైద్యులు కూడా ఇంట్లో సిసికెమేరాలు పెట్టాలని సూచించారు. చపాతీల పిండిని తీసుకుని ఆ తర్వాత వంటపాత్రల్లో మూత్రంపోసి ఆ కలుషిత ద్రావకంతోనే చపాతీలు తయారు చేస్తున్నట్లు తేలింది.

## జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు



**రాంచి, అక్టోబరు 18:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్డీయే పక్షాలు సీట్లు సర్దుబాటుపై ఏకాభిప్రాయం కుదిరింది. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో అస్సాం సీఎం, జార్ఖండ్ ఇన్‌ఛార్జి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ ఎజెఎస్‌యు పదిస్థానాల్లోను, జెడియు రెండుస్థానాలు, ఎల్జేపీ ఒకస్థానంలో పోటీచేస్తాయని మిగిలిన 68 స్థానాల్లో బిజెపి పోటీచేస్తుందని వెల్లడించారు. చివరినిమిషంలో కొన్ని మార్పులు కూడా చేయవచ్చని, ఒకటిరెండు స్థానాలు మినహా ఎలాంటి మార్పులు లేకపోవచ్చని తెలిపారు. నామినేషన్ల దాఖలు చివరితేదీనాటికి ఏదైనా మార్పులుంటే మళ్లీ ప్రకటిస్తామన్నారు. అంతకుముందు కేంద్ర మంత్రి జార్ఖండ్ ఇన్‌ఛార్జి శివరాజ్‌సింగ్‌చౌహాన్ మాట్లాడుతూ బిజెపి, అజ్‌సు, జెడియు, రామ్‌విలాస్ ఎల్జేపీలు ఎన్డీయే బ్యానర్‌కిందనే పోటీచేస్తాయని, ప్రచారం కూడా సమిష్టిగానే నిర్వహిస్తాయన్నారు. జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు మాజీ సీఎం బాబూలాల్ మరాండి, ఎజెఎస్‌యు చీఫ్ సుదేశ్‌మ హతోలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండుదశల్లో జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 13, 20 తేదీల్లో ఈఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు మాత్రం నవంబరు 23వ తేదీ నిర్వహిస్తారు. శుక్రవారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈనెల 25వ తేదీవరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకూ నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. జనరల్ అభ్యర్థులకు పదివేలు, ఎస్సీఎస్టీ అభ్యర్థులకు ఐదువేల రూపాయలు వంతున ధరావత్తు నిర్ణయించారు. ప్రతి అభ్యర్థి గరిష్టంగా 40 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చుచేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 2.60 కోట్లమంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 11.84 లక్షలమంది కొత్త ఓటర్లు కూడా నమోదయ్యారు. వికలాంగులు 1.13 లక్షల మంది కాగా థర్డ్ జండర్ వ్యక్తులు సీనియర్లు 85 ఏళ్లకుపైబడినవారుకూడా ఉన్నారు. 2.23 కోట్లనుంచి ఈసారి ఓటర్లు గణనీయంగా పెరిగి 2.60 కోట్లకు చేరారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఉపాధిలో రైతు, ప్రజా ప్రయోజకర పనులు చేస్తాం.

## గ్రామసభ లో ఒమేగా రాజు వెల్లడి.

ఉండి .అక్టోబర్ 18. ప్రభాత వార్త.: మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో రైతు,ప్రజలకు, ప్రజా ప్రయోజకర పనులు చేయటం జరుగుతుందని ఉపాధి హామీ పథకం మండల టెక్నికల్ అసిస్టెంట్ లంకపల్లి ఒమేగా రాజు అన్నారు. మండల పరిధిలోని య%శీ%డగండి, ఉణు దురు, గ్రామ సచివాలయ కార్యాలయ వద్ద గ్రామసభలు ఆయా గ్రామాల సర్పంచు లు చిన్న కృష్ణమూర్తి, నాగమణి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సభలను ఉద్దేశించి ఒమేగా రాజు మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా ఉపాధి హామీ పథకంలో కొత్త పనులను గుర్తించడం వేతనదారులకు పని కల్పించడం జరుగుతుందన్నారు . పనులు ద్వారా కాంపొండెంట్ సుస్థిరస్తులను స్థాపించడం జరుగుతుందన్నారు. రైతులకు ప్రజలకు ఉపయోగపడే పంట, మురుగు కాలవాల్లోని పేరుకుపోయిన చెత్తా,చెదారం, గుర్రపు డెక్క, తూడు ,పిచ్చి మొక్కలను, తొలగించడం వంటి పనులు చేయడం జరుగుతుందన్నారు . హార్టికల్చర్ కు సంబంధించి పండ్ల తోటలు పెంచుకోవడానికి ఉపాధి పథకం ద్వారా రైతులకు పని కల్పించడం, పశువుల షెడ్లు మేకల షెడ్లు గొర్రెల షెడ్లు నిర్మించుకోవడానికి ఉ



పాధి పనులు ఉన్నాయన్నారు. ఉపాధి పనుల ద్వారా వేతన దారులకు ఉపాధి కల్పించడం ద్వారా వేతనదారులు వలసలు వెళ్ళనవసరం ఉండదన్నారు. సొంత గ్రామాల్లోని పనులు కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ అధికారులు ఉపాధి కూలీలు, మే ట్లు, గ్రామ పెద్దలు సన్న, చిన్న కారు రైతులు, పాల్గొన్నారు.

# ఉధృతంగా సముద్రం

## అండగా నిలుస్తామన్న నాయకర్





ప్రభాతవార్త.... నరసాపురం : నరసాపురం నియోజకవర్గం లో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం మరియు తూఫాను ప్రభావం వల్ల నరసాపురం మరియు మొగల్తూరు మండలంలో సముద్ర తీరం ముందుకు రావడంతో అక్కడ ఉన్న పెదమైన లంక , చిన్న లంక, బియ్యపుతిప్ప పేరుపాలెం లో ఉన్న గ్రామస్థులు భయాందోళనలకు గురయ్యారు. విషయం తెలుసుకున్న నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ నివసిస్తున్న ప్రజలను పరామర్శించి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అధికారులతో చర్చించి, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని కోరారు. తీర ప్రాంత ప్రజలకు ఒక ఎమ్మెల్యే గా కాకుండా మీ. కుటుంబ సభ్యుడి లా ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు ఆకన చంద్రశేఖర్ వలవల నాని వాతాడి ఉమా తిరుమని సీతామాలక్ష్మి అందే వెంకటలక్ష్మి దొరబాబు మైల శివ ఒడుగు ఏసుబాబు వడ్డి ఆదినారాయణ మరియు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పథకాల ప్రయోజనం పేద ప్రజలకు అందాలి


## జిల్లా కలెక్టర్ సెల్వి

ఏలూరు, అక్టోబర్, 18 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమేవేశపు హాలులో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలును అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పేద ప్రజలు, రైతుల సంక్షేమానికి, గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ప్రధానమంత్రి ఆవాసయోజన, ఫసల్ భీమా యోజన, పిఎం ఎంప్లాయిమెంట్ గ్యారంటీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సంసద్ ఆదర్శ్ యోజన, జల్ జీవన్ మిషన్, మాతృత్వ వందన యోజన, బీటీ బచావో , భేటీ పడావో, పరంపరాగత కృషి వికాస యోజన, , గ్రామ సడక్ యోజన, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, పిఎం పోషణ అభియాన్ , తదితర కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్ర భవనాలు, టాయిలెట్ల నిర్మాణం, సమగ్ర శిక్ష కార్యక్రమంలో అదనపు తరగతి గదుల నిర్మాణం, గ్రామ సడక్ యోజన పథకం కింద గ్రామాలలో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మరిన్ని కార్యక్రమాలు వేతనాలు పద్దు కింద చేపట్టి పూర్తి చేస్తే, జిల్లాకు మరిన్ని పనులు



మంజూరయ్యే అవకాశం ఉందని, అధికారులు ఈ దిశగా కృషిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిపిఓ అనురాధ, డిఆర్డిఏ పీడీ విజయరాజు, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖల జేడీ హబీబ్ భాష, నెహ్రూబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ఠ, డీఈఓ అబ్రహం, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. సత్యనారాయణ రాజు, ఎంఐపి పీడీ రవికుమార్, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, డ్వామా పీడీ కె.వి. సుబ్బారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## పర్యాటకాభివృద్ధికి కార్యాచరణ సిద్ధంచేయాలి :కలెక్టర్ నాగరాణి



భీమవరం అక్టోబర్ 18,2024.: జిల్లాలో పర్యాటకం అభివృద్ధికి అనువైన ప్రదేశాలను గుర్తించి కార్యచరణను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంభందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి టూరిజం అధికారులతో జిల్లా టూరిజం అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు బోటింగ్, వాటర్ ఫాల్స్, జిప్ రైడర్, రోబోటిక్ పౌంటైన్స్, తదితరాలు ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. పర్యాటకం అభివృద్ధికి తీరప్రాంతంలో చెప్పాల్సిన ప్రాజెక్టులను గుర్తించాలన్నారు. అలాగే వచ్చే నెల కార్తీక మాసం సందర్భంగా. సముద్ర స్నానాలకు వచ్చే మహిళకు దుస్తులు మారుచుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాటు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, టూరిజం రీజనల్ డైరెక్టర్ వి. స్వామి నాయుడు, సెట్వెల్ సీఈఓ కె.ఎస్. ప్రభాకర్ రావు, జిల్లా టూరిజం అధికారి పట్టాభి పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత సమాజం ఏర్పాటు చేద్దాం.

## సూపర్వైజర్ పి. మేరీ పిలుపు.

ఉండి. అక్టోబర్ 18. ప్రభాత వార్త.: బాల్య వివాహరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని, బాల్య వివాహాలను నిర్మూలించాలని అంగన్వాడీ సూపర్వైజర్ పి. మేరీ పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ ఆకివీడు ప్రాజెక్టు కోలమూరు సెక్టర్ పరిధిలోని పాములు పర్రు ఆరేడు పెదపుల్లేరు గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల నందు బాల్య వివాహాల రహిత సమాజాన్ని ఏర్పాటు చేస్తాం, బాల్యవాలను నిర్మూలిస్తాం అని అంగన్వాడీలు ,ఆశా వర్కర్లు, కిషోర్ బాలికలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, ప్రతిజ్ఞ చేశారు . ఈ సందర్భంగా మేరీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బాల్యవివాహాలు చేసిన, బాల్యవాహం చేసేందుకు ప్రయత్నించిన అడ్డుకుంటామని పేర్కొన్నారు. బాల్యవివాహాలు చట్ట రిత్య నేరమని హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల అనేక అనర్ధాలు చోటు చేసుకుంటాయని వివరించారు. బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు ఎవరైనా నిర్వహిస్తే సమాచారాన్ని అంగన్వాడీ కేంద్రాలకు తెలియజేయాలని



కోరారు. బాల్య వివాహ రహిత జిల్లాగా పశ్చిమగోదావరి జిల్లా ఉంటుందని అందుకు తమ సాయి శక్తులకు కృషి చేస్తామని తెలిపారు. వివాహాలు నిర్వహించిన ప్రోత్సహించిన అటువంటి వారిపై సట్టారీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, ఆశా వర్కర్లు, కిషోర్ బాలికలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత'ల చిరునామా: 1. శ్రీమతి మేకా హైమావతి, భర్త : నంబూరు శ్రీనివాస నరేంద్ర కుమార్, ఫ్లాట్ నెం.403, వివిఎస్ఎల్ టవర్స్, 13వ లైన్, శాంతి నగర్, ఏలూరు జిల్లా, 2. శ్రీ నంబూరు శ్రీనివాస నరేంద్ర కుమార్, తండ్రి : బోస్ బాబు, ఫ్లాట్ నెం.403, వివిఎస్ఎల్ టవర్స్, 13వ లైన్, శాంతి నగర్, ఏలూరు జిల్లా.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి **తేది.03-05-2023న** (సంక్షిప్త డిమాండ్ నోటీసు తేది.20-05-2023న (సాక్షి : ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో ప్రచురించబడినది)జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.03-05-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.55,06,503/-** (అక్షరాల యాభై ఐదు లక్షల ఆరు వేల ఐదు వందల మూడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.24.07.2023న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.30-07-2023న (సాక్షి : ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు హన్స్ ఇండియా: విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.03-05-2023న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, 22వ డివిజన్, ప్లాట్ నెం.20, డోర్ నెం.27-24-6 వద్ద, టి.ఎస్.నెం.141 లోని 600 చ॥గు॥ల మొత్తం విస్తీర్ణంలోని 55 చ॥గు॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో నారాయణ కౌశల్ గ్రాండ్, 6వ అంతస్తు నందు 1450 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా)తో గల నివాస ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.501 యావత్తు ఆస్తి శ్రీమతి మేకా హైమావతి, భర్త : నంబూరు శ్రీనివాస నరేంద్ర కుమార్ గారికి చెందినది (రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.11231/2019, తేది.08.11.2019 ప్రకారం). **స్థలం హద్దులు : తూర్పు** : చింతా సాంబశివరావు మరియు ఇతరుల స్థలం, **పడమర** : మున్సిపల్ రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.21లోని స్థలం, **ఉత్తరం** : పరసా నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన ప్లాట్ నెం.19 లోని స్థలం. **ఫ్లాట్ హద్దులు : తూర్పు**: వరండా, **పడమర** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

తేది: 18-10-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# పంట పొలాల్లోకి వెళ్లే రోడ్డుకు

## - రైతులు స్వచ్ఛందంగా మరమ్మతులు

చాట్రాయి, అక్టోబర్ 18, ప్రభాతవార్త : పంట పొలాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండటంతో రైతులే స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకుని మరమ్మత్తులు గావించారు. చాట్రాయి మండలం ఆరుగొలనుపేట గ్రామంలో నల్ల రాళ్ల రోడ్డు అద్వానంగా ఉండటంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం పండిన ధాన్యం ఇంటికి తీసుకువచ్చేందుకు వీలు లేని పరిస్థితి ఏర్పడటంతో ప్రభుత్వం స్పందించకపోయినా రైతులే స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. రైతులు పండించిన ధాన్యం ఇంటికి రావాలంటే ట్రాక్టరు పై రావాల్సి ఉంది. వాహనాలరాకపోకలకు అసౌకర్యంగా ఉండడంతో ఈ రోడ్డు పరిధిలో ఉన్న ఆయకట్టు రైతులు రోడ్డుకు మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్డు పరిస్థితి పై గతంలో పాలకులకు అధికారులకు ఎన్నోసార్లు విజ్ఞాపన పత్రాలు



ఇచ్చినప్పటికీ స్పందించలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది ఎకరాలకు రాకపోకలకు ఉపయోగపడే ఈ రోడ్డుకు మరమ్మతులు అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి రైతులకు మేలు చేయాలని పలువురు కోరుతున్నారు.

# రీ-సర్వే పై అవగాహన సదస్సు



జీలుగుమిల్లి, అక్టోబర్-18, ప్రభాతవార్త: గత ప్రభుత్వంలో జరిగిన రీ - సర్వే పై ఎలాంటి లోపాలు ఉన్న తగిన న్యాయం చేస్తామని మండల తహసిల్దార్ బి సందీప్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బొత్తప్పగూడెం గ్రామంలో రీ సర్వే లో వచ్చిన భూ సమస్యలు, పరిష్కార కార్యక్రమంపై ఆయన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు విని పరిష్కారాలు చూపారు. రీ సర్వే పై ఎలాంటి అనుమానాలు ఉన్న తాసిల్దార్ కార్యాలయం సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భోగేశ్వరరావు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ సముద్రపు రాధాకృష్ణ, వీఆర్వో అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు రూపుమాపేందుకు సమిష్టి కృషి అవసరం :సుజాతారాణి

భీమవరం అక్టోబర్ 18 ప్రభాతవార్త :బాల్య వివాహాలు రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా స్త్రీ, సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతరాణి అన్నారు. శుక్రవారం భీమవరం ఐఎంఏ హాల్ నందు జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డి అండ్ హెచ్ ఓ డా డి.మహేశ్వర రావు సంయుక్తంగా సమావేశమై బాల్య వివాహాలు, హైరిక్స్ ప్రెగ్నెన్సీ, ఎనీమియా, మాతా శిశు మరణాలు తదితర అంశాలపై మెడికల్ అధికారులు, సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి. సుజాత రాణి మాట్లాడుతూ విద్యార్థినులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీనెం. 1098 ను మరింత విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్క పౌరుడు చైతన్యవంతులు కావాలని దానికనుగుణంగా ప్రతి పబ్లిక్ ప్రదేశాల్లో కూడా 1098 నెంబర్ ను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మిషన్ వాత్సల్య ద్వారా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఆదరణ, సంరక్షణ అవసరమైన బాలలందరికీ రక్షణ కల్పిస్తున్నదని అటువంటి బాలలందరూ కూడా మంచి ఉజ్వలమైన భవిష్యత్తును అందిపుచ్చుకోవాలన్నారు. గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు చేసి వెల్లడించకూడదన్నారు. సమాజంలో స్త్రీ, పురుషులు సమాన




హక్కులను కలిగి ఉన్నారని, స్త్రీలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, స్త్రీ పురుష బేధం అనేది ఉండకూడదని తెలిపారు. డిఎంహెచ్ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు మాట్లాడుతూ హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను, రక్తహీనత కలిగిన గర్భవతులను గుర్తించి సరైన పోషకాహారం అందేలా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. ఇమ్మనైజేషన్ ప్రోగ్రాం నూరు శాతం జరిగేలా కృషి చేయాలన్నారు. గర్భం దాల్చిన మహిళల ఆబా రిజిస్ట్రేషన్ చెసి ఐడీ నెంబర్లను క్రియేట్ చేసి వారి డేటాను పొందుపరచాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భవతులకు అందించే పౌష్టిక ఆహారాన్ని వారు మాత్రమే తీసుకునేలా ఆశా, ఏఎన్ఎం లు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనికేషన్ అధికారిని డా. సుధా లక్ష్మి, బాలల సంరక్షణ అధికారి రాజేష్, జిల్లాలోని మెడికల్ అధికారులు, సిడిపిఓలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సత్య వరానికి "లేఖ" వన్నె తెచ్చింది,

## నీట్-2024 మెరిసి, ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించి..!

పెనుమంట్ర, అక్టోబర్ 18, ప్రభాతవార్త: కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అన్నట్టు చిన్నతనం నుండే చదువులో రాణిస్తూ, ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ నేడు నీట్-2024 లో మంచి ర్యాంకు సాధించి చెల్ల బోయిన లేఖ ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించి అందరి చేత శభాష్ అనిపించుకుంది. పెనుమంట్ర మండలం సత్యవరం గ్రామానికి చెందిన విద్యార్థిని లేఖ ఒకటి నుంచి ఏడో తరగతి వరకు స్థానిక వివేకానంద పాఠశాలలో, 8 నుండి 10వ తరగతి వరకు పాలకొల్లు భారతీయ విద్యా భవన్స్ లో, 11, 12 తరగతులు శశి విద్యాసంస్థలు వెలివెన్నులో విద్యను అభ్యసించింది. ఉచిత ఎంబిబిఎస్ సీటును సాధించి సత్యవరం గ్రామానికి వన్నెతెచ్చిన లేఖకు గ్రామం తరపున మిరియాల వెంకట శ్రీనివాస్



అభినందనలు తెలియజేశారు. అంతే కాకుండా ఎంబీబీఎస్ కు వెళుతున్న లేఖను గ్రామంలో పలువురు అభినందించి ఆశీర్వదించారు.

# రీ-సర్వేపై గ్రామసభ



పోడూరు, అక్టోబర్-18, ప్రభాతవార్త: పోడూరు మండలం మిని మించిలిపాడు గ్రామంలో సర్పంచ్ రామన వీర్రాజు అధ్యక్షతన శుక్రవారం రీ- సర్వే పై రైతులందరితో గ్రామసభ ఏర్పాటు చేసినట్లు స్థానిక తాసిల్దార్ మౌలానా అబ్దుల్ పాజిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సర్వే జరిగినప్పుడు సర్వే నెంబర్లు, పరిమితము, తప్పుగా పేర్లు నమోదు ఎలాంటి ఎలాంటి లోపాలు ఉన్న న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. సర్వే సమస్యలపై 18 దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సర్వే అధికారులు సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షునిగా ఏసుబాబు

చాట్రాయి, అక్టోబర్ 18, ప్రభాతవార్త : చాట్రాయి మండల డి పి ఆర్ టి యూనియన్ అధ్యక్షులుగా ఏసుబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డి పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు డి శ్రీను చెప్పారు. మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతరం చాట్రాయి మండల శాఖ అధ్యక్షునిగా తుమ్మగూడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న యేసు బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుఆయన తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సి.గుడిపాడు నందు పనిచేస్తున్న తేరా రామారావును ప్రధాన కార్యదర్శిగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ఆయన వివరించారు. అనంతరం సభ్యులను ఉద్దేశించి డి శ్రీను మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విద్య వ్యవస్థను కాపాడటంతో పాటుగా ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా డీపీఆర్టియు పనిచేస్తుందని, 117 జీవో రద్దుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఉపాధ్యాయుల్ని పని ఒత్తిడికి గురి చేయకూడదని దానివల్ల విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లుతుందని



ఇకనుంచి అయినా యాప్ ల భారం తగ్గించి విద్యా బోధనకు ఉపాధ్యాయుల సమయాన్ని కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.వి.ఎస్ శోభన్ బాబు రాష్ట్ర కార్యదర్శి ఆర్. నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి తిరుపతయ్య రాఘవరావు, మండల శాఖ కార్యవర్గ సభ్యులుతదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలు నిరోధించాలి .



అత్తిలి – అక్టోబర్ 18 ( ప్రభాత వార్త ): బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని ఆరవల్లి ఉపసర్పంచ్ వి. అమ్మిరెడ్డి అన్నారు. గ్రామంలో బాల్య వివాహాలు నిరోధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామం లో కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. బాల్య వివాహాలవల్ల వచ్చే అనర్థాలను వివరించారు. పంచాయతీ సభ్యుడు సోమిరెడ్డి , కార్యదర్శి మునిరాజ్ అంగన్వాడీ కార్యకర్తలు ఉండ్రాజవరపు రాణి , వివిల్ ఎన్ కుమారి, వసంత , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నేడే డైల్ యువర్ డిఎమ్ కార్యక్రమం .

అత్తిలి – అక్టోబర్ 18 ( ప్రభాత వార్త ): శనివారం ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు డయల్ యువర్ డి. యమ్. కార్యక్రమం జరుగుతుందని తణుకు ఆర్టీసీ డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ స్లీపర్ సర్వీసులు, తణుకు – తిరుపతి, తణుకు – విజయవాడ, తణుకు – భద్రాచలం సర్వీస్ లపై తమ సూచనలు ఫిర్యాదులు తెలియపరచాలని కోరారు. తణుకు డిపో పరిసర ప్రాంత ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు,99592 25484 నెంబర్ కి ఫోన్ చేసి మరింత మెరుగైన సేవలు అందించే నిమిత్తం సలహాలు, సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధి కి సహకరించాలని మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ కోరారు.

## రీసర్వే సరిగ్గా జరగక నష్టపోయాం


### - పర్వతాపురం రైతుల ఆవేదన



చాట్రాయి, అక్టోబర్18, ప్రభాతవార్త : గత ప్రభుత్వ హయాంలో రీ సర్వే సక్రమంగా జరగకపోవడం వల్ల చాలా నష్టపోయామని మండలంలోని పర్వతాపురం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ ఇది సర్వే గ్రామ సభలలో భాగంగా శుక్రవారం పర్వతాపురం గ్రామంలో నిర్వహించారు. గతంలో రీ సర్వే చేసి మధ్యలోనే ఆగిపోవడం వల్ల ఆన్లైన్లో ఇబ్బందులు ఎదుర్కొన్నామని అందువల్ల రుణాలు పొందడానికి కూడా ఇబ్బందులు పడ్డామని ఇప్పటికైనా రీ సర్వే సక్రమంగా పూర్తి చేసి మేలు చేయాలని పలువురు రైతులు తహసీల్దార్ డి ప్రశాంతికి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో కొన్ని రీ సర్వే జరిగినప్పటికీ సర్వే రాళ్లు పాతకపోవటం వల్ల వివాదాలకు దారితీసాయని దీనిపై పూర్తిగా విచారణ జరిపించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రీ సర్వే వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు జరిగిన ఇబ్బందులను లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సత్వరమే పూర్తి చేస్తామని తాహసిల్దార్ హామీ ఇచ్చారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకూడదని ఉద్దేశంతోనే రీ సర్వే ప్రక్రియ ఏ విధంగా జరిగిందో తెలుసుకోవాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలో నిర్వహిస్తోందని రైతుల ఇబ్బందులు ఆధారాలతో తెలియజేస్తే పరిష్కరిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్వతాపురం సర్పంచ్ మిద్దె శివాజీ, రైతులు పాల్గొన్నారు.

# భానుశ్రీకి అభినందనలు

భీమవరం అక్టోబర్ 18 ప్రభాతవార్త ది భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీ " "కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ "కళాశాలలో బి. ఫార్మశీ మొదటి సంవత్సరం చదువుతున్న కడలి భాను శ్రీ తెలంగాణ లో త్యాగరాయ గానసభ ప్రధాన మండపం, హైదరాబాద్ లో ఈ నెల 13న జరిగిన అంతర్జాతీయ సంగీతం, నృత్య సమ్మేళనం లో పాల్గొని ప్రధమ విజేతగా నిలిచి బహుమానం గెలుచుకుంది. ఈ సందర్భంగా కె.జి.ఆర్.ఎల్.కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మెంటే రామ్మనోహర్ కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్ మరియు చెరుకువాడ రంగసాయి తదితరులు కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ డైరెక్టర్. డా. కవల. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్. డా. డి. రాఘవ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి . కె . నిర్మల, ఇంటర్ ప్రిన్సిపాల్ గంగాధరరావు మరియు ఫిషరీస్ హెచ్. ఓ. డి పి. లక్ష్మీ ఛాయా హృదయపూర్వక అభినందనలు తెలి పారు. కడలి భాను శ్రీ తోటి నృత్యకరినులను సన్మానించి గౌరవించారు. తన ప్రతిభని గుర్తించి గన్నాబత్తుల ట్రస్ట్ తరపున కుమారి కడలి భాను



శ్రీ కి 10000/– పదివేల రూపాయలు బహుకరించారు మరియు మిగిలిన తోటి నృత్యకరినులు ఆరుగురికి 1000/– వెయ్యి రూపాయలు బహుకరించారు . ఈ సందర్భంగా కడలి భాను శ్రీ మాట్లాడుతూ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మెంటే రామ్మనోహర్, గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్, గన్నాబత్తుల ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

## రీ సర్వే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్




కాళ్ళ అక్టోబర్ 18, (ప్రభాతవార్త) :రైతులు, భూ యజమానులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని జక్కరం సచివాలయం వద్ద నిర్వహించిన రీ సర్వే గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వేలకు సంబంధించిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ నెల 18 నుండి 30 వరకు జరగనున్న రెవిన్యూ రీ సర్వే గ్రామసభలలో దరఖాస్తుచేసుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతులు భూ యజమానులు నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

రీసర్వేకు సంబంధించిన అన్ని రకాల దరఖాస్తులను స్వీకరిస్తామని సంబంధించిన గ్రామాలలో జరిగే సభలలో కానీ మండల తాహసిల్దార్ కార్యాలయంలో కానీ సంబంధిత భూ యజమానులు అభ్యంతరాలను దరఖాస్తులు ద్వారా సమర్పించాలన్నారు. జిల్లాలో సర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా సమస్యలు ఉన్న భూ యజమానులు సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలన్నారు. తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ, సర్వే సిబ్బంది సమస్యలను అధ్యయనం చేస్తారన్నారు. రైతులు, భూ యజమానులు రెవెన్యూ కార్యాలయాలకు రావాల్సిన పని లేకుండా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిప్యూటీ సర్వేలు జి.మల్లికార్జున రావు, ఎస్.రాంబాబు, తహసిల్దార్ జి.సుందర్ సింగ్, మండల సర్వేయర్ ఎం.ప్రవీణ్ కుమార్, ఆర్.ఐ లక్ష్మీ కిరణ్, వీఆర్వో, గ్రామ సర్వేలు, రైతులు, భూ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలను పెంచవద్దు..

భీమవరం అక్టోబర్ 18 ప్రభాతవార్త ఇంధనం సర్దుబాటు, ట్రూ అఫ్ చార్జీల పేరుతో సుమారు 20 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేయవద్దని వేస్తే ప్రజాప్రతిఘటన తప్పదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిపిఎంహెచ్చరించింది.శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా. విద్యుత్ సంస్థలు బిల్లుల రూపంలో విద్యుత్ వినియోగదారులకు అదనంగా వేద్దామనుకుంటున్న 20వేల కోట్ల రూపాయలు భారాలు ను వేయొద్దని డిమాండ్ చేసారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబురావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచిందని విమర్శించిన చంద్రబాబు మేము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన చంద్రబాబు నేడు విద్యుత్ సంస్థల ప్రతిపాదన అంగీకరించడానికి సిద్ధపడటం తీవ్రంగా తప్పుపట్టారు ఇంధనం సర్దుబాటు పేరుతో 8114కోట్లు ట్రూ అఫ్ చార్జీలు పేరుతో 11826 కోట్లు ప్రజలపై భారాలు వేయాలనుకోవడం దారుణమన్నారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు ఫలితమే ఈ విద్యుత్ భారాలనీ ఈ సంస్కరణలు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని కోరారు ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇసుక కొరతతో ఉపాధి లేక చేసిన అప్పులు చెల్లించలేక ఆత్మ హత్యలకు పాల్పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రజలపై భారాలు మోపవద్దని కోరారు. మాటతప్పి విద్యుత్ ఛార్జీలు పెంచితే మరో విద్యుత్ పోరాటం తప్పదని హెచ్చరించారు గత విద్యుత్ పోరాటం అనుభవం చంద్రబాబు నాయుడుకు ఉందని అలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రెవిన్యూ రీసర్వే సభలో 23 దరఖాస్తులు .



అత్తిలి – అక్టోబర్ 18 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం, పాలి గ్రామములో రీసర్వే నకు సంబంధించిన వినతులు స్వీకరించేందుకు గ్రామసభ నిర్వహించారు. పాలి గ్రామానికి సంభందించి 23 ధరఖాస్తులు స్వీకరించారు .ఈ ధరఖాస్తులలో ఎక్కువ శాతం మ్యూటేషన్ ధరఖాస్తులు క్లెయిమ్ చేయని విస్తీర్ణం , చనిపోయిన వ్యక్తుల పేరున భూమి నమోదు అయివుండటం ,దస్తావేజులు లేని వారు మొదలైన సమస్యలకు ధరఖాస్తులు చేసుకున్నట్లు తహసీల్దార్ దశిక వంశీ తెలిపారు . ఈ సమస్యలను ఏ విధం గా పరిష్కరించుకోవాలో తహశీల్దార్ , సబ్ రిజిస్టర్ అర్జీదారులకు తెలిపారు. గ్రామసభ లో అత్తిలి సబ్ రిజిస్టర్ వివివి సత్యనారాయణ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. శ్యామ్యూల్ , రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ , మండల సర్వేయర్ , విస్తరణ అధికారి శ్రీనివాస్ , పంచాయితీ సెక్రెటరీ , గ్రామ సర్వేయర్ పాల్గొన్నారు. .

# వద్దిపర్రులో పాగింగ్



పోడూరు, అక్టోబర్ 18,ప్రభాతవార్త: పోడూరు మండలం వద్దిపర్రు గ్రామం లో గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం దోమల నిర్మూలన కోసం పాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ఈ కార్య్రమంలో ఎంపీటీసీ విపర్తి శారదా, టీడీపీ గ్రామ ప్రెసిడెంట్ శీలం శ్రీనివాస్, ఆరోగ్య శాఖ సిబ్బంది వి. మాలిని, బి. వెంకటరత్నం, ఆర్. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేషన్ క్యాంపులు

. అత్తిలి – అక్టోబర్ 18 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం లో ఈ నెల 22 నుండి ఆధార్ అప్డేషన్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ పి . శ్యామ్యూల్ తెలిపారు. 22 , 23 తేదీలలో అత్తిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ,బల్లిపాడు ఉన్నత పాఠశాల వద్ద ,కంచుమర్రు ఉన్నత పాఠశాల వద్ద, 24 , 25 తేదీలలో మంచిలి ఉన్నత పాఠశాల వద్ద, వరిగేడు ఉన్నత పాఠశాల వద్ద,కొమ్మర ఉన్నత పాఠశాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు .ఈ క్యాంపు లో ఆధార్ నమోదుతో పాటు అప్డేషన్ పై విస్తృత ప్రచారం చేయాలనీ కోరారు.

## విద్యుత్ చార్జీల పెంపుదలను ఉపసంహరించాలి.

అత్తిలి – అక్టోబర్ 18 ( ప్రభాత వార్త ):విద్యుత్ ఛార్జీలను పెంపును నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇరగవరం మండల కేంద్రంలోని మండల సబ్ స్టేషన్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి .అధికారులకు వినతి పత్రం అందజేసినారు .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామన మునిస్వామి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వము ప్రజలపై ఎటువంటి భారాలు వేయమని వాగ్దానం చేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై విద్యుత్ భారాలను మోపుటానికి ప్రయత్నం చేయడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే విద్యుత్తు పేరుతో ప్రజలపై ట్రూ అఫ్ చార్జెస్ వేస్తూ అనేక రూపాల్లో సర్చార్జీలు విధిస్తున్నారని ప్రజలకు విద్యుత్తు చెల్లించడంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు .ఇప్పటికే రాష్ట్రంలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుకున్నవని ప్రజలు ఆదాయం లేక కొనుగోలు శక్తి లేక పస్తులతో కాలం గడుపుతున్నారని అన్నారు .ఇటువంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మరల



ప్రజలపై విద్యుత్తు చార్జీలను సుమారు9 వేల కోట్లకు పెంచాలని ప్రతిపాదన చేయడం సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు .వెంటనే పెంపుదలను నిలుపుదల చేయాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని మునుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు పిల్లి కోటేశ్వరరావు జుత్తిగ రామాంజనేయులు జక్కం శెట్టి గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దత్తత గ్రామాన్నే విస్మరించారు

### -ఎమ్మెల్యే ఆరిమిల్లి



అత్తిలి – అక్టోబర్ 18 ( ప్రభాత వార్త ): గత వైసీపీ పాలనలో ఉరదా ళ్ల పాలెం ను దత్తత తీసుకున్న రాష్ట్ర మంత్రి నిర్లక్ష్యం చేయటం వల్లే గ్రామంలో అభివృద్ధి జరగలేదని తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అత్తిలి మండలం ఉరదా ళ్ల పాలెం గ్రామం లో గ్రామదర్శిని , పల్లె పండుగ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి పాల్గొన్నారు. కోటి 10 లక్షలతో చేపట్టే అంతర్గత సిసి రోడ్లు , డ్రైన్లకు ఎమ్మెల్యే ఆరిమిల్లి శంఖుస్థాపన చేసారు. కూటమి ప్రభుత్వం గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయటంతో పాటు ప్రతి గృహానికి జలజీవన్ మిషన్ ద్వారా మంచినీరు అందచేస్తామన్నారు . రైతుల కోసం ఉరదా ళ్ల పాలెం ఛానల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం అందచేసే సంక్షేమ పధకాలు ప్రతీ ఒక్కరికి అందేలా చూస్తామన్నారు.గ్రామస్తులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మద్యం దుకాణం తొలగించాలని ధర్నా

పోడూరు( పెనుగొండ ), అక్టోబర్ 18,ప్రభాత వార్త : మండల కేంద్రం పెనుగొండ సీతారాంపేటలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణం తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు మొరపెట్టుకున్న ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కానీ గురువారం దుకాణం ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బి. అనిత కుమారితో సిపిఎం నాయకుడు షేక్ పాదుషా మాట్లాడుతూ నివాస ప్రాంతాలకు దూరంగా మద్యం షాపులను ఏర్పాటు చేయాలని కోరారు. షాపు ఉన్న ప్రాంతంలో రోడ్డు పూర్తిగా వినియోగదారులతో మూసివేయడంతో మహిళల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి గంగ,



అక్కవరపు రమావతి, మంగ, దుర్గ, లంక లక్ష్మి, నడిపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతు సంక్షేమమే ప్రధానం

## - కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని

చాట్రాయి, అక్టోబర్ 18, ప్రభాతవార్త : పార్టీ రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తోందని కృష్ణా మిల్క్ ఇంజన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. పాడి రైతు సంక్షేమం మన మతం అలుపెరగని సేవ మన అభిమతం అనే కార్యక్రమం లో భాగముగా తిరువూరు క్లస్టర్ పరిధిలోని ఛాట్రాయి మండలంలో కమ్మటూరు,తుమ్మ గూడెం పాల సంఘాలను సందర్శించి పాలకవర్గ సభ్యులతో మరియు పాల ఉత్పత్తి దారులతో సమావేశమైన చలసాని ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడిరైతులకు యూనియన్ ద్వారా అందించే సాంకేతిక వనరులైన, వీరవల్లి గ్రేడెడ్ సెమెన్, పశుదాణా, కాల్షియం, నత్తల నివారణ మందులు, వ్యాధి నిరోధక టీకాలు, మినరల్ మిక్చర్, ఉచితముగా సరఫరా చేసే సూపర్ నేపియర్ గడ్డి కణుపులు మొదలగు వాటి లభ్యతను మరియు వాడుతున్న వారి వివరాలను తెలుసుకొని, వాడక పోవడం వలన పాడి రైతుకు జరుగు నష్టాలను పాడి రైతు ఇంటి వద్దనే వివరంగా తెలియజేయాలని చెప్పారు. యాజమాన్య పద్ధతులలో పశు పోషణ చేసి ప్రతి రైతు ఆర్థిక అభివృద్ధి పొందే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పాల నాణ్యతను



పరీక్షించుటకు అధునాతన పరికరాలను ఉపయోగించుకుని, ప్రతి పాడి రైతుకు న్యాయం జరిగేలా చూసుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలక వర్గ సభ్యులు బొట్టు రామచంద్రరావు , క్లస్టర్ మేనేజర్ టి.సాంబశివమూర్తి గారు, సంఘం అధ్యక్షులు పొన్నగంటి శ్రీనివాసరావు, మందలపు పద్మావతి, ఎం.రాఘవరావు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పండగతో అభివృద్ధి పనులు శరవేగం :ఎమ్మెల్యే పితాని

పోడూరు,అక్టోబర్ 18, ప్రభాతవార్త : పల్లెల్లో పండగతో అభివృద్ధి పనులు శరవేగం కానున్నాయని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆచంటలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఆచంటలో సోమవారం ఉదయం రూ. కోటి 90 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి భూపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే ధృడ సంకల్పం కలిగిన నాయకత్వంతో రాష్ట్ర ప్రగతి



పరుగులు పెడుతుందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చూస్తుందని అన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం అని కనీసం రోడ్లు గుంతలు కూడా పోల్చలేని అసమర్థ ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రోడ్లు పూర్తి చేస్తామని అన్నారు. మౌలిక సదుపాయాలు కల్పన చేపట్టడమే పల్లె పండుగ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దిగుమతి సూర్యకుమారి, జడ్పిటిసి ఉప్పలపాడు సురేష్ బాబు, టిడిపి మండల అధ్యక్షుల కేత మీరయ్య, జవ్వాది బాలాజీ నాయుడు, తమ్మినీడి ప్రసాద్,సర్పంచ్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తణుకులో రోడ్ భద్రత వారోత్సవాలు



తణుకు (ప్రభాత వార్త) : రోడ్ సేఫ్టీ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం తణుకు ట్రాఫిక్ పోలీస్ ఎస్ ఐ బెన్నీ రాజు ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బందితో కలసి ఆటో డ్రైవర్లకు భద్రతా ఏర్పాట్లు, నిబంధనలు వివరించారు. తణుకు పట్టణ ప్రధాన మార్గంలో రోడ్ సేఫ్టీ యొక్క ప్రాముఖ్యత మరియు డ్రైవర్లు పాటించవలసిన నియమాలు గురించి వివరించారు. అలాగే హెల్మెట్ యొక్క ఆవశ్యకత, హెల్మెట్ ధరించకపోవడం చేత ప్రమాదాలు జరిగినప్పుడు కలిగే ఎక్కువ నష్టం గురించి వివరముగా వారికి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ బెన్ని రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ఆటో డ్రైవర్లు, వాహన చోదకులు, సామాన్య ప్రజలు పాల్గొన్నారు.

# కంటి, దంత వైద్యమెగా శిబిరాలు

కాళ్ల అక్టోబర్ 18, (ప్రభాతవార్త): గ్రామీణ ప్రాంతాల్లో కంటి, దంత వైద్యమెగా శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందించేలా కృషి చేస్తున్న దాట్ల శ్రీదేవి ట్రస్ట్ చైర్మన్ దాట్ల వెంకట రామరాజు అభినందనీయులని ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామ కృష్ణరాజు అన్నారు. మండలంలోని కాళ్లకూరులో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్, ఆకివీడు ఎల్ విప్రసాద్ కంటి ఆసుపత్రి, భీమవరం విష్ణుదంత వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాలను ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామ కృష్ణరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ దాట్ల వెంకటరామరాజు సేవలు అభినందించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ వెంకట రామరాజు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసించారు. ఈ ఉచిత కంటి,దంత వైద్యమెగా శిబిరానికి 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి, దంత వైద్యమెగా శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందించేలా కృషి చేస్తున్న దాట్ల శ్రీదేవి ట్రస్ట్ చైర్మన్ దాట్ల వెంకట రామరాజు ను పలువురు వక్తలు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేగేశ్నవెంకట గోపాల కృష్ణంరాజు, గ్రామ సర్పంచ్ సాదు శ్రీదేవి శ్రీనివాస్, జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జి జుత్తిగ నాగరాజు, మాజీ జడ్పిటీసీ అడ్డాల పద్మావతి, మాజీ సర్పంచ్ అడ్డాల శివరామరాజు,



కోరా రామూర్తి, సుంకర కాశీ విశ్వేశ్వరరావు, గోకరాజు శివబాబు,అడ్డాల నాగరాజు, ఎల్. వి ప్రసాద్ కంటి ఆసుపత్రి అడ్మినిస్టేటర్ వి. రామ కృష్ణ, సిబ్బంది ఎన్. అర్జున్,విష్ణు డెంటల్ కాలేజీ డాక్టర్ కె. చైతన్యరామ్, పదిమంది డెంటల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన అట్టహాసంగా పల్లె పండుగ.

ముదినేపల్లి. అక్టోబర్ 18( ప్రభాతవార్త):ముదినేపల్లి మండలం పెద్దకొన్నూరు గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్డీఏ నాయకులు ఆధ్వర్యంలో నూతన సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్ద గొన్నూరు గ్రామానికి చెందిన ప్రముఖ సినీ నిర్మాత కే ఎల్ నారాయణ ఆదేశాలు మేరకు వాహనదారులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సురక్షితమైన ప్రయాణం చేసేందుకుగాను ప్రముఖ గ్రువెల్ ఫ్యాక్టరీ యాజమాన్యం తో ఆయన మాట్లాడి స్టేట్ రహదారి ఇరువైపులా జంగల్ క్లియరెన్స్ చేయాలని ఫ్యాక్టరీ యాజమాన్యానికి తెలపగా స్పందించిన ఫ్యాక్టరీ యాజమాన్యం జెసిపి సహాయంతో రోడ్లకు ఇరువైపున ఉన్న దట్టమైన చెట్లను తొలగించారు. ఇటువంటి



అభివృద్ధి పనులను చేపట్టిన ఎన్డీఏ నాయకులు సినీ నిర్మాత కె ఎల్ నారాయణను వాహనదారులు గ్రామస్తుల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6న 'పుష్ప-2' ది రూల్..

**ఇప్పుడు** ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టి పుష్ప-2 ది రూల్ మీదే. ఈ సినిమాకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురుచూస్తున్న సినిమా ఇది. అది మన తెలుగు సినిమా కావడం గర్వకారణం. ఇక పుష్ప-2 ది రూల్ డిసెంబర్ 6న ప్రారంభం కానున్న పుష్పరాజ్ రూల్‌కు కౌంట్ స్టార్ అయ్యింది. మరో 50 రోజుల్లో అంటే డిసెంబర్ 6 పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ఐకాన్‌స్టార్ మాసివ్ లుక్‌తో పుష్ప రాజ్‌గా రూల్ చేయడానికి సింహాసనం అధిష్టించిన ఓ పోస్టర్‌ను వదిలారు. అంతేకాకుండా డిసెంబర్ 6న భారతీయ సినిమాలో ఆ రోజు ఓ సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుందని హింట్ ఇచ్చారు. మేకర్స్ ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయి పోవాల్సిందే అంటున్నారు. మీరు ఎంత ఊహించుకుంటే అంతకుమించి అస్సలు తగ్గేదెలే లా చిత్రం ఉండబోతుందనే విశ్వాసంతో ఉన్నారు చిత్ర మేకర్స్. పుష్ప ది రైజ్‌తో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో, అద్వితీయమైన నటనతో, ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకుపోతున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2లో మైస్మరైజింగ్ నటనకోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్, మేకింగ్ కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యమైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవి శ్రీ ప్రసాద్ అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 ది రూల్ నుంచి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతుంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌హాఫ్ పర్‌ఫెక్ట్ లాక్ అయిన సంగతి విదితమే. కంటెంట్‌పరంగానేకాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో ఉండబోతుంది. ఇక డిసెంబర్ 6న అందరూ పుష్ప ది రూల్ దే అని ఎదురుచూస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహద్ ఫాజిల్, ధనంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కథ-కథనం-దర్శకత్వం:సుకుమార్.బి, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై రవి శంకర్, సినిమాటోగ్రాఫర్: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవి శ్రీప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: ఎస్.రామ కృష్ణ- మోనిక నిగొత్రే,లిరిసిస్ట్: చంద్రబోస్, బ్యానర్స్: మైత్రి మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్.



# 'వెట్టయన్ ది హంటర్'కి సీక్వెల్ చేయాలని ఉంది

దసరా సందర్భంగా విడుదలైన సూపర్‌స్టార్ రజనీకాంత్ యాక్షన్ థ్రిల్లర్ 'వెట్టయన్ ది హంటర్' చిత్రం బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన వెట్టయ్యన్ ది హంటర్ అందరినీ ఆకట్టుకుంటోంది. అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాజిల్,రానా నటించిన ఈ చిత్రం థియేటర్లలో దుమ్ము లేపేస్తోంది. ఈ మూవీకి ఇంత ఆదరణ దక్కడం, బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ మీడియాతో మాట్లాడుతూ తన ఆనందాన్ని పంచుకుంటూ చిత్రానికి సంబంధించిన విషయాలెన్నో తెలిపారు.

**జైలర్ వంటి బ్లాక్ బస్టర్ తరువాత రజనీకాంత్ గారెతో ఇలాంటి ప్రాజెక్ట్ ఎలా అనుకున్నారు?**

రజనీకాంత్ అభిమానులను అలరించే అంశాలతో పాటు ఆకట్టుకునే కంటెంట్‌తో సినిమాను రూపొందించడమే నా మెయిన్ టార్గెట్ ఈ చిత్రంలో అనేక అంశాలపై లోతుగా చర్చించినప్పటికీ.. ఆయన అభిమానులు ఇష్టపడే ఆ ఐకానిక్ మూమెంట్స్‌ను పెట్టాను. ఈ కథకి రజినీ స్టైల్, మ్యానరిజంను జోడించడమే నాకు ఎదురైన సవాల్.

**జర్నలిస్టుగా మీకున్న అనుభవం ఈ సినిమాకు ఎలా ఉపయోగపడింది? రజనీకాంత్‌ను ఎమైనా సలహాలు, సూచనలు అందించారా?**

రజనీకాంత్‌ను ఎలా చూడాలని, ఎలా చూపిస్తే అభిమానులు సంతోషిస్తారనే అవగాహన నాకు ఉంది. నేను ఆయనకు ఓ ఎలివేషన్ సీన్స్ చెబితే.. ఆయన ఫుల్ ఎగ్జైట్ అయ్యేవారు.

**'వెట్టయన్' లో రజనీకాంత్, అమితాబ్ బచ్చన్‌లను ఎలా బ్యాలెన్స్ చేశారు?**

సూపర్ స్టార్‌లను బ్యాలెన్స్ చేయడానికి ప్రయత్నించడం కంటే, నేను వారి పాత్రల భావజాలాన్ని బ్యాలెన్స్ చేయడంపై దృష్టి పెట్టాను. అమితాబ్ బచ్చన్ పాత్రను మొదట పరిచయం చేశాను. ఆ పాత్ర తాలూకూ వ్యక్తిత్వాన్ని చూపెట్టాను. అయితే రజనీకాంత్ పాత్ర మరింత తటస్థ వైఖరితో ప్రారంభం అవుతుంది.

**సినిమా కథ ఎన్‌కౌంటర్లు, న్యాయ వ్యవస్థ చుట్టూ తిరిగింది. వీటిని పరిశోధించడానికి మిమ్మల్ని ప్రేరిపించింది ఎంటి?**

దేశవ్యాప్తంగా జరిగిన ఎన్‌కౌంటర్ హత్యల గురించి అనేక వార్తలు చదివాను. వాటితో ప్రభావితుడ్ని అయ్యాను. ఈ ఎన్‌కౌంటర్లలో ఎంత వాస్తవం ఉంది? అసలు ఇలా చేయడం కరెక్టేనా? దోషుల్ని శిక్షిస్తున్నామా అనే వాటిని చూపించాను. ఎర్రచందనం స్మగ్లర్లు అంటూ చెట్లు నరేకిసిన అమాయకుల్ని ఎన్‌కౌంటర్ చేసిన ఘటన నన్ను కదిలించింది. నా పరిశోధనలో పేదలు తరచూ ఇటువంటి ఎన్‌కౌంటర్ల బాధితులవుతున్నారని, సంపన్నులు న్యాయం నుండి తప్పించుకుంటారని తెలిసింది. విద్యావ్యవస్థ లోపాలను కూడా ఈ చిత్రం స్పృశిస్తుంది.

**అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ ప్రాజెక్ట్‌కి ఆయన్ని ఎవరు? ఎందుకు ఎంపిక చేశారు?**

అనిరుధ్‌కు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న క్రేజ్ తెలిసింది. ఆడియెన్స్ పల్స్ పట్టుకోవడంలో అతను నిష్ణాతుడు. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన సంగీతాన్ని అందించడంలో దూసుకుపోతున్నారు. అతను సినిమా సోల్‌ను పూర్తిగా అర్థం చేసుకుంటారు. దానికి తగ్గ సంగీతాన్ని అందిస్తారు.

**ఎన్‌కౌంటర్ నేపథ్యంలో వచ్చిన మలయాళ చిత్రం 'జనగణమన'తో పోల్చడం గురించి మీ అభిప్రాయం ఏంటి?**

నేను 'జన గణమన' చూశాను. కానీ నా ఉద్దేశ్యం ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌ల జీవితాను వేరే కోణం నుండి చూపించడం. నేను వారి వృత్తి సంక్లిష్టతను, పరిణామాలను అన్వేషించాలనుకున్నాను.

**మీరు నిజ జీవితంలో ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ సజ్జనార్ గురించి పరిశోధించారా?**

నా పరిశోధన ప్రధానంగా సుప్రీం కోర్టు తీర్పులు, మానవ హక్కుల కమిషన్‌తో చర్చలపై దృష్టి సారించడంపై జరిగింది. ఎన్‌కౌంటర్ల చట్టపరమైన నైతిక అంశాలను అర్థం చేసుకోవడానికి ఇవి బలమైన పునాదిని అందించాయి.

**సినిమా కమర్షియల్‌ఎలిమెంట్స్ సీరియస్ కథతో ఎలా బ్యాలెన్స్ చేసారు?**

అలా బ్యాలెన్స్ చేయడమే అతి కష్టమైన పని.'వెట్టయన్' వినోదాన్ని కోరుకునే రజనీ కాంత్ అభిమానులకు, ఆలోచింపజేసే కథనాలను మెచ్చుకునే ప్రేక్షకులకు ఇలా అందరికీ నచ్చుతుంది. నేను రాజ్యాంగం, న్యాయ ప్రక్రియ యొక్క శక్తిని విశ్వసిసానతను. అదే మీకు సినిమాలో కనిపిస్తుంది.

**ప్యాట్రిక్ పాత్రకు ఫహద్ ఫాజిల్ మాత్రమే కరెక్ట్ అనికున్నారా?**

ఖచ్చితంగా. ఆ పాత్రకు ఫహద్ సరైన ఎంపిక. పాత్రకు కీలకమైన ఇంటెన్సిటీ, డెప్త్ తీసుకొచ్చారు.

**ఫహద్ పాత్ర కథా కథనాన్ని ఎందుకు అలా ముగించారు?**

ఫహద్ పాత్ర స్కీన్ ప్లేలో కీలకంగా వుంటుంది.అతను దోపిడీ చేయడానికి ప్రయత్నిస్తున్న వ్యవస్థకే అతను బాధితుడయ్యాడు. ఫహద్ పాత స్రీకిన్ ప్లేలో కీలకంగా ఉంటుంది. అతను దోపిడీ చేయడానికి ప్రయత్నిస్తున్న వ్యవస్థకే అతడు బాధితుడయ్యాడు.

టి.జి. జ్ఞానవేల్



# డిసెంబర్ 22న శిల్పకళావేదిక 'చిత్రామృతం'

ఎన్ ఛాంట్ మీడియా, ఎమ్3 ఎంటరైట్టన్‌మెంట్ నిర్వహణలో 2024 డిసెంబర్ 22న శిల్పాకళా వేదికలో ప్రముఖ గాయని కెఎస్ చిత్ర.. 'చిత్రామృతం' మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించనున్నారు. ప్రముఖ గాయని కేఎస్ చిత్ర 45 ఏళ్ల ప్రస్థానానికి స్మరణార్థంగా నిర్వహించనున్న ఈ చిత్రామృతం ప్రెస్ మీట్ హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ వేడుకలో కేఎస్‌చిత్ర ప్రముఖ దర్శకుడు ఆర్పీ పట్నాయక్ పాల్గొని కన్సర్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇందులో ఇండియన్ ఐడల్ తెలుగు నుండి రజిని, ధృతి రజిని పూర్ణిమ, కీర్త, శ్రీ కీర్తి, వల్లభ, కుశాల్, సాయి మాధవ్‌లు చిత్ర ప్రసిద్ధ పాటలను ఆలపిస్తూ హృదయపూర్వకమైన ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శన తో చిత్ర ఎంతో భావోద్వేగానికి గురై, వారిని ఆశీర్వదించి, ఈ స్మరణీయ ప్రదర్శన కోసం వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్పీ పట్నాయక్, చిత్రతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకొని, ఆమె వినయం, వృత్తిపరమైన నిబద్ధత గురించి పేర్కొన్నారు. ఇది ఆమెతో పనిచేసిన ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేశామన్నారు. ఎన్‌ఛాంట్ మీడియా, ఎమ్3 ఎంటర్టైన్‌మెంట్ చిత్రామృతం కచేరీ 2024 డిసెంబర్ 22 శిల్పకళావేదికలో జరగనుంది. టికెట్లు ఇప్పటికే బుక్‌షోలో అందుబాటులో ఉన్నాయి. ఈ కచేరీ చిత్ర అమరగానాలు, సహగాయనుల నివాళులతో నిండిన రాత్రిని ఆహ్వానిస్తోంది. ఈ వేడుకను నిర్వహించిన ఎన్ ఛాంట్ మీడియా, ఎమ్3 ఎంటర్టైన్‌మెంట్ వారు చిత్రకి ఈ అద్భుతమైన ఉత్సవం ద్వారా ఆమెను గౌరవించే ఈ సంగీత విహారంపై మరిన్ని నవీకరణల కోసం మీరంతా వేచి ఉండండి!



# 'ఇద్దరు' వరల్డ్ వైడ్‌గా విడుదల

యాక్షన్ కింగ్ అర్జున్, జెడి చక్రవర్తి కాంబినేషన్లో డి.ఎస్.రెడ్డి సమర్పణలో ఎఫ్ ఎస్ ఎంటర్టైన్మెంట్స్‌పై మహమ్మద్ ఫర్హీన్ ఫాతిమ నిర్మాతగా ఎస్ఎస్ సమీర్ దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇద్దరు. ఈ సినిమాకి సంబంధించిన రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ ప్రెస్ మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రతాని రామకృష్ణగౌడ్, టి.ప్రసన్న కుమార్, జెవిఆర్ పాల్గొన్నారు. ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ, ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన మా అన్న టి.ప్రసన్నకుమార్‌కి, జె.వి.ఆర్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. సమీర్ నాకు ఎంతో మంచి ఆప్తులు. నేను డైరెక్ట్ చేసిన సినిమాకి ఆయన కో డైరెక్టర్‌గా పని చేశారు. కష్టపడ్డారు. ప్రేక్షకులు సినిమా ఆదరించి పెద్ద సక్సెస్ చేయాలని కోరు కుంటున్నాను అన్నారు. టి.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, చిన్న సినిమా పెద్ద సినిమాని చూడ కుండా సినిమాని సపోర్ట్ చేస్తున్న మీడియాకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. జెడిచక్రవర్తి సాంగ్‌కి డాన్స్ చేసింది మా సినిమాకే అది మాల్గడి సాంగ్ హిట్ అయింది. జెడి చక్రవర్తి, అర్జున్, ఇద్దరు టెక్నికల్ వాల్యూస్ తెలిసిన వ్యక్తులే. సమీర్ జెడి చక్రవర్తి పనిచేస్తూ ఆ టెక్నికల్ వాల్యూస్‌తో ఈ సినిమా తీశారు. ఈ సినిమా ఖచ్చి తంగా ప్రేక్షకులు పెద్ద సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. నిర్మాత డిఎస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన టి.ప్రసన్నకుమార్‌కి, ప్రతాని రామకృష్ణగౌడ్‌కి, జె.వి.ఆర్‌కి కృతజ్ఞతలు. ఇది ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా మంచి క్వాలిటీతో తీసిన సినిమా. ప్రేక్షకులందరూ ఈ సినిమా చూసి మంచి సక్సెస్ చేయాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. హీరోయిన్ సోని చరిష్ట మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ సమీర్‌కి కృతజ్ఞతలు. అర్జున్ చక్రవర్తి సినిమాలో నాకు చాలా సపోర్ట్ చేశారు. వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రేక్షకులు, మీడియా మా సినిమా సపోర్ట్ చేసి మంచి సక్సెస్‌చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత, దర్శకుడు సమీర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విచ్చేసి మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రసన్న కుమార్‌కి,రామకృష్ణగౌడ్‌కి, జే విఆర్‌కి, రవికి, డిఎస్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా మంచి మంచి లొకేషన్స్‌లో హై క్వాలిటీలో చేసాము. అర్జున్, చక్రవర్తి పోటీ పడుతూ నటించారు. హీరోయిన్స్‌గా రాధిక కుమారస్వామి, సోనీ ఇద్దరూ బాగా నటించారు. కళాతపస్వి కె.విశ్వనాథ్‌కి ఇది చివరి సినిమా. కె.విశ్వనాథ్ ఇష్టంగా చేసిన సినిమా ఇది. అంతే కాకుండా ఒక పాటలో స్టెప్స్ కూడా వేశారు. అమీర్‌ఖాన్‌తమ్ముడైన ఫైజల్ ఖాన్ కూడా ఈ సినిమాలో నటించడం జరిగింది. అందరూ సపోర్ట్ చేయడం వల్ల ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా అందరూ ఆదరించి పెద్ద సక్సెస్ చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. నటీనటులు: యాక్షన్‌కింగ్ అర్జున్, జెడిచక్రవర్తి, రాధికకుమారస్వామి, కె విశ్వనాథ్, సమీర్, సోని చరిష్ట. బ్యానర్: ఎఫ్ఎస్ ఎంటర్‌టైన్మెంట్స్, దర్శకుడు: ఎస్ఎస్ సమీర్, నిర్మాత: ఎమ్‌డి. ఫర్హీన్ ఫాతిమా, డిఓపి: అమీర్‌లాల్: సంగీతం: సుభాష్ ఆనంద్, ఎడిటింగ్: ప్రభు.



# 'బఘీర' ఫస్ట్ సింగిల్ రిలీజ్

ఉగ్రమ్ ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'బఘీర'తో అలరించబోతున్నారు. ఇది శ్రీమురళికి ఫస్ట్ తెలుగు రిలీజ్. ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథ అందించారు. డాక్టర్‌సూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్‌బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ రుధిర హారను విడుదల చేయడంద్వారా మేకర్స్ మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. న్యాయానికి సంబంధించిన ఈసాంగ్ అనేక రకాల భావోద్వేగాలో పవర్ ఫుల్ కంపోజిషన్‌తో ఆకట్టుకుంది. రాంబాబు గోసాల ఇంపాక్ట్ ఫుల్ లిరిక్స్ బ్యాక్ డ్రాప్‌ని పవర్ ఫుల్‌గా ప్రజెంట్‌చేశాయి. అనిరుద్ధ శాస్త్రి భావోద్వేగాలతో పవర్‌ఫుల్ కంపోజిషన్‌తో ఆకట్టుకుంది. రాంబాబు గోసాల ఇంపాక్ట్ ఫుల్ లిరిక్స్ బ్యాక్ డ్రాప్‌ని పవర్ ఫుల్‌గా ప్రజెంట్ చేశాయి. అని రుద్ధ శాస్త్రి డైనమిక్ వోకల్స్‌తో మరింత ఎనర్జీ తీసుకొచ్చారు. సినిమాలో ఇంటెన్స్ యాక్షన్, థ్రిల్లింగ్ సన్నివేశాలతో పాటు, ఎమోషనల్ డెప్త్ కూడా ఉంటుందని ఈ సాంగ్ తెలియచేస్తుంది. బఘీరలో రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్, రంగాయణ రఘు, అచ్యుత్ కుమార్, గరుడ రామ్ వంటి ప్రతిభావంతులైన నటీనటులు ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. టాప్‌టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. ఎజె శెట్టి డివోపి కాగా, ప్రణవ్ శ్రీ ప్రసాద్ ఎడిటర్, రవి సంతేహక్లు ఆర్ట్ డైరెక్టర్. పలు బ్లాక్‌బస్టర్‌లను విజయవంతంగా డిస్ట్రిబ్యూషన్ చేసిన టాలీవుడ్ టాప్ డిస్ట్రిబ్యూషనల్ హౌస్ ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. దీపావళి కానుకగా అక్టోబర్ 31నప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో బఘీర చిత్రం విడుదల కానుంది. తారాగణం: శ్రీమురళి, రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్, రంగా యణ రఘు, అచ్యుత్ కుమార్, గరుడ రామ్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: నిర్మాత: విజయ్ కిరగందూర్, బ్యానర్: హోంబలే ఫిల్మ్స్, కథ: ప్రశాంత్ నీల్, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: డాక్టర్ సూరి.



# 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' నుంచి 'హే తారా' సాంగ్

**కార్తికేయ2** చిత్రంతో నేషనల్ రేంజ్ పాపులారిటీని సంపాదించుకున్న హీరో నిఖిల్ ప్రస్తుతం అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. స్వామి రారా, కేశవ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత సుధీర్ వర్మ, నిఖిల్ కాంబోలో రాబోతున్న సినిమా కావడంతో భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఈ చిత్రంలో కన్నడ క్రేజీ హీరోయిన్ అయిన రుక్మిణి వసంత్ హీరోయిన్ నటించారు. మరో బ్యూటీ డాల్ దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలో నటించగా, హర్ష చెముడు ముఖ్యపాత్రను పోషించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సునీ చిత్ర ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. యోగేష్ సుధాకర్, సునీల్ షా, రాజా సుబ్రమణ్యం ఈ సినిమాకు కో ప్రొడ్యూసర్స్. బాపినీడు.బి ఈ చిత్రానికి సమర్పణ, తాజాగా ఈ చిత్రం నుంచి ఓ మెలోడియస్ గీతాన్ని యూనిట్ విడుదల చేసింది. కార్తీక్ స్వరపరచిన ఈ బాణీకి కృష్ణ చైతన్య సాహిత్యాన్ని అందించారు. కార్తీక్, నిత్యశ్రీల గాత్రంలో ఈ పాట ఎంతో వినసొంపుగా శ్రోతలకు హాయినిచ్చేలా ఉంది. హీరోహీరోయిన్ మధ్య ప్రేమ, కెమిస్ట్రీని తెలిపేలా ఈ పాట సాగింది. మనోహరమై సాహిత్యం హృద్యమైన ట్యూన్‌ని కలిగి ఉన్న ఈ మెలోడీతో ప్రతి ఒక్కరూ కచ్చితంగా ప్రేమలో పడతారనిపిస్తోంది. సింగర్ కార్తీక్ ఈ చిత్రానికి సంగీతాన్ని, సన్నీ ఎం.ఆర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు.



# 'మట్కా' పవర్ ప్యాక్డ్ న్యూ పోస్టర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' రిలీజ్‌కు రెడీగా ఉంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి. ఫస్ట్ సింగిల్ లే లే రాజా చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. నవంబర్ 14న సినిమా గ్రాండ్‌గా విడుదలకానుంది. తాజాగా మేకర్స్ మట్కా 30 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. వరుణ్ తేజ్ సోఫాలో కూర్చుని ఒక చేతిలో గన్, మరో చేతిలో సిగరెట్‌తో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. వైలెన్స్ విత్ విజన్ అనే క్యాప్షన్‌తో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్‌లో వరుణ్ తేజ్ వింటేజ్ అవతార్ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. మట్కా వరుణ్ తేజ్ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్‌కుమార్ అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవి శంకర్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి,బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డివోపి: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్., సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్: ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



సిమ్రాన్ చౌదరి న్యూ లుక్



# ఐఎంఎఫ్ చీఫ్ ఎకనమిస్ట్‌గా..



శ్రామిక శక్తిలో మహిళలు ఎక్కువమంది లేకుండా దేశం అభివృద్ధి చెందదు. స్త్రీలు ఉద్యోగాల్లోకి రావాలంటే.. పని ప్రదేశంలో భద్రతపై దృష్టిపెట్టాలి అంటారు అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్. ఇప్పటివరకూ ఈ స్థాయికి చేరినవారిలో గీత ఒక్కరే మహిళ. గాజుతెరల్ని బద్దలుకొట్టి ఐఎంఎఫ్ ప్రధాన ఆర్థికవేత్తగా ఎంపికై ప్రపంచ స్థాయి ఆర్థిక దిగ్గజాల సరసన నిలబడిన పిన్నవయస్కురాలు కూడా. గీతకి ఫ్యాషన్‌పై ఆసక్తి ఎక్కువ. సంగీత శిక్షణా తీసుకున్నారు. ఢిల్లీ వర్సిటీలో చదువుతున్నప్పుడు సహాధ్యాయి ఇక్బాల్ సింగ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. మాజీ ఐఎఎస్‌గా పనిచేసిన ఈయనా ఆర్థికవేత్తే. రాహిల్ అనే అబ్బాయి ఉన్నాడు. అర్థం చేసుకోగలిగితే చాలు. ఆర్థశాస్త్రం ఎంతో ఆనందాన్ని, ఆత్మసంతృప్తిని కలిగిస్తుందంటారు గీత. ఆ ఇష్టమే వాణిజ్యం, పెట్టుబడి, ద్రవ్య విధానం, అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాలు వంటి అంశాలపై పట్టు తెచ్చుకునే స్ఫూర్తినిచ్చిందట. 2019లో గీత చీఫ్ ఎకానమిస్ట్‌గా పదవిని చేపట్టినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనిశ్చితిలో ఉంది. ఆపై కరోనా మహమ్మారితో మరింత అతలాకుతలమైంది. ఈ పరిస్థితుల్లో ఆమె తన అసాధారణ నాయకత్వ పటిమతో ప్రపంచాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించారు. డిజిటలైజేషన్, రిసెర్చ్ విభాగాల్ని బలోపేతం చేశారు. కొత్తతరం మహిళా ఆర్థికవేత్తలను వారి, నాయకత్వాలను ప్రోత్సహించారు. ముఖ్యంగా అప్పులు, ఆదాయాల అసమానతలపై గీత సమయానుకూలంగా చేసిన హెచ్చరికలు, సూచనలు ఆర్థిక వ్యవస్థనుగాడిలో పెట్టాయి. ఇవే ఈమెకు అత్యున్నత పదివిని అప్పజెప్పాయి.

**లెక్కల్లో వందకు 45 మార్కులే...** భారతీయ అమెరికన్ ఆర్థికవేత్తగా పేరుపొందిన గీతా గోపీనాథ్ కోల్‌కతాలోని మలయాళీ కుటుంబంలో జన్మించారు. తండ్రి టివి గోపీనాథ్, తల్లి విసి విజయలక్ష్మి. వారి ఇద్దరమ్మాయిల్లో గీతే చిన్న. ప్రాథమిక విద్య మైసూర్‌లోని నిర్మలా కాన్వెంట్‌లో చదివారు. ఏడో తరగతి వరకూ ఆమె సాధారణ విద్యార్థి. లెక్కల్లో అయితే 100కి 45మార్కులకి మించేవి కాదట. అయినా అమ్మానాన్నలు తనని ఏనాడూ దండించలేదని చెబుతారామె. కూతురు మార్కుల్లో వెనకబడటానికి సరిగా అర్థం చేసుకోలేకపోవడమే అని గ్రహించిన గోపీనాథ్.. ఇంట్లోని వస్తువులతోనే సులవైన పద్ధతుల్లో పాఠాలు నేర్పించడం మొదలుపెట్టారు. అలా ఆసక్తి పెంచుకున్న గీత. తరవాత ఇక వెనుదిరిగి చూడనేలేదు. ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజ్‌లో బిఎ చేశారు. ఆపై ఢిల్లీ యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పిజి చేశారు. నిజానికి అప్పటివరకూ ఐఎఎస్ కావాలన్నది ఆమె కల. కానీ, అమెరికలోని వాషింగ్టన్ యూనివర్సిటీలో ఎంఎ ఎకనామిక్స్ చదివే అవకాశం రావడంతో అటువైపు వెళ్లారు. ఆపై ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో ఉపకారవేతనంతో పిహెచ్‌డి పూర్తి చేశారు. జటిలమైన ఆర్థిక విషయాలను వేగంగా అర్థం చేసుకోవడంలోనేకాదు, వాటిని సులభంగా బోధించడంలోనూ పట్టు సాధించారు గీత. షికాగో విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, 2010 విశ్వవిద్యాలయంలో పూర్తి స్థాయి ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్ ఆర్థిక సలహాదారుల ప్యానల్ సభ్యురాలిగానూ వ్యవహరించారు. 2018లో హార్వర్డ్‌లో ఉన్నప్పుడే ఐఎంఎఫ్‌లో పనిచేసే అవకాశం తలుపుతట్టింది. తాను ఎకనామిక్స్‌ని ఎంచుకోవడానికి తొంభైల్లోని ఆర్థిక సంక్షోభ వార్తలే కారణమని చెబుతారామె. ఐఎంఎఫ్ చీఫ్ ఎకానమిస్ట్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళ గీత. ఈ ఘనత సాధించిన రెండో భారతీయురాలు. □

# నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది..



'నా జీవితంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి నేనే. నా బలాలను నేను గుర్తించుకున్నప్పుడల్లా ఇంకా సాధించాలన్న తపన నాలో పెరుగుతుంది. అది ప్రతిరోజూ నన్ను నేను ఉత్తమంగా తీర్చిదిద్దుకునేలా చేస్తుంది. అంటూ మిస్ ఇండియా వేదికపై ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. నిఖితీ పోర్వాల్. అంతేనా.. 30 మంది పోటీదారులను దాటి, కిరీటాన్నీ కైవసం చేసుకుంది. ఒకరిని అనుసరించొద్దు.. ప్రశ్నించు, నేర్చుకో.. అలా నీకంటూ సొంత దారిని సృష్టించుకో అని చెప్పే కుటుంబ వాతావరణంలో పెరిగిందీమె. ఆ మాటల ప్రభావమే తనను నడిపిస్తోంది అంటుంది 24 ఏళ్ల నిఖిత. స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని. బరోడాలోని మహరాజా సయాజీరామ్ యూనివర్సిటీలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తోంది. కథకురాలు అవ్వాలని కోరిక. దానికి నాటకరంగమే సరైనదని భావించి థియేటర్ ఆర్టిస్ట్‌గా మారింది. అరవై నాటకాల్లో నటించడమే కాదు.. 250 పేజీల కృష్ణ లీలను రచించింది కూడా. 18 ఏళ్లకే టివి యాంకర్ అయ్యింది. తన ఫొటోని బిల్‌బోర్డ్స్‌పై చూసుకున్న క్షణం చాలా గర్వంగా తోచిందట. అందుకే సినిమాల్లోనూ రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నా అంటుంది నిఖిత. ఆ కల నెరవేర్చు కోవడానికే ఓ ఫీచర్ ఫిల్మ్‌లోనూ నటించింది. ఇది అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైంది కూడా. త్వరలో భారత్‌లోనూ విడుదల కానుంది. నిఖితకి భక్తి ఎక్కువ. జంతువులంటే ప్రేమ. ఎన్‌జీవోలతో కలిసి వాటి సంరక్షణకు పాటుపడుతోంది. ఈ భూమి మన సొంతం కాదు. మనం కేవలం దీని పరిరక్షకులం. దాని రక్షణ మన బాధ్యత మన ఆలోచనలు, తెలివితేటలను మనకోసమే కాదు.. మనపై ఆధారపడే మూగజీవాల సంరక్షణకీ వినియోగించాలనే నిఖిత జంతువధకు వ్యతిరేకంగా పోరాడుతోంది కూడా. తనకు ప్రకృతి అన్నా కళలన్నీ ప్రేమే. ఓ వైపు చదువుతూనే తన కలలపైనా దృష్టిపెడుతోంది. అంతేకాదు, గ్యాడ్జెట్లు, పెరుగుతోన్న సాంకేతికతతో సమయం ఆదా అవుతోందని సంబరపడుతున్నాం. కానీ దాని మాయలోపడి సమయం వృథా చేసుకోవద్దు. జీవితంలో ఏం సాధించాలి అనుకుంటున్నారో దానిపై ఎక్కువ దృష్టిపెట్టండి అని యువతకి సలహానిస్తోంది. 60వ ఫెమీనా మిస్ ఇండియా పోటీలు ముంబయిలో జరిగాయి. దాద్రా అండ్ నగర్ హవేలీకి చెందిన రేఖా పాండే, గుజరాత్ అమ్మాయి ఆయుశీ ఢోలకియా 2,3 స్థానాల్లో నిలిచారు. విజేతగా ప్రకటించాక ఇప్పుడు నేను అనుభవిస్తోన్న ఆనందాన్ని వర్ణించలేను. ఇదంతా ఇపనపటికీ నమ్మలేకపోతున్నా. కానీ నా తల్లిదండ్రుల కళ్లలోని ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. ఇంకా నేను సాధించాల్సింది చాలా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేసింది నిఖిత. అన్నట్టూ తనకు ఐశ్వర్యా రాయ్ అంటే చాలా ఇష్టమట. మిస్ ఇండియా గెలుపుతో మిస్ వరల్డ్ వేదికపై పోటీ పడే అవకాశాన్ని దక్కించుకుంది నిఖిత. ఆ కిరీటాన్నీ అందుకోవాలని కోరుకుందామా మరి. □



కథలు, పురాణగాథలు వింటూ పెరిగిన ఈమెకి

# అందమైన పట్టు అనార్కలీ





పట్టు లేని పండగలను మనం ఊహించగలమా? చూపులకు రాయల్ లుక్‌నీ.. కట్టుకుంటే శరీరానికి హాయినీ ఇస్తుంది. అందుకే పట్టు అంటే మన ఆడవాళ్లకి అంత ప్రేమ. పండగల సందడంతా మనదే! ఈ ఆటపాటకి మనతోపాటుగా దుస్తుల మెరుపూ నృత్యం చేసున తన్నట్టుగా ఉంటే చూడటానికి కళ్లు మాత్రం ఏం సరిపోతాయి. ఇవన్నీ సాధ్యమవ్వాలంటే మరి పట్టు ఉండాలిగా! అలాగని చీర, పట్టు పరికిణీ ప్రతి పండగకీ అదేనా అనిపిస్తే.. ఈ సారి లాంగ్ ఫ్రాక్‌లు ఎంచుకోండి. చిన్న చిన్న ఫ్రిల్స్‌తో వస్తున్న అనార్కలీ, లాంగ్‌ఫ్రాక్‌లు ఇప్పుడు తెగ సందడి చేస్తున్నాయి. ఓవైపు చేత్తో పట్టుకుని అలా అలా కాలు కదిపితే ఫ్రిల్స్ అలల్లా ఎగిసిపడుతున్నట్టే కనిపిస్తాయి. బనారసీ, టస్సర్, చందేరీ, నారాయణపేట, కాంచీపురం, పైథానీ.. ఒకటా రెండా కోరుకున్న పట్టు చక్కని డ్రెస్‌గా కళ్లముందుకు వచ్చేస్తుంది. చీరనే కుట్టించేసుకోవచ్చు. సమయం లేదా రెడీమేడ్‌వీ దొరికేస్తున్నాయి కోరుకున్న రంగుల్లో.. నచ్చిన కలంకారీ, పిచ్‌వాయీ, నెమళ్లు మొదలైన డిజైన్లలో మీకు నచ్చిందేదో ఎంచుకోవమే తరవాయి. ఆధునిక లుక్‌తో అదిరిపోయే పట్టులో మెరిసిపోదామా మరి?

# నిమిషాల్లో బియ్యం మిఠాయి



మనం తరచూ తినే వాటితో పాటు అప్పుడప్పుడూ ప్రయోగాలు చేస్తే బాగుంటుంది. మరి బియ్యం మిఠాయి ఎలా చేయాలంటే.. నెయ్యిలో బియ్యం వేయించాలి. జాలీ గరిటెతో పల్లెంలోకి తీసి, చల్లారాక మిక్సీ జార్‌లో వేయాలి. పావు కేజీ బియ్యానికి పన్నెండు చొప్పున బాదం, జీడిపప్పులను కూడా వేయించాలి. అన్నీకలిపి గ్రైండ్ చేయాలి. కడాయిలో అర్ధపావు పంచదారను వేడిచేసి క్యారమెల్ తయారు చేయాలి. అందులో బియ్యం, డ్రైఫ్రూట్స్ కలిసిన పొడి, పావు చెంచా యాలకుల పొడి, ఒక గ్లాసు పాలు, రెండు చెంచాల నెయ్యి జతచేయాలి. ఉండలు కట్టకుండా కలియ తిప్పుతుండాలి. దగ్గరగా అయ్యాక సెగ తీసేయాలి. ఒక పల్లెంలో నెయ్యి రాసి. ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కోసి, పిస్తా పలుకులు చల్లితే సరి. బియ్య మిఠాయి సిద్ధం పిల్లలు ఒకసారి రుచి చూశారంటే మళ్లీమళ్లీకావాలంటురు ఇదెంతో టేస్టీగా ఉంటుంది. ఆరోగ్యానికీ మంచిది నచ్చితే మీరూ చేసి చూడండి, తేలిగ్గానే అయిపోతుంది. □

ఆరోగ్య భాగ్యం

# కార్డియో వాస్కులార్ ట్యూబెర్క్యులోసిస్



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ట్యూబెర్క్యులోసిస్ దీన్నేకార్డియాక్ టాంపనేడ్, ట్యూబెర్క్యులస్ పెరికార్డటిస్, గుండెకు వచ్చే క్షయవ్యాధిగా వ్యవహరిస్తారు. ఇది అరుదుగా వస్తుంది. గుండెలోని కండరాలకు, చుట్టూ ఉన్న కణజాలానికి క్షయ రావడం వల్ల ఇన్‌ఫ్లమేటరీ ఛేంజ్స్ మరియు ద్రవం చేరడం వల్ల దీన్ని 3 రకాలుగా విభజించవచ్చు. 1. అక్యూట్ పెరికార్డైటిస్, 2. పెరికార్డియల్ ఎఫ్యూజన్ 3.కన్‌స్ట్రక్టివ్ పెరికార్డైటిస్ కార్డియో వాస్కులార్ ట్యూబిర్క్యులోసిస్ ప్రపంచ వ్యాప్తంగా 3-8% మందిలో వస్తుంది. **వ్యాప్తి:.** ఇది పల్మోరీ లేదా బోన్ టి.బి. మిడియస్టీయినల్ టి.బి. ఉన్నప్పుడు వస్తుంది. ఇది రక్తం ద్వారా, లింఫాటిక్స్ (లింఫ్ ద్రవం) ద్వారా , లింఫ్ గ్రంథుల నుండి డైరక్ట్‌గా వస్తుంది. ఇది శరీరంలో క్షయలేదా టి.బి. వున్నప్పుడు గుండె జబ్బులున్నవారిలో, ఊపిరితిత్తుల వ్యాధులున్న వారిలో, పోషకాహార లోపం ఉన్న వారిలో, అతి పేదరికం, హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ ఉన్నవారిలో, సరైన వైద్య వసతులు లేనప్పుడు, అపరిశుభ్రత, చిత్తడి, మురికి వాడల్లో, సరైన వసతులు లేని చోట, తీవ్ర అనారోగ్య పరిస్థితులున్నప్పుడు, సరైన వ్యాధి నిర్ధారణ జరగనప్పుడు, క్షయ వ్యాధి ముదిరినప్పుడు, క్షయవల్ల కాంప్లికేషన్స్ ఏర్పడి నపుడు వస్తుంది. పిల్లల్లో, ముసలివారిలో, అనాథలు, నిరాశ్రయులు, వలసల వెళ్ళేరు, క్షయ వ్యాధి ప్రబలిఉన్న ప్రాంతాల్లో (ఎండమిక్ ఏరియా) నివశించేవారిలో ఇది ఎక్కువగా కన్పిస్తుంది. 1% మంది మధ్య వయస్కుల్లో కన్పిస్తుంది. గుండె కండరాల పొరల్ని, చుట్టు ఉన్న కణజాలాన్ని ప్రభావితం చేయడం వల్ల గుండెకు క్షయవ్యాధి వచ్చే అవకాశాలు, సరైన జీవన వసతులు, సాంఘిక, ఆర్థిక వ్యత్యాసాల వల్ల వచ్చే ఆస్కారం ఉంది. గుండెకు టి.బి. బాసిల్లై (మైకోబాక్టీరియమ్ ట్యూబర్క్యులోసిస్) చేరే విధానాన్ని బట్టి దీన్ని మూడు విధాలుగా గుర్తిస్తారు.

**రకాలు :** 1 అక్యూట్ పెరికార్డైటిస్: గుండెలోని సీరో ఫెబ్రికస్ లేవుర్ (పొర) ఇన్‌వాల్వ్ కావడం వల్ల ఇది వస్తుంది.నగ్రాన్యులోమాటస్ ఇన్‌ఫ్లమేటరీ ఛేంజ్స్ పెరికారినడయమ్‌లోని పై పొర అయిన పెరైటల్ లేయర్‌లో ఏర్పడడం వల్ల దీన్ని అక్యూట్ పెరికార్డైటిస్ అని అంటారు.

**వ్యాధి లక్షణాలు :** వ్యాధి లక్షణాలు నిదానంగా ఏర్పడతాయి. వీక్‌నెస్, నిస్సత్తువ, వళ్ళు నొప్పులు, బరువు తగ్గడం ఆకలి లేకపోవడం, జ్వరం, దగ్గు, దగ్గినప్పుడు రక్తం ఏడ డం, ఛాతీనొప్పి గాలి బలంగా తీసుకున్న ఎక్కువవుతుంది. ఛాతీనొప్పి దగ్గిన, ముందుకు వంగిన, ఎంగిలి మింగిన తగ్గుతుంది. ఛాతీ నొప్పి ఛాతీ ముందు భాగంలో ఉండి ఎడమ భుజం, మెడ చెయ్యి వరకు ఉంటుంది. గుండె వేగంగా కొట్టుకోవడం, ఊపిరి బలంగా తీసుకోవడం ఉంటుంది. పెరికారినడయల్ రబ్ ఉంటుంది.

**రెండవ రకం పెరికార్డియల్ ఎఫ్యూజన్:** ఇది వ్యాధి తీవ్రతను బట్టి అక్యూట్, సబ్ అక్యూట్, మరియు క్రానిక్ అని మూడు విధాలుగా ఉండి చివరిగా ఫైబ్రోసిస్ మార్పులు పెరికారినడయంలో, చూట్టూ ఏర్పడతాయి. ఇది నిదానంగా ఏర్పడుతుంది. క్రమేణా 200-300 మి.లీ. ద్రవం గుండె పొరల మధ్య చేరుతుంది. దీని వల్ల కార్డియాక్ కంప్రెషన్ ఏర్పడి, తద్వారా కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ ఏర్పడుతుంది. ఫ్లూయిడ్ (ద్రవం) సీరో సాంగ్వినస్‌గా లేదా హెమరేజిక్‌గా (రక్తంతో) ఉంటుంది.

**వ్యాధి లక్షణాలు:** దీని వల్ల వ్యాధి లక్షణాలు వ్యాధి తీవ్రతను బట్టి మారుతూ ఉంటాయి. ఆయాసం, పడుకున్న ఛాతీలో బరువుగా ఉండం, ఛాతీనొప్పి, వళ్ళునొప్పులు, జ్వరం ఆగి ఆగి రావడం, వికారం, వాంతులు, త్రేన్పులు, రోగి సన్నబడి శుష్కించిపోవడం, ఎక్కిళ్ళు, పైభాగం కడుపు దగ్గర బరువుగా ఉండడం, గుండె జబ్బులు, దగ్గు, ఆహారం మ్రింగలేకపోవడం, బ్రాంభియల్ బ్రీతింగ్ ఉంటుంది. మెడ నరాలు ఉబ్బి ఉంటాయి. ఫ్లూరాలో కూడా సీరస్ ద్రవం చేరి ఫ్లూరల్ ఎఫ్యూజన్ ఉంటుంది. అసైటిస్, లివర్ వాపు, పల్స్‌లో,పల్స్ ప్రెషర్‌లో తేడా, బ్రాంభియల్ బ్రీతింగ్, ఛాతీలో గురగురలు, పెరికారినడయల్ రబ్, లంగ్ కొలాప్స్, యోకారినడయల్ ఇన్‌ఫ్రాక్చన్ ఉంటుంది. కార్డియో మెగాలీ ఉంటుంది. గుండె దడ, గుండె కొట్టుకో వడంలో లోపాలుంటా యి. వ్యాధి లక్షణాలు మెల్లగా

# నామస్మరణ

ఎవరైనా, ఎంత గొప్పవారైనా ప్రారబ్ధ కర్మను అనుభవించి తీరాల్సిందే అని చాలమంది చెబుతుంటారు. అయితే భగవన్నామస్మరణ చేస్తే సూర్య కిరణాలకు మంచు కరిగినట్లుగా ప్రారబ్ధం కరిగిపోతుందని, బిల్వమంగళుని కథలోని పరమార్థం ఇదే అని అంటారు భగవాన్ సత్యసాయి. బిల్వమంళుడు 500 సంవత్సరాల క్రితం కేరళలో జీవించినవాడు. శ్రీకృష్ణుని భక్తుడు. ఎంత గొప్ప భక్తుడంటే ఆయన పిలిచిన వెంటనే శ్రీకృష్ణుడు ఆయన ముందు ప్రత్యక్షమయ్యేవాడు. ఒకసారి చాలా కాలంగా కడుపునొప్పితో బాధపడే ఒక వ్యక్తి బిల్వమంగళునితో నా ఈ కడుపునొప్పిఎలా తగ్గుతుందో, ఎప్పుడు తగ్గుతుందో, ఎప్పుడు తగ్గుతుందో నీవు కృష్ణున్నీ అడిగి తెలుసుకొని చెప్పు అన్నాడు. అతని ప్రారబ్ధం అతడు అనుభవించ వలసినదే, కానీ దొర్లటం ఆగితే మాత్రం తగ్గిపోతుంది, అన్నాడు శ్రీకృష్ణుడు. దొర్లటం అంటే బాధ కల్గినపుడు అటు, ఇటు దొర్లటం అనుకున్నాడు ఆ దురదృష్టవంతుడు. ఒక జన్మనుంచి మరొక జన్మకు దొర్లటం అని అనుకున్నాడు బిల్వమంగళుడు.ఆ బాధపడేవ్యక్తి దొర్లకుండా ఉండటం దుర్లభమనుకొని ఇంకా గొప్ప జ్ఞానిని కలిసి నివారణా మార్గాన్ని కనుగొనటానికి కేరళనుండి కాశీకి వెళ్లదలిచాడు. దారిలో ఒకచోట కూరూరమ్మను కలిశాడు. ఆమె ఒక అన్నదాన సత్ర నిర్వాహకురాలు. ఆమెతో తన కష్టాన్ని తెలిపాడు తాను గంగానదిలో దూకి చావాలనుకొన్నట్టు చెప్పాడు. ఆమె అతనిని తెలివితక్కువతానికి నిందించి 'గోపీజన వల్లభాయి నమః' అను మంత్రాన్ని నిరంతరం స్మరించు, అన్ని బాధలు తొలగుతాయి అని చెప్పింది. అతడు అలాగే చేశాడు. ఆశ్చర్యంగా అతని బాధ అదృశ్యమైంది అతడు కాశీయాత్ర పూర్తి చేసికొని ఇంటికి తిరిగి వచ్చాడు.

అది ఎలా సాధ్యం, కృష్ణుని మాటల అర్థం ఏమిటి? అనుకొన్నాడు బిల్వ మంగళుడు.కృష్ణుడి కనపడి ప్రాపంచిక విషయాల్లో మనసు దొర్లకుండా ఉండే తగ్గుతుందని తాను చెప్పినట్లు వివరించాడు. భగవన్నామ స్మరుణచేస్తూ అన్యచింతన లేక పోవటం వల్ల అతనికి నొప్పి తగ్గింది, ప్రారబ్ధకర్మ నశించింది.

- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# గోరు లాంటి కత్తి



కొత్తిమీర, పుదీనా, గోంగూర వంటివి గిల్లడానికి, మిరపకాయలు తొడిమెలు తీయ డానికి, ఉల్లి, వెల్లుల్లి, అల్లం లాంటివి పొట్టు తీయ డానికి బొటన వేలి గోరు వాడు తుంటాం. కానీ ఇలాంటి పనులు ఎక్కువ సేపు చేస్తే గోరు నొప్పెడు తుంది. అలాంటి బాధేం లేకుండా.. ఆ పనులు తేలిగ్గా చేసేందుకు సిలికాన్ థంబ్ ఫింగర్ నైఫ్ వచ్చేసింది. ఈ చిన్న తొడుగు వంటి సాధనాన్ని బొటనవేలుకు తగిలిస్తే చాలు చిట్టికత్తిలా సులువుగా పని చేసేస్తుంది. బంగాళదుంపల్ని కూడా పీల్ చేయకుండా దీంతోనే పొట్టు తీసేయొచ్చు. వీటిల్లో చూపుడు వేలుకు మరో తొడుగు ఉండే లాంటివీ దొరుకు తున్నాయి. □

# రంగులు మార్చే రుద్రాక్ష పూలు



ప్రకృతి అంతా పూలతో సింగారించుకుని మురిసిపోతుంది. అందుకే, బతుకమ్మ వేడుకలో పూలదే సందడి. వాటిల్లో రుద్రాక్ష పూలది ప్రత్యేక స్థానం. సాయంత్రం వేళ విచ్చుకునే ఈ పూలను తాజాగా కోసి.. బతుకమ్మపై పేరుస్తారు. వీటినే చంద్రకాంత, సాయంత్రం పూలని కూడా పిలుస్తారు. ఇవి ముదురు ఈ కాలంలో గులాబీ, పసుపు, ఎరుపు, కాషాయం వంటి ఎన్నో వర్ణాల్లోనూ విచ్చుకుంటాయి. అంతేకాదు, ఒకే మొక్కకి రెండు మూడు రంగుల్లోనూ పేలు వస్తాయి. అంతేకాదు, అప్పటివరకూ ఓ కలర్‌లో పూసిన మొక్కే కొన్నాళ్ల తరవాత మరో రంగులో పుష్పించడమూ వీటివల్లో చూడొచ్చు. ఈ రుద్రాక్ష పూలను మన సంస్కృతికి నెలవైన పలు పండగలు, పూజల్లో వాడతాం. అయితే, ఈ మొక్క పుట్టింది మాత్రం పెరూ దేశంలోనట. ఆహార రంగుల తయారీలో ఈ పూలను వినియోగిస్తారు. వీటికి ఔషద గుణాలు ఎక్కువ. ముఖ్యంగా ఆయుర్వేద వైద్యంలో మూత్ర సమస్యలు, వాపులు తగ్గేందుకూ, గాయాలకు చికిత్సగానూ వాడతారు. వీటి వేర్లకు విరేచనాలను తగ్గించే శక్తి ఉందట. ముఖ్యంగా ఇందులోనికొన్ని రకాల వితనతనాలను కాస్మెటిక్ దైలుగానూ వినియోగిస్తారు. □

ఆట

# తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోరు



న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో మూడో రోజు టీమిండియా వెనుకబడి ఉంది. శుక్రవారం ఆట ముగిసేసరికి టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 231 పరుగుల స్కోరుతో ఉంది.

## 125 పరుగుల వెనుకంజలో టీమిండియా

అయితే ప్రస్తుతం న్యూజిలాండ్ కంటే 125 పరుగుల వెనుకంజలో కొనసాగుతోంది. క్రీజులో సర్ఫరాజ్ ఖాన్ 70 పరుగులతో ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 2 వికెట్లు, గ్లెన్ ఫిలిప్స్ 1 వికెట్ దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ 52 పరుగులు, విరాట్ కోహ్లీ 70 పరులు చేసి హాఫ్ సెంచరీలతో రాణించారు. అంతకు ముందు భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోరు 402 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీంతో కివీస్ జట్టు 356 పరుగులు ఆధిక్యం సాధించింది. మ్యాచ్ మూడో రోజైన శుక్రవారం న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు స్కోరుతో ఆట ప్రారంభించింది. 22 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన రచిన్ రవీంద్ర సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 157 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 134 పరుగులు చేశాడు. రచిన్ ఒక వైపు నుండి బ్యాటింగ్ చేస్తూనే ఉండగా, మరోక వైపు నుండి వికెట్లు పడుతూనే ఉన్నాయి.

తొలి సెషన్‌లో డారిల్ మిచెల్ 18 పరుగులు, టామ్ బ్లండెల్ 5 పరుగులు, గ్లెన్ ఫిలీప్స్ 14 పరుగులు, మాట్ హెన్రీ 8 పరుగులతో ఔటయ్యారు. తొలి ఓవర్లలో 4 వికెట్లు పతనమైన తర్వాత టిమ్ సౌథీ రచిన్‌రవీంద్రకు అండగానిలిచి జట్టు స్కోరును 370 పరుగులకు చేర్చాడు. వీరిద్దరి మధ్య 8వ వికెట్‌కు 137 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. భారత్ గడ్డపై 8 వికెట్లకు ఇదేఅత్యధిక భాగస్వామ్యం కావడంతో వీరిద్దరూ 50 ఏళ్ల రికార్డును బద్దలు గొట్టారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌట్ అయింది.





# వరల్డ్ కప్ షూటింగ్‌లో భారత్‌కు మరో రెండు పతకాలు

## వివాన్‌కు రజతం, అనంత్‌కు కాంస్యం

న్యూఢిల్లీ: అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్ ఖాతాలో మరో రెండు పతకాలు చేరాయి. టోర్నమెంట్ వకరల్డ్ కప్ ఫైనల్స్ చివరి రోజున భారత్‌కు ఒక రజతం, ఒక కాంస్య పతకాలు లభించాయి. దీంతో వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసేసరికి భారత్‌కు మొత్తం 4 పతకాలు దక్కాయి. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లో జైపూర్‌కు చెందిన వివాన్ కపూర్ రజత పతకాన్ని సొంతం చేసుకోగా, పురుషుల స్కిట్ ఈవెంట్‌లో అనంత్ జీత్ సింగ్ నరూకా కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఆరుగురు షూటర్లు పోటీపడ్డ ట్రాప్ ఫైనల్లో 22 ఏళ్ల వివాన్ 44 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. వివాన్ కెరీర్‌లో ఇది తొలి అంతర్జాతీయ వ్యక్తిగత పతకం. గతంలో అతడు మూడుసార్లు వరల్డ్ కప్ టీమ్ ఈవెంట్స్‌లో రజత పతకాలు సాధించాడు. ఇక స్కిట్ ఈవెంట్ ఫైనల్లో పారిస్ ఒలింపియన్ అనంత్ జీత్ 43 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానాన్ని పొందాడు. అనంత్ కెరీర్‌లో ఇదే తొలి వరల్డ్ కప్ మెడల్ కావడం విశేషం. కాగా మహిళల స్కిట్ ఈవెంట్ ఫైనల్లో భారత్ షూటర్ గనీమత్ సెఖోన్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ టోర్నీలో మొత్తంగా భారత్ 2 రజతాలు, 2 కాంస్యాలతో 4 పతకాలు నెగ్గి తొమ్మిౖతో ర్యాంకులో నిలిచింది.

# టీ20 సిరీస్ శ్రీలంక కైవసం

## వెస్టిండీస్‌పై 2-1తో గెలుపు

న్యూఢిల్లీ: సొంత గడ్డపై తాజాగా శ్రీలంక జట్టు మెరుపులు మెరిపించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో లంక జట్టు ఘన విజయం సాధించింది. 9 వికెట్లు తేడాతో విండీస్ సేనను చిత్తు చేసింది. ఈ నేపథ్యంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 2-1 ఆధిక్యంతో శ్రీలంక చేజిక్కించుకుంది. కాగా దంబుల్ల వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టాస్ గెలిచిన విండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే స్కోరు చేయగలిగింది.

కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, గుడకేశ్ మోతీ 32 పరుగులతో మంచి స్కోరును అందించి జట్టును ముందుకు నడిపించాడు. మిగిలిన వారందరూ ఇన్నింగ్స నిర్మించడంలో దారుణంగా విఫలమయ్యారు. ఇక లంక బౌలర్లలో మహీశ్ తీక్షణ 2 వికెట్లు, వనిందు హసరంగ 2 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక వెస్టిండీస్ నిర్ధేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని లంక జట్టు 18 ఓవర్లలో ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయి సాధించింది.

స్టార్ వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ 68 పరుగులు చేసి అర్ధశతకంతో రాణించగా, కుశాల్ పెరీరా 55 పరుగులతో జట్టుకు స్కోరును అందించాడు. ఈ ఇద్దరితో పాటు, పాతుమ్ నిసాంక 39 పరుగులతో అద్భుతంగా ఆడి అదరగొట్టాడు. కాగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానుంది.

# టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలుపు



న్యూఢిల్లీ:ఎట్టకేలకు పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. సొంత గడ్డపై టెస్టు మ్యాచ్‌లో గెలుపు సాధించాలనే కోరికను నిజం చేసింది. ముల్తాన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్ 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. చాలా కాలం తర్వాత టెస్టు క్రికెట్‌లో బాబర్ అజామ్‌ను తొలగించిన ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు ఈ విజయం దక్కింది. రెండో టెస్టులో ఇంగ్లండ్ వికెట్లన్నింటినీ పాక్ స్పిన్నర్లు పడగొట్టడం విశేషం. మొత్తం 20 వికెట్లు పడగొట్టిన స్పిన్నర్ పాక్ విజయంలో హీరోగా నిలిచాడు. ఈ అద్భుత విజయంతో పాకిస్థాన్ 1,338 రోజుల సుదీర్ఘ నిరీక్షణ కూడా ముగిసింది. ఈ రెండో టెస్టు

## 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చిత్తు

మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో పాక్ 297 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్స్ ముల్తాన్ పిచ్‌పై పాక్ స్పిన్నర్లకు లొంగిపోయారు. ఇంగ్లండ్‌కు చెందిన 8 మంది బ్యాట్స్‌మన్‌లను నోమన్ అలీ ఒక్కడే పెవిలియన్‌కు చేర్చాడు. ఫలితంగా జట్టు మొత్తంకలిసి 150 పరుగులు కూడా చేయలేకపోయింది. లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన ఇంగ్లండ్ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. తొలుత పాకిస్థాన్ బ్యాటింగ్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో కమ్రాన్ గులామ్ చేసిన సెంచరీ ఆధారంగా 365 పరుగులు చేసింది.

బాబర్ ఆజాం స్థానంలో జట్టులోకి అడుగు పెట్టిన క్రమాన్ 118 పరుగులు చేశాడు.దీంతో ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్‌సలో 291 పరులు చేసింది. పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో సల్మాన్ అఘా 63 పరుగులు చేశాడు. పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్ 221 పరుగుల వద్ద ముగిసింది. దీంతో ఇంగ్లండ్ 297 పరుగులలక్ష్యాన్ని అందుకుంది. 298 పరుగుల లక్ష్యాన్ని సాధించడానికి ఇంగ్లండ్‌కు పూర్తి సమయం ఉన్నా వారు చేరుకోలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో సాజిద్ ఖాన్ 7 వికెట్లు, నోమన్ అలీ 3 వికెట్లు తీయగా, రెండో ఇన్నింగ్స్‌లో నోమన్ అలీ 8 వికెట్లు, సాజిద్ 2 వికెట్లు తీశాడు. అంటే 20 మందిలో నోమన్ అలీ 11 వికెట్లు తీయగా, సాజిద్ ఖాన్ 9 వికెట్లు తీశాడు.

# న్యూజిలాండ్‌తో వన్డేకు భారత్ మహిళా టీమ్ ఖరారు



న్యూఢిల్లీ: మహిళల టీ20 ప్రపంచ కప్‌లో నిరాశజనక ప్రదర్శన అనంతరం ఈ నెల 24 నుండి న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగనున్న వన్డే సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా కొనసాగనుంది. తాజా వరల్డ్ కప్‌లో భారత్ మహిళా జట్టు గ్రూప్ దశ నుంచే నిష్క్రమించగా, సారధ్య మార్పు అంశం తెరపైకి వచ్చింది. కానీ సెలక్టర్లు మాత్రం ప్రస్తుతానికి నాయకత్వ మార్పు జోలికి వెళ్లకుండా హర్మన్‌పైనే నమ్మకం ఉంచారు. దీంతో అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 24, 27, 29న జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం సెలక్షన్ కమిటీ 16 మందితో కూడిన భారత్ మహిళల జట్టును ప్రకటించింది. ఇందులో నలుగురు కొత్త ప్లేయర్లకు చోటు దక్కింది. 12వ తరగతి బోర్డు పరీక్షల నేపథ్యంలో వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయ లేదు. ఆల్ రౌండర్ పూజ వ్రస్త్రాకర్‌కు విశ్రాంతి నివ్వగా, ఆశ శోభనను గాయం కారణంగా పరిగణించ లేదు. ఇటీవల ఆస్ట్రేలియాలో పర్యటించిన భారత్ ఎ జట్ట నుండి తేజల్ హస్నాబిస్, సయాలీ సత్గారె, ప్రియా మిశ్రాతో పాటు, మహిళల ఐపీఎల్‌లో రాణించిన సైమా ఠాకూర్ తొలిసారి జాతీయ జట్టులోకి వచ్చారు. ఇక భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హేమలత, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, యస్తిక భాటియా, ఉమా ఛెత్రి, నయాలీ, అరుంధతిరెడ్డి, రేణుక సింగ్, తేజల్ హసాబ్నిస్, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, రాధయాదవ్, శ్రేయాంక పాటిల్ ఉన్నారు.

# ఆకాశ ఎయిర్‌లైన్‌కు రూ.30 లక్షల జరిమానా..

న్యూఢిల్లీ, అక్టోబరు 19: ప్రముఖ విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్‌కు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) రూ.30 లక్షలు జరిమానా విధించింది. ఎస్ఎన్‌వి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఆకాశ ఎయిర్ పలు నియంత్రణ ఉల్లంఘనలకు పాల్పడిందని పేర్కొంది. ఈ జరిమానాను 30 రోజుల్లోపు చెల్లించాలని స్పష్టం చేసింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసిఎఒ) ఆధ్వర్యంలోని ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ రెగ్యులేషన్ ప్యానల్ (ఎటిఆర్‌పి) ఆమోదం లేకుండా పైలట్లకు శిక్షణ ఇస్తున్నట్లు డిజిసిఎ పేర్కొంది. దాంతో పాటు పైలట్ల శిక్షణ సమయం అధికంగా ఉందని చెప్పింది. క్యాట్ 2/3 ఆపరేషన్ కోసం అర్హత లేని ఎగ్జామినర్‌లను నియమించడం వంటివి ఉల్లంఘనల్లో ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి అనేక అవకాశాలు ఇచ్చినప్పటికీ ఆకాశ ఎయిర్ సరైన విధంగా స్పందించలేదని డిజిసిఎ పేర్కొంది. మే 20, 2024న డిజిసిఎ స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేయడంతో ఈ ఉల్లంఘనలు బయటపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆగస్టు 29, 2024న జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంస్థ వివరణ ఇచ్చింది. అయితే దీనిపై డిజిసిఎ సంతృప్తి వ్యక్తం చేయ



లేదు. దాంతో ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్ 1937లోని రూల్ 162 ప్రకారం రూ.30 లక్షలు జరిమానా విధించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఆకాశ ఎయిర్ స్పందిస్తూ డిజిసిఎ నుంచి జరిమానా విధించాలంటూ అక్టోబరు 17, 2024న నోటీసు అందింది. సంస్థ ప్రపంచ భద్రత ప్రమాణాలకు కట్టుబడి ఉంది. ఈ విషయంలో డిజిసిఎతో కలిసి పని చేస్తాం అని పేర్కొంది. ఒకవేళ కంపెనీ దీనిపై అప్పీల్ చేయడానికి లేదా పెనాల్టీ చెల్లించడానికి 30 రోజుల సమయం ఉంటుంది.

# ఎంప్లాయీస్‌కు విప్రో గుడ్‌న్యూస్..

ముంబై, అక్టోబరు 19: దేశీయ టాప్-5 ఐటి సేవల కంపెనీలో ఒకటిగా కొనసాగుతున్న విప్రో ఈ యేడాది తన ఉద్యోగులకు వరుసగా శుభవార్తలు చెబుతూనే ఉంది. తాజాగారెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విప్రో, కంపెనీలో పనిచేస్తుననన టెక్కీలు సంతోషం లో పండుగ చేసుకుం టున్నారు. తాజాగా విప్రో తన ఉద్యోగులకు వేతన పెంపులను ప్రకటించింది. సెప్టెంబర్ 1, 2024 నుంచి పెంచిన హైక్స్ చెల్లించబడతాయని చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ శ్రీనివాస్ పిళ్లై మీడియాకు వెల్లడించారు. తాజాగా రెండవ త్రైమాసిక ఫలితాలను వెల్లడిస్తున్న క్రమంలోనే కంపెనీ ఉద్యోగుల వేతన పెంపుల గురించి ఈ ప్రకటన చేసింది. హైక్స్ తర్వాత కూడా టెక్ దిగ్గజం తన ఆదాయాల మార్జిన్ పెంచు కోగలిగినట్లు వెల్లడైంది. ప్రస్తుత వ్యాపార వాతావరణంలో టిసిఎస్ ఇప్పటికే శాలరీ పెంపు కొనసాగిస్తుండగా, హెచ్‌సిఎల్ టెక్ కనీసం 7శాతం నుంచి అత్యుత్తమ పనితీరు కనబరిచిన వ్యక్తులకు 12-15 శాతం హైక్ అందిస్తున్నట్లు పేర్కొంది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ మాత్రం ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ భాగానికి వేతన పెంపును పోస్ట్‌పోన్ చేసినట్లు వెల్లడించింది. విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్ 2023లో ఒక ప్రత్యేకమైన బిజినెస్ సైకిల్ శాలరీ ఇంక్రిమెంట్‌లో జాప్యానికి కారణమైందని, అయితే సెప్టెంబర్ రోల్‌అవుట్ ముందుకు సాగడానికి సాధారణ హైక్ సైకిల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఫ్రెషర్ల హైరింగ్ గురించి చెబుతూ కంపెనీ మొదటి త్రైమాసికం నుంచి స్థిరం గా త్రైమాసికానికి 2500-3000 మధ్య ఉద్యోగులను ఆన్ బోర్డ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇదే క్రమంలో విప్రో 2025 ఆర్థిక సంవత్సరానికి క్యాంపస్‌లో, బయట సహా 10వేల నుంచి 12వేల మందిని నియమించుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్ వెల్లడించారు. అలాగే ఫ్రెషర్ బ్యాక్‌లాగ్ గురించి అడిగినప్పుడు మూడవ త్రైమాసికం చివరి నాటికి అది క్లియర్



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, అక్టోబరు 19: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాలతో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల మధ్య సూచీలు రాణించాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల బాటపట్టాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో పాటు ఆటో షేర్లలో కొనుగోళ్లతో సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 80,749.26 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 218 పాయింట్లు పెరిగి 81,224.75 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104 పాయింట్లు పెరిగి 24,854 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.80.06గా నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ, అదానీ పోర్ట్స్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.43 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,726 డాలర్ల వద్ద కొనసాగింది.



# వాణిజ్యం

# 'ఆఫీసుకు రావాల్సిందే': అమెజాన్

ముంబై, అక్టోబరు 19: వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలుకుతూ ఉద్యోగులను కార్యాలయాలకు రావాలంటూ పలు సంస్థలు పిలుపునిచ్చాయి. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులు ఆఫీసుకే వచ్చి పనిచేస్తున్నారు. కానీ మరికొందరు ఇంటి నుంచి పని చేయడానికే మక్కువ చూపుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలకాలని అమెజాన్ ఎడబ్ల్యూఎస్ సిఇఒ మాట్ గార్మాన్ అన్నారు. వారానికి ఐదు రోజులు కార్యాలయానికే వచ్చి పనిచేయాలనే నిర్ణయాన్ని ఆయన బహిరంగంగా వెల్లడించారు. ఇది ఇష్టం లేని వారు ఉద్యోగం వదిలేయొచ్చన్నారు. కార్యాలయంలో తాజాగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన మాట్ గార్మాన్ వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు వచ్చి పనిచేయాలని సూచించారు. 10 మంది ఉద్యోగుల్లో 9 మంది ఈ విధానాన్ని స్వాగతించారు. ఆఫీసు వాతావరణంలో పని చేయడానికి ఇష్టపడని వారు, వర్క్ ఫ్రమ్ హోమ్ కావాలనుకునే వారికి ఇతర కంపెనీలు ఉన్నాయంటూ గర్మాన్ హెచ్చరించారు. నూతన విధానాల అమలుకు కృషి చేస్తున్నాం. రిమోట్ వర్క్ కారణంగా కొత్త ఆవిష్కరణలు తీసుకురావడంలో సహకారం కష్టంగా మారుతోంది. మూడు రోజులు కార్యాలయానికి వచ్చి పనిచేస్తే కంపెనీ లక్ష్యాలను చేరుకోవడం చాలా కష్టం అని ఆయన అన్నారు. అమెజాన్ సిఇఒగా యాండీ జెస్సీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతికి ముగింపు పలకాలని నిర్ణయించారు. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆయన ఆదేశించారు. కంపెనీలో ఆవిష్కరణలను మెరుగుపరచడానికి ఐదు రోజులు కార్యాలయానికి రావడం అవసరమని ఆండీ జాస్సీ గత నెలలో ప్రకటించారు. ప్రస్తుతం అమెజాన్ వారానికి మూడు రోజులు ఆఫీసుకు రావాలనే విధానాన్ని అమలు చేస్తోంది. వచ్చే యేడాది నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి తీసుకురావాలని కంపెనీ భావిస్తోంది.



# గూగుల్ కొత్త చీఫ్ టెక్నాలజిస్ట్ ప్రభాకర్ రాఘవన్

ముంబై, అక్టోబరు 19: గూగుల్ కంపెనీకి చీఫ్ టెక్నాలజిస్ట్‌గా ప్రభాకర్ రాఘవన్ నియమితులైనట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. గత 12 సంవత్సరాలుగా కంపెనీకి సేవలందిస్తున్న రాఘవన్, గూగుల్‌సెర్చ్, అసిస్టెంట్, జియో,యాడ్స్, కామర్స్ వంటి వాటికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. భారత దేశంలో పుట్టి పెరిగిన ప్రభాకర్ రాఘవన్ 1981లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత 1982లో శాంటా బార్బరాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం



నుంచి ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజినీ రింగ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1986లో బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. 2012లో ప్రభాకర్ రాఘవన్ గూగుల్‌లో చేరారు. అంతకంటే ముందు ఈయన యాహూలో పనిచేశారు. యాహూ నుంచి గూగుల్‌లో చేరిన తర్వాత సెర్చ్ అండ్ యాడ్ ర్యాంకింగ్‌తో పాటు యాడ్ మార్కెట్ ప్లేస్ డిజైన్‌లో పని చేశారు. ఆ తర్వాత గూగుల్ యాప్స్, గూగుల్ క్లౌడ్‌లలోనూ పనిచేశారు. ఈ సమయంలోనే ఈయన స్మార్ట్ రిప్లై అండ్ స్మార్ట్ కంపోజ్ వంటి ఏఐ ఫీచర్స్ ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు.

# క్షీణించిన టాటా కెమికల్స్ లాభం

ముంబై, అక్టోబరు 19: టాటా కెమికల్స్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బలహీన పనితీరు ప్రదర్శించింది. కన్సాలిడేటెడ్ నికర లాభం 50శాతం మేర తగ్గి రూ.267 కోట్లకు పరిమితమైంది. కానీ సీక్వెన్షియల్‌గా చూస్తే మార్చి త్రైమాసికంలో వచ్చిన రూ.190 కోట్లతో పోలిస్తే పెరిగింది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.495 కోట్లుగా ఉండడం విశేషం. ఆదాయంలో పెద్దగా మార్పు లేకుండా రూ.3,999 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదేకాలంలో ఆదాయం రూ.3,998 కోట్లుగా ఉంది. భారత్‌లో సోడాయాష్‌కు డిమాండ్ స్థిరంగా ఉంది. అమెరికా, యూరప్‌లో కంటెయినర్ గ్లాస్ తదితర విభాగాల్లో డిమాండ్ స్తబ్దుగా ఉంది. జులై-ఆగస్టులో అసాధారణ వర్షాలతో మిథాపూర్ ప్లాంట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడింది. ఉత్పత్తి తగ్గడంతో మార్జిన్లపై ప్రభావం పడింది అని టాటా కెమికల్స్ ఎండి, సిఇఒ ఆర్ ముకుందన్ తెలిపారు. మార్చి త్రైమాసికంతో పోలిస్తే పనితీరు మొత్తం మీద మెరుగుపడినట్లు చెప్పారు. కస్టమర్లను అట్టిపెట్టుకోవడంతో పాటు స్థిరమైన కార్యకలాపాలపై తమదృష్టి కొనసాగుతుందన్నారు. ఫలితాల నేపథ్యంలో బిఎస్ఇలో టాటాకెమికల్స్ షేరు 2.41శాతం తగ్గి రూ.1,074 వద్ద ముగిసింది




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.